
ంధ్రపత్రిక
త్రవారపత్రిక
178
4 అణాలు
5-11-52
HRA PATRIKA ILLUSTRATED WEEK



మిత్రభేదం
కర్త... విశ్వాత్ముల నరసింహామూర్తి
వైశాలీపురమను నగరంలో ధనపాలుడు అను వర్తకుడుండెను పూర్వార్జితమగు ఆస్తి అంతయూ కర్మాధీనం వల్ల హారించిపోగా ధనమార్జింపగ పరాయిదేశం ప్రయాణమును తలపెట్టాడు
కనీసం ఏబది బారువులైనా- బరువుండే ఒక యినుప దూలమూ- మిగిలిందాతని దగ్గరను. దానిని మిత్రుడు లక్ష్మణు నింటికి- చేరవేసి "ఓ'చెలికాడా' నే - తిరిగొచ్చేవరకు దూలం మరి- చూస్తూ వుండని చెప్పాడు
లక్ష్మణుడందుకు సమ్మతించగ ధనపాలుడు నిశ్చింతగ ఎన్నో పట్నాల్, దేశాల్ తిరిగాడు
ఎన్నో రకాల వ్యాపారాలూ చేసినప్పటికి లాభం లేకా స్వగ్రామం తిరిగొచ్చాడు.
"ఎన్నో దేశాల్ తిరిగితి గానీ- ఏ వ్యాపారం చేయబోయినా- చుక్కెదురైందోయ్ లక్ష్మణుడా! -నా దూలం నాకిచ్చేస్తావా?"
"అయ్యో తమ్ముడ! ఏమి చెప్పనోయ్! అంత దూలమూ చిట్టెలుకలు తమ పొట్లను పెట్టుకు పోయాయోయ్."
మిత్రుని మోసం గ్రహించి వైశ్యుడు "పోనీలే నా ఖర్మమింతియె సరిలే గానీ నీ కొడుకును ఒక సారి ఏటికి పంపిస్తావా? ఏట్లో దిగి నే స్నానం చేస్తే బట్టలు చూస్తూ వుంటాడు"
అనగానే ఆ కపటు మిత్రుడూ పదిహేనేళ్ల బ్బాయిని పిలిచి ధనపాలునితో పొమ్మన్నాడు
ధనపాలుడు తన మిత్రుని పుత్రుని ఊరి బయట నొక గుహలో వుంచి ఒంటరిగా తిరిగొచ్చాడు
"ఏమయ్యా! నా కొడుకు కోడ్?"
"ఏమి చెప్పుదును లక్ష్మణుడా! ఏట్లో స్నానం చేస్తూవుండగ గద్ద ఒకటి నీ కొడుకును కాళ్లతో తన్నుకు చక్కా పోయింది!!"
"పదిహేనేళ్ల బాలుని గద్దలు ఎట్లా ఎత్తుకు పోతాయయ్యా? మోసం చేద్దామనుకొన్నావా? నడు నడు, న్యాయస్థానానికి నడు"
న్యాయమూర్తి "ఏమయ్యా ఆ పిల్లడి నెక్కడ- దాచావో మరి చెప్పెయ్యి- అంత పిల్లడిని గద్దలు ఎట్లా- తన్నుకు పోయా యంటావు?"
"ప్రభువులవారూ మన్నించాలి ఇనుప దూలమును ఏబది బారువు లుండేదాన్ని, ఎలుకలు తినగా పదిహేనేళ్ల బ్బాయిని గద్దలు తన్నుకు పోవేమంటారా!"
అప్పుడు న్యాయస్థానం వారూ సంగతి అంతా వాకబు చేసీ ఇనుప దూలమును ధనపాలునికీ గుహలో దాచిన బాలుని లక్ష్మణునికి ఇప్పించి దురాశ లక్ష్మణుని శిక్షించా.

వత్సర చందా
12-0-0
ప్రతి 4 అ

ఆంధ్రపత్రిక

సంచిక 11
5 11-52

సచిత్రవారపత్రిక

Founder K NAGESWARA RAO

178

నందన కార్తిక బహుళ చవితి బుధవారము



శివపార్వతి

కటక్ దసరా ఉత్సవాలలో ఊరేగింపబడిన ప్రతిమలలో ఒకటి.

(28, 29 పేజీలలో మరికొన్ని చిత్రాలు)

కాలక్షేపం

"అక్షయంబుగ కాశిలోపల
అన్నపూర్ణ భవానివై
సాక్షి గణపతి గన్నతల్లివి
సద్గుణాకర శాంభవీ
మోక్ష మొసగెడి కనకదుర్గవు
మూలకారణ శక్తివీ
రక్షజేతువు సర్వలోకము
శ్రీ గిరి భ్రమరాంబికా!"

"శ్రీమత్పార్వతీపతయే నమః భోజనకాలే భగవన్నామస్మరణ హరహర మహాదేవ్" అని మన భారతదేశంలో హిందూసంఘములో మారుమ్రోగినట్లుగా యింకో దేశంలో యింకో జాతియందు ఎన్నడూ మారుమ్రోగలేదని ఢంకామీద దెబ్బకొట్టి, ఘంటాపథంగా చెప్పవచ్చు. కాశీవంటి మహా పుణ్యక్షేత్రమునందు బ్రహ్మాండమైన పండిత పరిషత్తులు జరుగుతూ ఉండేవి. ఆ సమావేశములకు సకలశాస్త్ర పారంగతులును, నియమనిష్ఠాగరిష్ఠులును, వేదపండితులును చాలామంది హాజరవుతూ ఉండేవారు. అట్టి పండితమండలికి, ఆ సమావేశములు జరిగినంతకాలమూ నిరతాన్న ప్రదానము చేయుటకు కాశీనగరములో కొన్ని సత్రములు శాశ్వతముగా ఏర్పాటు కావలసి వచ్చింది. ఇటువంటి పండితగోష్ఠి సమావేశము ఒక్క చోటనే దీర్ఘకాలంగా జరుగుతూ ఉండడమున్నూ, ఆ పండితుల కందరికీ అక్కడ భోజనాది వసతులను ఏర్పాటు చేయడమున్నూ, అందుకొరకై ధనికులైన వారున్నూ ప్రభువులైనవారున్నూ పూనుకొని తగిన వసతులు కల్పించి వస్తుసామగ్రులను సప్లయి చేయించడమున్నూ, ఒక మహాక్రతువుగా, బ్రహ్మాండమైన సత్కార్యముగా భావించి నిర్వహించేవారు. అటువంటి సత్కార్య నిర్వహణమే, సత్రయాగం అన్నారు. సకల మునిజన శరణ్యంబైన నైమిశారణ్యంలో శౌనకాది మహామునులు సమావేశమై పురాణేతిహాసములను సకలజన సామాన్యానికి సుబోధకంగా వివరించి చెప్పుతూ ఉండేవారు. ఆ విధంగా నైమిశారణ్యం ప్రజాబాహుళ్యానికి సద్గోష్ఠినీ, సత్కాలక్షేపమునూ కల్పించినటువంటి ప్రయోజన విద్యాపీఠంగా ఉండేది. అచ్చుగ్రంథాలు అనేవి లేనటువంటి కాలములో ప్రతివాడున్నూ భారత భాగవత రామాయణాదులు (తాటియాకు ప్రతులు వ్రాయించి తెచ్చుకొని) చదవడం అసాధ్యం; అసంభవం. కాని, యీ ఉద్గ్రంథములలోని రమ్యమైన కథాసందర్భములందు అనేక వేదాంత విషయములు, లోకనీతులు, రాజనీతులు బోధింపబడి ఉన్నాయి. సంఘంలో జనసామాన్యానికి కావలసిన ఐహికాముష్మిక జిజ్ఞాస కలుగజేయడానికిన్నీ, దైవభక్తి, పాపభీతి, లోకనీతి, శాస్త్రరీతి బోధపడుటకున్నూ, యీ పండిత సమావేశములందు, మహాతపస్సంపన్నులైన త్రికాలవేదులైన పుణ్యపురుషులగు మహాత్ముల ముఖతః యీ పురాణములను సవ్యాఖ్యాన విమర్శలతో వింటూ ఉండడంకంటే ప్రజలకు యింకొక పరమానందకరమైన ప్రసంగం గాని, ప్రసక్తిగాని ఏదైనా ఉండగలదా? ఈ పురాణ కాలక్షేపాల మూలంగానే సంఘ బాహుళ్యానికి కావలసిన ఐహికజ్ఞానమూ, ఆత్మజ్ఞానమూ అచ్చుగ్రంథాలు లేని ఆనాటి అతి ప్రాచీనకాలంలో అవలీలగా వెదజల్లుటకు వీలైంది. ఇటువంటి పండిత ప్రసంగసమావేశాలు ప్రజాసామాన్యం కోసం బహిరంగ సమావేశాలుగా జరుపబడుతూ ఉండేవి. ఈ బహిరంగసభలు, సమావేశాలు మాత్రమేగాక, పండితులైనవారు అనేక సూక్ష్మవిషయములను వారిలో వారు పరస్పరం చర్చించుకొనుటకు అవకాశము ఏర్పడేది. ఇటువంటి పండితులను సమావేశపరచడం చాలా అవసరమైన విషయము. ప్రభువులు అందుకు పూనుకోవాలి. అందుకు కావలసిన సకల సదుపాయ భోజనవసతిసౌకర్యములను కల్పించాలి. ఇటువంటివే మహాయాగములు. పండిత సద్గోష్ఠి అనేదిమాత్రము నిత్యవిధిగా జరుగుతూ ఉండాలి. అందుకొరకై చేయబడే భోజనవసతి సౌకర్యములు దీర్ఘకాలం సాగుతూ ఉండాలి. దానినే సత్రయాగం అన్నారు. అటువంటి సత్రయాగం కోసం నిర్మింపబడిన శాలలు కొన్ని స్థిరంగా ఉండవలసిన అగత్యం కనిపించింది. వీటినే సత్రయాగశాలలు అన్నారు. కాశీవంటి మహాపుణ్యనదీ క్షేత్రములందు చాలామంది పండితులు స్థిరస్థాయిగా మకాము లేర్పరచుకొనుచుండుటవల్ల అక్కడనే మహాపండిత పరిషత్తులు తరచుగా నిత్యవిధిగా జరుగుతూ ఉండేవి. ఆ కారణంచేత అక్కడనే పెద్ద పెద్ద సత్రయాగశాలలు అనగా సత్రములు స్థిరంగా ఏర్పడ్డాయి. సత్రయాగం అంటే ఏమిటో, అది సంఘవిజ్ఞానవికాసానికి ఎంత అవసరమో గ్రహించినట్లయితే యీ అన్నసత్రముల ప్రయోజనం కూడా మనకు సులభంగా బోధపడుతుంది. అటువంటి సంఘ విజ్ఞాన వికాసమునకై యీ విధంగా ప్రభువులు, ధనికులు తమ ద్రవ్యమును సద్వినియోగం చేయడంకంటె, మరొక పుణ్యకార్యం లేదని గ్రహించారు. తదాదిగా, నైమిశారణ్యంలో శౌనకాది మహామునుల సమావేశం మూలంగా ప్రారంభమైన సత్రయాగమునకు గాను ప్రారంభింపబడిన సత్రములు స్థిరస్థాయిగా దేశమంతటా విస్తరించినవి. అన్నసత్రములకొరకై చేయబడిన ఖర్చు పండిత బృందములసద్గోష్ఠులకొరకై ప్రజల విద్యావికాసముకొరకై చేయబడినఖర్చుగా, రాజులు మంత్రులుకూడా గ్రహించిగల్గిన కాలం అది. పుణ్యక్షేత్రములకూ దేవస్థానములకూ వినియోగింపబడే నిమిత్తమై స్వామికైంకర్యార్థముగా చాలామంది పరోపకార పారీణులు, ధార్మికులు తమ ద్రవ్యాన్ని, స్థిరచరాస్తులనూ దానం చేస్తూ ఉండేవారు.

★ కాలక్షేపం ★

ఈ దేవస్థానముల ఆదాయములను సద్వినియోగంచేస్తూ పండితులను అక్కడ పోషిస్తూఉండేవారు. ఆ పండితులవద్ద విద్యాభ్యాసం చేయగల వారి కొరకై విద్యాపీఠములు ఉండేవి. ఈ పండితుల సద్గోష్ఠికొరకున్నూ విద్యార్థులకొరకున్నూ సత్రములు నిర్మింపబడుతూ ఉండేవి.

కాని, కాలం మారిపోయింది. భగవద్భక్తికీ, ప్రజల భుక్తికీ సంబంధం లేదనే కాలం వచ్చింది. శాస్త్రజ్ఞానం అనేది భుక్తికేగాని, ముక్తికి కాదు అన్నారు. సత్రాలు అనేవి సాపాటు కోసమే గాని సద్గోష్ఠి కొరకు కాదన్నారు. విద్య నేర్చుకోవడం విద్యార్థికి ఎందుకయ్యా అంటే విద్యార్థియొక్క భుక్తికోసం. జీవనోపాధికోసం. విద్య నేర్పడం అనేది ఉపాధ్యాయునకు ఎందుకు వచ్చిన పని అంటే, ఉపాధ్యాయుని భుక్తి కోసం. జీవనోపాధికోసం. బ్రతుకలేక బడిపంతులు పని అన్నారు. కనుక విద్య నేర్పడం భుక్తికోసం - విద్య నేర్చుకొనడం భుక్తికోసం - ఒకప్పుడు విద్యాపీఠాలకూ అన్నసత్రాలకూ అవినాభావ సంబంధం అత్యంత సన్నిహితంగా ఉండేది. చదువు చెప్పెడి గురువులు తామే స్వయంగా విద్యార్థులకు భోజనవసతి సౌకర్యాలను కలుగజేసి తాము నేర్పిన విద్య అంతా సాంగోపాంగంగా ఏళ్ళకొలది విద్యార్థులను పోషించి నేర్పేవారు. విద్యార్థులవద్ద వారు నెలజీతాలు పుచ్చుకుని తమ విద్యను అమ్ముకోలేదు. కీ॥ శే॥ చెళ్ళపిళ్ల వెంకటశాస్త్రులుగారు తమ గురువువద్ద ఆ విధంగా చదువుకున్నారు. కీ॥ శే॥ సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రులుగారు తమ శిష్యులకు తమ సంగీతవిద్యను ఆ విధంగా బోధించి వారిని తరింపజేసి తాము తరించారు విద్యను అమ్మేటటువంటి విద్యాపీఠములు ఆ కాలంలో లేవు. అన్నమును విక్రయించేటటువంటి సత్రములు ఆ కాలంలో లేవు.

కీ॥ శే॥ వీరేశలింగం పంతులుగారు రచించిన "సత్యరాయాచార్యుల దేశయాత్రలు" అనే గ్రంథంలో సత్యరాయాచార్యులు, మలయాళమంత్రాలు నేర్చుకొనుటకై ఆంగ్రదేశంనుంచి ఆడ మళయాళమునకు ప్రయాణమైనాడు. మద్రాసు మహానగరంలో మొదటిసారిగా రైలుదిగి సరాసరి "ముక్కాలురూపాయి" యిచ్చి జట్కా చేసికొని గామస్వామి మొదలియారువారి అన్నసత్రమునకు చేరాడు. ఆనాడు ద్వాదశి కావడంచేత అక్కడ అవిశ ఆకుకూరతో సహా భోజనం చేశాడు. తన భోజనానికి అయిన చార్జి (మొత్తం) యివ్వవలెనని సత్యరాయాచార్యులవారిని సత్రపు అధికారి అడిగేసరికి ఆయన ఆశ్చర్యపోయినాడు. "అన్నసత్రం" అని బయట వ్రాయబడిఉంది. అందువల్లసత్రంలో ఉచితంగా భోజనము పెట్టబడునని ఆయనభ్రమించాడు. కాని, యీ సత్రంలో అన్నం విక్రయిస్తారని సత్యరాయాచార్యులవారు ఎన్నడూ అనుకోలేదు.

"సత్రము" అనే శబ్దానికి ఆంధ్ర నిఘంటువులో మాత్రము యింకా "అన్నవిక్రయశాల" అనే అర్థం వ్రాయబడలేదు.

సత్యరాయాచార్యులు బహుశః రాజమహేంద్రవరప్రాంతంనుంచి, అనగా గోదావరీప్రాంతంనుంచి బయలుదేరిన ఆంధ్రుడు అగుటచేత, "సత్రం"లో అన్నవిక్రయం చూచి ముక్కుమీద వ్రేలు వేసికొన్నాడు.

తూర్పు గోదావరి జిల్లాలోని గన్నవరములో కన్నపు దొంగలకు కూడా కడుపునిండా భోజనముపెట్టి సత్కరించిన డొక్కా సీతమ్మగారు సాక్షాత్తు ఆంధ్రదేశంలో అవతరించిన అన్నపూర్ణాదేవి. "అతిథులే తేర నడికిరేయైన బెట్టు—వండ నలయదు వేవురు వచ్చిరేని అన్నపూర్ణకు నుద్దియా నతని గృహిణి" అనే పెద్దన్నగారి పద్యం ఆమెకు పూర్తిగా వర్తిస్తుంది.

సస్యశ్యామలమై పాడి పంటలతో తులతూగుతూ ఉండేటటువంటి కోనసీమ ప్రాంతంలోజరిగిన అన్నప్రదానాలు మహాసంతర్పణలు తలుచుకుంటే, ఆంధ్రములో పంచమ వేదమునకు పునాది వేసిన నన్నయభట్టువంటి మహాపండితుడు భారతమును సుక్షేత్రమైన గోదావరీ తీరంలో ప్రారంభించక గోల్కొండలో ప్రారంభిస్తాడా?

కాని, గోల్కొండనవాబుల కాలములో అక్కన్న మాదన్నలు మంత్రులుగా ఉండి అధికారం నిర్వహిస్తున్న కాలంలో ఆంధ్రదేశంలోనే అనేక ప్రాంతాలు ఘోరమైన కరవులతో మలమల మాడిపోయినాయి.

"అన్నందేవర సన్నగిల్లితే గోలకొండకు జాతుంరే" అనే పాట ఒకటి ఆ కాలంలో పరిపాటి అయింది. అక్కన్న మాదన్నలు ఆ కరువురోజులలో అనేక అన్నసత్రములు వేయించారు. అన్నాతురులైన ప్రజలకు యీ సత్రములలో నిరంతరముగా భోజనము పెట్టుతూ ఉండటానికి ఏ చేయించారు. ఈ సత్రాలను అన్నింటిని తనిఖీచేసి రిపోర్టులు వ్రాస్తూ ఉండడానికి సత్రాల ఇనస్పెక్టర్లను నియమించారు. ఆనాటి రిపోర్టులు కొన్ని చరిత్రపరిశోధకులకు లభించాయి. ఒకానొక సత్రము తాలూకు వ్యవహారములను వివరిస్తూ ఒక ఇనస్పెక్టరు వ్రాసిన విషయం గమనించదగియున్నది.

ఆసత్రంలో అందరూ భోజనంచేస్తున్న సమయంలో ఒక బ్రాహ్మడు కందిపచ్చడి మరికొంత వడ్డించవలసినదిగా అడిగినాడట. అప్పుడా వంట బ్రాహ్మణుడు మరికొంత పచ్చడి వడ్డించుటకు నిరాకరించాడు. అందుమీదట ఉభయులకు కొంత ఘర్షణ జరిగింది. అప్పుడా వంట బ్రాహ్మడు ఆగ్రహావేశుడై భోజనపంక్తిలో కూర్చున్నవానిని కొట్టి ఎంగిలి విస్తళ్ళు పడవేసేటటువంటి గోతిలోనికి యీడ్చినాడు.

ఈ విధంగా వడ్డించేవాడు మనవాడు కానప్పుడు పై అధికారులు ఎంత అన్నదానం చేసినప్పటికీ, మనకు అన్యాయం తప్పక జరుగుతుంది. వడ్డించేవాడు మనవాడైతే, కడపంక్తిని కూర్చున్నా భయంలేదు. సమస్త పదార్థములూ సమృద్ధిగా వడ్డింపబడతాయి-చెక్కుపూటుగా షడ్రసోపేతంగా భోజనం చేయవచ్చు. కడపంక్తిలో కూర్చుండి వడ్డించేవానిని ఆశ్రయించడంకంటె, లోపలిపంక్తిలో కూర్చున్నవారికి ఆయా పదార్థాలు ముందుగా వడ్డనఅవుతూ ఉంటాయి. అటువంటి లోపలిపంక్తిభోక్తలకు మర్యాదలోపం సామాన్యంగా జరుగదు. యజమాని ఒక్కొక్కప్పుడు స్వయంగా వారి పంక్తికి వచ్చి వడ్డనచేయడంకూడా కలదు. బయటిపంక్తిలోని వారికన్నా లోపలి పంక్తిలోనివారికి తమకు కావలసింది అడిగి వడ్డించుకొనుటలో ఎక్కువ స్వాతంత్ర్యం ఉండేది. సమృద్ధిగా ఝూరీతో గంగాప్రవాహంలాగున నెయ్యి వడ్డించనియెడల, "అన్న

రంచేసే వొక సంసారం గురించే యీమారు చెప్పాలనుకున్నాను.

*　　*　　*

నాన్నగారికి ఆ మకాంలో అసలు
ోజులపనే వుంటుం దనుకుంటే
డ యించుమించు యిరవై రోజుల పని
ర్పడ్డది. సర్వేయింగ్, లెవెలింగ్, దగ్గ
వున్న చిట్టడవిద్వారా దగ్గర దారి
ంచడానికి అవకాశం వున్నదా,
టే దానివల్ల ఆ ప్రాంతీయులకు
డగల సౌకర్యాలు యేమిటి, యెంత
కంపెన్సేషన్ యివ్వవలసివస్తుంది-
టన్నింటికీ సంబంధించిన ఎస్టిమేట్లు
గారు చేయాలి -, అంచేత ఆయన తన
్రందితో విరామంలేని పనిలో వుండిపో
సి వచ్చింది.

రెండురోజులు సత్రం పరిసరాలు నన్ను
త్రిగా ఆకర్షించాయి, ఆ అరుగులమీద
క కుర్చీ వేసుకుని కూర్చుంటేనే కాల
పం అయిపోయేది. రోడ్డువెంట యిటూ
టూ వెళ్ళేవాళ్లు వెళ్తూవుంటే సత్రం
ను కూర్చుని కబుర్లు చెప్పుకునేవాళ్లు
ప్పుకునేవారు. ఆ చుట్టుప్రక్క
ామాల్లో పెరుగుముంతలు అమ్మి కావల
చిల్లర సరకులు కొనుక్కుని యిళ్లకు
ళేవాళ్లు అక్కడకు సత్రంగుమ్మాస్తా భార్య
ిగి యింత పచ్చడో ఊరగాయో పెట్టిం
కుని ఆ తెచ్చుకున్న చద్దిని కాస్తా తిని
పపు చల్లబడగా ఎండ తగ్గేవరకూ నీడ
మన కూర్చుని వాళ్ళ వాళ్ళ యిళ్లగొడ
ం, వాళ్ళదగ్గర పెరుగుకొనే అమ్మలక్కల
డవలు, సంతల్లోని ధరవరలు-అన్నింటి
ించీ మాట్లాడుకొంటూ వుండేవారు.

నాకు వాళ్ళ కబుర్లు మొదటి రెండు
ండురోజులూ కొత్తగా -వింతగా
ంటూనే వచ్చాయి. సత్రంలోనివారూ
ిచయులయ్యారు. ఆ తరువాత పుస్తకం
ట్టుకొని వెళ్లి నల్ల చెరువు చెట్లక్రింద -
ప్రకృతి వొడిలో యెందుకు కాలక్షేపం
య్యకూడదూ అనిపించింది.

వెళ్ళాను ఆ చెరువుదగ్గరకు. నేను వెళ్లే
ెండగా నేవుంది; ఐనా
గట్టున చల్లగా వుంది.
ాలికి చెరువులోని నీటిలో వల
ర్పడుతూ వున్నాయ్. ఆ చెరువు
వీచేగాలి మరీ చల్లగావుంది.
ముషాలపాటు అనుభవించి ఆ
ట్టుక్రింద తువాలు పరచుకుని
యిగా చదువుకుందాం అను

మూరంలోవున్న వొక
చదర తీసుకెళ్ళి
లమీద కూచుం

టున్నారు" అనడమూ, ఐదారుయేళ్ళ కుర్రవాడు చిన్న చదరపట్టుకవచ్చి వెయ్యడమూ రెండూ వొకేమారు జరిగాయి.

నే నెవరినో అతనికి తెలియదు; అతడెవరో నాకు తెలియదు; కాని అదొక సాధారణమైన పద్ధతిగా సత్కరించాడు.

కుర్రవాడు చిన్న చెడ్డీ తొడుక్కున్నాడు. బక్కపలచగా వున్నాడు. నవ్వుముఖంతో నన్ను చూస్తూ నిలబడాడు. నేనూ ప్రసన్నవదనంతో ఐదునిముషాలు చూస్తూవుంటే కుర్రాడు సిగ్గుపడుతూ వున్నాడు. ఆ తరవాత కూర్చోమని నీ పేరేమిటనీ అడిగాను.

"తాతయ్య అని మా అమ్మ అంటుందండి" అన్నాను.

"అమ్మ నిన్ను తాతయ్య అంటే మరి మీ నాన్న "అమ్మమ్మ" అని పిలుస్తాడా" అని కొంటెగా అన్నాను.

దానితో కుర్రాడు సిగ్గుతో తుర్రుమంటూ పరుగుదీశాడు.

ఇది చూచి వాళ్ళ నాన్న "అదేట్రా అబ్బాయిగారున్నంచి అలా పారిపోతావ్" అంటూ అతడే నా దగ్గరకు వచ్చాడు.

కూర్చోమంటూ నేను ఆ కుర్రవాడి మీద ప్రయోగించిన హాస్యం గురించి చెప్పాను.

దానికి అతడు నిండుమనసుతో నవ్వాడు. నవ్వుతూనే "ఆళ్ళమ్మ తాతయ్యనే పిలుస్తుందండి; నేనుమాత్రం "నల్లయ్యా" అంటానండి" అంటూ చెప్పాడు.

కారణం అడిగాను

"ఏమీలేదు బాబూ, నాకు అలా పిలవాలనిపించిందండి ఆ నల్లనయ్యనించి. మరేమీ లేదు. మాదంతా బతికిచెడ్డ సంసారం బాబూ, కట్టుగుడ్డలతోటి యిక్కడికి వొచ్చాం - నేనూ యీడి తల్లీని. నేను యీ చెరువులోకి కాళ్లు కడుక్కుందామని వొచ్చాను, నాకు ఆ విగ్రహం నీటిలో కనబడ్డది. దాన్ని చెర్లోంచి తీసి యిప్పుడున్న ఆ చెట్టుకింద పెట్టానో లేదో, సత్రంనుంచి యెవరో ధర్మాత్ముడు వొచ్చి నీ భార్య పెసవించిం దన్నాడండి ఇదంతా నీ చలవే నల్లనయ్యా అని దణ్ణంపెట్టి సత్రానికి వెళ్ళాను. తల్లీ బిడ్డా సుకంగావున్నారు. అప్పట్నుంచి నల్లనయ్య దయవల్ల నే యేదో బ్రతుకుతూ వున్నామండి; ఆ ఉయ్యాలలో వున్నది కూతురండి; యేణ్ణర్థమండి దానికి"అన్నాడు.

అటు చూచాను. అతని భార్య చెట్టుకొమ్మకి కట్టిన చీర ఉయ్యాలలోని పాపాయిని ఊపుతూవుంది.

నాకు ఆ జీవితం యెంతో ముచ్చట అని
పించింది. ఆ
గుడిసెల్లోని ఆ
కొన్ని యేళ్లుగా
కాని యీ పెరిగ
పాధి? యితడు యేమి
అని నాలో నేను ఆశ్చర్య
ప్రక్కరోడ్డుమీద పడ
గాడుబండి ఆగింది. "పో
రాజుగారికి యేదన్నావుందా
పిలుపువచ్చింది. దానితో
సంసారంచేసే ఆవ్యక్తిపేరు పోత
నాకు తెలిసింది.

"బాబూ, పెదరాజుగారు వొచ
యిప్పుడే వొస్తానండి" అంటూ ప
పరుగున లేచి వెళ్లాడు. గుడిసెలోకి వెళ్ల
నాలుగు లంక పుగాకు చుట్టల కట్టలు
పట్టుకుని బండిదగ్గరకు వెళ్ళాడు.

బండిలోవున్న దెవ్వరో నాకు కనబడలేదు. పోతన్న ఆచుట్టల కట్టలు బండిలో పెట్టాడు. నమస్కరించాడు. పోతన్నకు యెవరో ఒక అత్తలం అరటిపళ్లు వొకచీర యిచ్చారు. "ఈవారం సంతకర్చుచేసుకో" అని కూడా వినబడ్డది నాకు. ఎవరో మరచెంబు అందిస్తే పోతన్న దాన్ని అందుకొని చెరువుదగ్గరకు వెళ్ళి దాన్ని శుభ్రపరచి నీలాలవంటి నీళ్ళతో నింపి మరబిగించి బండిలో వుంచాడు.

బండి కదలింది. బండివెంట కొంత దూరంవెళ్లిన పోతన్న — పెదరాజుగారు యిచ్చిన బహుమతులతో తృప్తిని సూచించే ముఖంతో వచ్చి "సోమవరం పెదరాజుగారు బాబూ, మా దొడ్డరాజులండి. వచ్చినప్పుడల్లా యేదో నన్ను కనిపెడుతూ వుంటారు." అంటూ "ఒరే నల్లా" కొడుకును పిచ్చాడు.

కొడుకు పరుగున వచ్చా
"ఇదిగో అరటిపళ్ళ
దగ్గరుంచి తిను; యి
అమ్మకి రాణీ యన
కింద పడేశావు
"బాబుగారి
సంత కద
అన్నాడ
"
చుట్ట
"
తా
అం
మం
కిచ్చి
షుల
పం
క

చెట్టుకింద సంసారం ★

అతని గురించి తెలుసు
యెంతో వున్న దవిపిం
ంతలో మా నాన్నగారూ
మీద తిరిగివస్తూ వుండడం
తో చెప్పి సత్రానికి వెళ్లాము.

* *

భోజనాలయినతరవాత సత్రం
దగ్గర పోతన్న ప్రస్తాపన తీసుకు

"ఆ పోతన్న యెక్కడివాడో యెందుకు వచ్చాడో అతని తాలూకు బంధువులు యెవరన్నా వున్నారో లేదో తెలియదు. కాని మనిషంటే పోతన్నే మనిషనాలి! యేమంటే — నేను యేదన్నా పనిమీద నాలుగైదు రోజులు వెళ్లవలసివస్తే సత్రం తాళాలన్నీ వాడికే యిచ్చివెళ్తా. ఒక్క పూచిక పుడకన్నా పోతుందా? సత్రానికి వచ్చినవాళ్లు యెన్నడూ మమ్మల్ని యీ యిబ్బందిపెట్టాడని వొక్కరు కూడా యింతవరకూ అనలేదు. పోతన్న బంగారం లాంటి మనిషి" అన్నాడాయన.

"చెరువు సంగతి చెప్పరేం" అన్నాడు — నోటిలోని అడ్డ పుగతీసి నాకొలు.

"ఇక వల్లె చెరువు సంగతి చెప్పనే — అక్కర్లేదు పశువులకు ఆ గుంటలూ ఆ దొరువుల్లో వుంచేనీళ్లు పెట్టమంటాడు. చెర్లో యెవరన్నా గలీజు చెయ్యడానికి లేదు మళ్ళీ కేకలూ వెయ్యడు కూతలు ...డు — నెమ్మదిగానే చెబుతాడు. ...టలు మనుషులే కాదు — గొడ్లు ...చేసుకుంటాయ్" అన్నాడు.

...న్న నాకు పోతన్న మీద
...ముకూడా కలిగింది.

* *

...వేళ పోతన్న
...చేసిన పోతన్న
...వ్వూ దగ్గర
...భార్య
...ద్దది.
...నమ
...తి,
...డా
...లి

...డికి
...మా
...టూ
...నె

పూజ అయిన తరవాత వండుకున్న దేదో గుడిసెలోనే తిన్నాము. చెయ్యి కడుక్కుని నాదగ్గరకు వచ్చాడు పోతన్న.

నేను పోతన్నకు విరామం యివ్వలేదు. పోతన్నా, నువ్వు చాలా మంచివాడివని విన్నాను. నిన్నంతా మెచ్చుకుంటారు. అటువంటి నీకీ కష్టాలేమిటి" అంటూ అడిగాను.

పోతన్న ముఖంమీద—అర్థంకాని భావం గోచరించింది. "అదేమిటి బాబూ! నాకేమి కష్టముంది? మీబోటి ప్రభువులుండగా నాకేటి లోటు బాబూ! ఇక్కడకు వచ్చిన దగ్గర్నుంచీ వొకపూట పస్తుకూడా వుండలేదు. ఒక్కరిచేత చెడ్డమాట అనిపించుకోలేదు. తెలిసి, వొకరికి చెడ్డపని చెయ్యలేదు" అంటూ నా ముఖంలోకి చూచాడు.

"అదికాదు పోతన్నా, యింత మంచివాడికి యీ చెట్టుకింద సంసారమేనా? యే అర్ధరాత్రివేళ యెవరువచ్చి కొడితే యేమిటి? పైగా చీకట్లో పురుగూ పుట్రా తిరగదూ" అన్నాను.

"భాబు అనేది అదా" అంటూ పోతన్న నవ్వాడు." యీ ఐదారేళ్ళలో మా వల్లనయ్య దయవల్ల యేవొక్క ఆపదా రాలేదు బాబూ! ఐతే పురుగూ పుట్రా అంటారా — అయితేకూడా యేమీ చెయ్యవండి. ఐనా చిన్నపిల్లలని ఆ పెద్దగుడిసెకింద అంతా బాగా కాపుదలగా చేసిపెట్టానండి" అన్నాడు.

అంతతో వదల్లేదు పోతన్నని. "మరి పోతన్నా, నిన్న మాట్లాడినప్పుడు బ్రతికి చెడ్డవాణ్ణి అన్నావే, అదేమిటి? కొంచం చెప్పవూ" అని అడిగాము.

పోతన్న యిబ్బందిపడుతున్నాడు. "నేనెవ్వరితోనూ చెప్పనులే; నువ్వంటే నాకు యెంతో యిష్టం; నీ సంగతంతా తెలుసుకుందామని" అన్నాను.

"బాబూ అది చాలా పెద్దగొడవ. యిప్పుడు తలుచుకుంటే మనసుకు కష్టమే కాని మరేమీ కాదు బాబూ! ఐనా అడిగారు, గనుసుగా సెప్తా" అంటూ ప్రారంభించాడు.

నేను అతి శ్రద్ధగా కూర్చున్నా.

"ఇక్కడికి కానా దూరం; యీ జిల్లా యే కాదులెండి; ఆ ఊళ్ళో యెయ్యిగడప వుంటదండి. మా కొక లోగిలి వుండేది. మా నాన్న అమ్మ, వోజత ఆవులు వుండేయి. మా నాన్న అగింజా యీ గింజా కొని పట్నావాసపోళ్లకి, వ్యాపారాలు చేసేవోళ్లకి అమ్మేవాడు. అమ్మకూడా అప్పుడప్పుడూ నాన్నకు బాసటయెస్తూవుండేది.

"ఇద్దరూ నోరుగల వోళ్లు; వోడివ...షులు. మాటల్లో ఆళ్ళని జయించడం కష్టం. అళ్లు కొంచం డబ్బుజేర్చి యీ గ్రామంలో మా దారుణమైన వొడ్డీ వరతులకీ అప్పులిచ్చి గుంజేవారు. కారం అంటే యేమిటో యెరుగరు. ఎవరికన్నా యేవన్నా వస్తువుమీద అప్పు యిచ్చి యిక నావస్తువు వాళ్లకు దక్కదే కాదు. అంత కర్కోటకం చేసేవోరు."

పోతన్న కంఠం కొంత వణకింది. అతని కనుకొలకులలో నీరు చిమ్మింది. నేను చూస్తున్నానని గుర్తించి కళ్లుతుడుచుకొని తిరిగి చెబుతూవచ్చాడు:

"ఇలా పాపం పెంచుకుపోయారని నాకు కష్టంగా వుండేది. వూళ్ళోవాళ్లందరూ మాకు విరోధులు. నేను వొకటి రెండు దపాలు మా అమ్మతో అంటే అమ్మా నాన్నా కలిసి నన్ను చీవాట్లు పెట్టారు. అంతటితో నేను వూరుకున్నాను.

"వొకసారి సంకురాత్రి పండుక్కి అత్తారింటి కెళ్లాను. అదే మొదటి సంక్రాంతి; అదే ఆకరి సంకురాత్రి, నేనెళ్లిన తరవాత భోగిపండగనాడు కామోసు గ్రామం అంతా కలిసి మా లోగిలి కాల్చేశారు. ఒక్కరూ సాయం రాలేదట. ఆస్తి తగులపడిపోతుంటే మంటల్లో చొరబడి మా నాన్నా అమ్మా కూడా..." అంటూ పోతన్న దుఃఖించాడు.

నేను వణకిపోయాను. పోతన్న యేడవడం నేను చూడలేకపోయాను. "ము... చెప్పకు పోతన్నా" అన్నాను.

"బాబుగారు అలిసిపోయారు" అ...

"పాపం పగిత్తే అంతేనండి బాబూ! మందిని యేడిపిస్తే అంతమంది ఉ... ఆ యిదంగా కొట్టకుండా పో... అళ్లూ ఆళ్ళసొత్తూ అంతా ...పోయారు. నాకీ కబురు తెలి... పక్క యేడుపు, యింకోపక్క ...మొండి చొరవ. నా ఆడదాని చెప్పకుండా బయల్దేరాను. ...వొచ్చేసింది. అటు అతో... వుండలేదు.

(53-వ

సీరియల్ నవల

రెండు మహానగరాలు

చార్లెస్ డికెన్స్

40

ఆ యిదుగురు జడ్జీలూ, యితర ప్రజా ప్రతినిధులూ గూర్చుని, దినదినం, నిర్విరామంగా విచారణలు జరిపి జనాన్ని మృత్యు ముఖంలోకి పంపించి వేస్తున్నారు. మర్నాటికి విచారణ జరుగవలసిన నేరస్థుల జాపితాలు ఈ సాయంత్రానికే సిద్ధమవు తాయి; జైలువార్డర్లు సాయంత్రం ఈ జాపితాలు తీసుకువెళ్లి పేరు పేరు వరసనీ ఖైదీలను పిలుస్తారు. ఆ జాపితాలలో పేరున్న ఖైదీలంతా విడిగా వచ్చి నిల్చోవ్వాలి. ఆనాటి జాబితాలో చార్లెస్ డార్నే పేరుకూడా పిల్చారు.

ఆ జాపితాలో వున్న ఖైదీలనందర్నీ కోర్టు జైలుకు తీసుకు వెళ్ళారు. ఆ రాత్రి తెల్లవార్లూ ఆ క్రొత్తజైల్లో అట్టే పెట్టారు. మర్నాగు ఉదయంనుంచీ ఒకరొకర్నే విచారణకు పంపిస్తున్నారు. డార్నేకంటే ముందు ఆనాడు మొత్తం పదిహేనుమందిని విచారించారు. వాళ్ళవిచారణ యావత్తూ గంటం బావులో ముగిసిపోయింది. వాళ్ళందరికీ మరణశిక్ష విధించారు.

అనంతరం డార్నేను కోర్టువారి యెదుటికి తీసుకు వెళ్లారు. కోర్టు హాలు లుగాడీ జనంతో క్రిక్కిరిసి కోలాహలంగా వుంది. ఆడా మగా కత్తులూ కటార్లూ బుచ్చుకుని మానవ జీవాల కోసం రా బందుల్లా కనిపెట్టుకు కూర్చున్నారు. ఆ గుంపులో దూరంగా ఒకచోట డిఫార్జీ, అతని భార్య కనుపించుతున్నారు. కాని వాళ్ళు డార్నే వంకేమాడ్డంలేదు. తమ మనసులో అదివరకే యేదో నిర్ణయంచేసుకుని మొండి చరిచి కూర్చున్న బొపతుగా కనుపించుతున్నారు. మధ్య మధ్య ఒకరి చెవులో ఒకరు యేదో గుసగుసా చెప్పుకుంటున్నారు.

జడ్జీలు కూర్చున్న పీఠానికి దగ్గరగా డాక్టర్ నిల్చున్నారు. ఆయన ప్రక్కనే లారీకూడా కనుపించుతున్నారు.

డార్నే అని పిలవబడుతున్న చార్లెస్ ఎవ్రీమూండ్ మీద కోర్టువారి యెదుట పబ్లిక్ ప్రాసిక్యూటర్ నేరారోపణ చేశారు. పరారీదార్లను బహిష్కరించుతూ రిపబ్లిక్ ప్రభుత్వం అనుగ్రహించిన క్రొత్తశాసనం ప్రకారం, డార్నేను తల ఉత్తరించవలసి వున్నదని ఆయన ప్రతిపాదించారు. డార్నే ఫ్రాన్సుకు తిరిగి వచ్చిన తరువాత ఆ శాసనం ఉద్భవించిందనే వాదాన్ని అంగీకరించవలసిన పనిలేదని ఆయన ఉద్ఘాటించారు. శాసనంవుంది—డార్నే దొరికాడు. అతని తల కొట్టెయ్యడ మొక్కటే యిప్పుడు ఫ్రాన్సుకు కావలసిందల్లా.

'ప్రజాద్రోహులు నశించాలి!—తల గొట్టెయ్యండి!'—జనం భీభత్సంగా అరిచారు.

ప్రధాన న్యాయమూర్తి 'సైలెన్స్' అంటూ గంట వాయించి మొత్తుకున్నా ఆ గందరగోళం కొంత సేపటికిగాని తగ్గలేదు. జడ్జీ ముద్దాయిని ప్రశ్నించాడు.

'నువ్వు చాలారోజులు యింగ్లండులో వున్నమాట నిజమేనా?'

'నిజమే.'

'అయితే నిన్ను పరారీదారుక్రింద యెందుకు విచారించకూడదు?'—

'చట్టంయొక్క ఉద్దేశం ప్రకారంగాని, చట్టంలో నిర్వచించబడిన అభిప్రాయం ప్రకారంగాని నేను పరారీదారును కాదు.'

'ఎంచేత?'

'ఎందుచేతనంటే, నా అంతటికి నేను యెస్టేటు మీదవున్న హక్కులన్నీ యేనాడో వదలుకున్నాను.—ఈ 'పరారీదారు' అనే పదంతో ఒక శాసనం ఫ్రాన్సుదడిగడ్డమీద పుట్టక పూర్వమే—నాకు గల సర్వహక్కులూ ప్రజలకు వదలి వేసేశాను. ఫ్రాన్సు ప్రజల కష్టంమీదా చెమటమీదా ఆధారపడి బ్రతుకటం యిష్టంలేక, ఇంగ్లండుకు వెళ్లి స్వయం కృషివల్ల పొట్టబోసుకుంటున్నాను.'

'ఇందుకు ఋజూ యేమిటీ?'

'తగిన సాక్షులున్నారు; గాబెల్లిగారినీ, డాక్టర్ మానెట్‌నూ విచారణ చేయించండి.'

'కాని. నువ్వు ఇంగ్లండులో వివాహం చేసుకున్నట్టు తున్నారే!—

'అవును—కాని ఆ పెళ్లిచేసుకుంది ఆంగ్లేయ కాదు. ఫ్రెంచి స్త్రీనే పెళ్లి చేసుకున్నాను'

'ఆవిడ పుట్టింది ఇక్కడేనా!'

'ఆ'—

'ఆవిడపేరు?—తండ్రిపేరూ'—

'లూసీమానెట్—డాక్టర్ మానె'

ఈ మాట చుట్టూవున్న జనం

చేసింది. డాక్టర్ మానెట్ అంటే

ఆ ఆప్యాయత ఆయన ఆత

ప్రసరించారు. అంతవరదా

కాళం యెప్పుడా అని

ముఖాలన్నీ కరుణా విలా

విడుస్తున్నారు.

'నువ్వు అతఃపూర్వ

రావటానికి గల కారణమే

'ఫ్రాన్సులో యిక్క

టానికి తగిన వృత్తేమీ లేక

అనువాదం: తెన్నేటి సూరి

★ రెండు మహానగరాలు ★

లకు వదిలేసిన యెస్టేటుమీదవచ్చే ఆదాయంమీద బ్రతుకవలసిందే గాని మరో వృత్తేమీ కనుపించలేదు; అందుచేత ఇంగ్లండులోనే వుండిపోయాను. ఇంగ్లండులో ఫ్రెంచిభాషను ఇంగ్లీషువాళ్ళకు కొందరికి ట్యూషన్లుచెప్పి పొట్టబోసుకుంటున్నాను. ఇక నేను యిటీవలగా యిక్కడికి రావటానికి కారణంవుంది; ఇక్కడి ఒక ఫ్రెంచిపౌరుడు నేను గనక వెంటనే యిక్కడికి రాకపోతే తనకు ప్రాణాపాయం జరిగే అవకాశంవుందని నాకు వ్రాశాడు; నాకు యేలాంటి ప్రమాదం సంభవించినా ఆయన ప్రాణానికి అపాయం రాకుండా కాపాడటం నా విధ్యుక్తధర్మమని యిలా బయలుదేరి వచ్చాను. ఇది రిపబ్లిక్ ప్రభుత్వం దృష్టిలో నేరమా?'

'కాదూ!—ముమ్మాటికీ కాదూ'—జనం పెంకు లెగిరిపోయేట్టు బొబ్బలు పెట్టారు.


'ఆ పెద్దమనిషి పేరు గాబెల్లీ; ఆయన నా తరఫున విచారింపబడవలసిన మొదటిసాక్షి: ఆయన నాకు వ్రాసిన ఉత్తరం కోర్టువారి సముఖాన దాఖలయ్యేవుంది.

గాబెల్లీని బోనెక్కించారు: ఆయన యీవిధంగా సాక్ష్యం యిచ్చారు:

'రిపబ్లిక్ ప్రభుత్వానికి అనేకమంది శత్రువులు వున్న కారణంగా కోర్టువారు వాళ్ళనందర్నీ విచారించవలసి రావటంతో, కోర్టువారికి నన్ను వెంటనే విచారించి విడుదలచేసే తీరిక లేకపోయింది. అందుచేత నిన్న మొన్నటివరకూ నేను అబేయీ ఖైదులో విస్మృతుడుగా వుండిపోవలసి వచ్చింది. ఇప్పటికి మూడు రోజులక్రితమే, కోర్టువారికి నాయందు కనికరంకలిగి విచారణ చేసి విడుదల చేయించారు. ఎవ్రేమాండ్ అనే ఫ్రెంచి పెద్దమనిషిని ప్రభుత్వంవారిముందు హాజరు పరుచుకున్న కారణంగా కోర్టువారు నన్ను నిర్దోషిగా తీర్పుయిచ్చి విడుదల చేయించారు.'

రెండవసాక్షి డాక్టర్ మానెట్ బోనెక్కారు.

'నేను అనేక సంవత్సరాలు మాజీప్రభుత్వం చేతుల్లో జైలుశిక్ష ననుభవించిన సంగతి యిక్కడవున్న దేశభక్తులందరికీ తెలుసు; నేను జైల్లోనుంచి బయటపడగానే, నాకు లభించిన మొట్టమొదటి ఆప్తుడు ఈ ముద్దాయి ఒక్కడే; ఈయన యింగ్లండులో వుంటూవుండేవారు. దేశ బహిష్కృతుడనై ఇంగ్లండులో తలదాచుకుంటున్న, నన్నూ నా కుమార్తెనూ యెంతో ఆదరంగా చూచాడు. అక్కడ ఇంగ్లండులోవున్న నిరంకుశ ప్రభుత్వంతో డార్నేకు ఎలాంటి సంబంధమూ లేదు సరేగదా, డార్నేమీద దేశద్రోహ నేరం మోపి ఆ ప్రభుత్వం అతన్ని తలదీయించటానికి కూడా ప్రయత్నించింది; ఇంగ్లండులో జరిగిన ఆ విచారణ కొండనంతా స్వయంగా ఆనాడు కోరులోవుండి చూసిన లారీ అనే ఒక ఇంగ్లీషు పెద్దమనిషి యిప్పుడు యిక్కడ కోర్టులో వున్నారు. అవసరమనితోస్తే ఆయన్నుకూడా కోర్టువారు విచారించవచ్చు.'



ఘ్నేశ్వర దేవాలయము. సిటీకి మధ్యనఉన్నది. ఈ కొండలోపల గుహాలలో అపూర్వమైన). కొండలపైగల మెర్క్యూరీపం రెండవచంద్రునివలె సిటీలో కనపడుతుంది.

ఛాయాచిత్రకారుడు: శ్రీ జి. యన్. భూషణ్.

అప్పటికే చాలా సేపు విని విని విసిగెత్తి వుండటం చేత కోర్టు వారికీ, జూరీ పెద్ద మనుషులకూ కూడా, లారీగారిని విచారించవలసిన అవసరం లేదని తోచింది. నిర్దోషిగా తీర్పు చెప్పి డార్నేను విడుదల చేయించారు.

వెంటనే కోర్టు హాల్ యావత్తూ ఆనంద కోలాహలంతో హోరెత్తిపోయింది. కోర్టులో వున్న దేశభక్తులంతా ఆడా మగా విచక్షణ లేకుండా డార్నేను చుట్టేసి, ఒకరి తరువాత ఒకరు ఊపిరి సలపకుండా కౌగిలించుకుని ఉల్లాసంగా గంతులు వేస్తున్నారు. అంత వరదాకా ఒంటరిగా జైల్లో వుండి బయటపడిన ఆ వ్యక్తి చుట్టూ ఒక్కసారి యింత ప్రజావాత్సల్యం చెలరేగటంతో అతనికి ఊపిరాడని పరిస్థితి యేర్పడి మూర్ఛపడిపోయేట్టు కనుపిస్తున్నాడు. మిగతా ఖైదీలను విచారించే నిమిత్తం కోర్టువారు బలవంతాన అతన్ని బయటికి పంపించి వేయటంతో ఆ బాదరబందీలో నుంచి ప్రాణాలుదక్కి గాలిలో పడ్డాడు.

అభినందన నినాదాలు చేస్తూ తన్ను చుట్టవేస్తున్న జనాన్ని తోలగ దోసుకుంటూ డాక్టర్ మానెట్ కోర్టు హాలు గేటు దగ్గిరకొచ్చి డార్నే కోసం, లారీకోసం జనసమూహంలో పరకాయించుతున్నాడు. ఇంతలోనే కోర్టు హాలు ముందు ఆయనకోసం కనిపెట్టుకునున్న జనం : 'హిప్! హుప్! హుర్రే' అని కొండ కేక పెట్టి ఆయన్ని భుజాలమీదకు ఎత్తేసుకున్నారు. కోర్టులోనుంచే ఒక కుర్చీ లాక్కొచ్చారు; దానిమీద ఒక యెర్రగుడ్డ పరిచి డాక్టర్ గారిని దానిమీద కూలేశారు. ఆ కుర్చీని భుజాలమీద మోస్తూ, డాక్టర్ గారి యింటివైపు త్సవం బయలుదేరింది. అవి వీరాలాపాలుగాదు, అవి ఆనందనృత్యాలు గాదు, అవి విప్లవ నినాదాలు గాదు—ఓహ్!—కొత్తి కోలాహలమై పోయింది.

డార్నేకంటే ముందుగానే డాక్టర్ గారు ఇల్లు చేరు సంగతంతా కూతురుకు చెప్పాడు; డార్నే కళ్లెదుట కనిపించగానే లూసీపట్టరాని ఆనందంతో నోటమాట రాక అతని చేతుల్లో స్పృహలేకుండా వాలిపోయింది. ఆ యిద్దరిచుట్టూ పెద్ద పెట్టున విప్లవ గీతాన్ని ఆలపించుతూ జనం తాండవ కోలాహలంలో మునిగి తేలుతున్నారు. ఆ భవనం ముందున్న ఆ వరణయావత్తూ కూడా ఆనందనృత్యాల కోలాహలంతో హోరెత్తిపోతోంది. అలా కొంతసేపు తాండవమాడి ఆడి, అక్కడ జనంలో వున్న ఒక పడుచు పిలను స్వాతంత్ర్యదేవత క్రింద కుర్చీమీద ఎక్కించుకుని, 'జామ్' మని మళ్లా వీరగీతం ఎత్తుకుని తందనాలు తొక్కుతూ బయటికివెళ్లి పోయారు.

'క్షేమంగా బయపడ్డాను లూసీ' అన్నాడు డార్నే.

'డార్నే! భగవంతుడిదయ!'—అన్నది లూసీ.

డాక్టర్ మానెట్ మీసాలు మెలిపెట్టుకుంటూ అదో ధీమాగా కూతురువంకా అల్లుడివంకా చూస్తున్నాడు.

'మీ నాన్నకు నమస్కరించు లూసీ'—ఆయన గనక నా ప్రాణం రక్షించగలిగాడు గాని, ఈ ఫ్రాన్సులో మరొకరెవరూ ఈ కార్యం సాధించగలిగేవారు కారు' అన్నాడు డార్నే.

లూసీ పసిపిల్లలా డాక్టర్ హృదయం మీద తల ఆనించి: 'నాన్నా!' అన్నది. తన పితృత్వ పటాటోపాన్నంతా చూపిస్తూ డాక్టర్ కూతుర్ని మందలించాడు: 'ఎందుకే పిచ్చితల్లీ అట్టా వణుకుతావ్!—ఏమిటంత బలహీనతా!—అతన్ని రక్షించాను గదా!' ★

అతకని బతుకులు

— పెద్దకథ —

శ్రీ "నడింపల్లి"

మసక చీకటిలో మెరిసిన తారామండలాన్ని చూచి మానవుడు భ్రమిస్తాడు. నిర్మల వాతావరణంలోని ప్రశాంతతకు గంగవెర్రులెత్తిన మనస్సును అదుపుకోలేక విలపిస్తాడు; అరుణోదయంలోని మొండి వెలుగుకు జడిసి పరుగెత్తుతాడు. కాని తరుముకొస్తున్న ఆశాకిరణాలు ఆగవు; అతనిమీదిగా దాటిపోతవి. చివరికి వెనకబడ్డ తనని తాను నిందించుకొని, తిరిగి తరుముకొస్తున్న చీకటిరేఖల భీకరాట్టహాసానికి కుదించుకుని నిలబడ్తాడు, మరుసటి దివారంభపు చల్లదనానికి ఎదురు చూస్తూ.

1

పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ గుఱ్ఱం పరుగెత్తుతున్నది. 'రంయి'మని చలిగాలి యీ చెవిలోంచి ఆ చెవిలోకి కొడ్తుంటే ముడుచుకుని కూర్చున్నాను. జట్కావాడు హెచ్చరికలిచ్చుకుంటూ గుఱ్ఱాన్ని హుషారు చేస్తున్నాడు, యీలవేసుకుంటూ. దూరంగా చెట్లచాటున కొండలు దాక్కుని పరుగెత్తుతున్నై. అప్పుడే ఆకాశంలోకి చంద్రుడుదయించాడు; తెల్లవారటానికింకా గంటన్నర వ్యవధి ఉంది.

"అయితే ఇప్పుడా ప్రాంతంలో ఎవరూ లేరా?" అనడిగాను, వెలవెలబోతున్న నక్షత్రాలవంక చూస్తూ. జట్కావాడికి వినపడ్డట్టులేదు; "బాబూ?" అన్నాడు, మళ్ళీ అడగమన్నట్టు. వెనక్కిపోతున్న రోడ్డువంక చూస్తూ, 'ఇప్పుడా ఆశ్రమంలో ఎవరున్నారు?' అన్నాను. "ఎవరుంటారు బాబూ? అంతా కాళీగానే ఉంది" అన్నాడు, నిర్లిప్తంగా. కాసేపుండి, "ఓ ముసలాయనుంటాడు- అయన, స్వాములారు పోయింతర్వాత చాలా కాలానికి గాని రాలేదు" అన్నాడు. నేను మాట్లాళ్ళేదు. జట్కా హుషారుగా పోతున్నది.

"ఎక్కణ్ణుంచి వచ్చాడీ ముసలాయన?" అన్నాను, కాసేపుండి.

"అదేరికీ తెల్దు బాబయ్యా - ఎవుర్తోటీ మాటాడను గూడ మాటాడ్డు. నాలుగురోజులకింద పోలీసోళ్లు అనుమానంసేసి, తిరిగిపోయారు." అన్నాడు.

"ఆయనగాక ఇంకెవ్వరూ లేరా?" అన్నాను.

"లేరు బాబయ్యా" అని జట్కావాడు, గుఱ్ఱాన్ని అదిలించాడు.

ఉషః కాంతి వెల్లివిరిసింది; జట్కా ఆశ్రమం ముందాగింది; దిగి, చుట్టూ పరికించాను. చాలా కాలంనుంచి ఆ ప్రాంతంలో ఎవళ్ళూ నడిచినట్టైనా లెదు. మంచు దట్టంగా పడ్తున్నది. నెత్తికి ముసుగులాక్కుని బైలుదేరాను, జాగ్రత్తగా దోవ వెతుక్కుంటూ. జట్కావాడు వెళ్ళిపోయినాడు, "సాయంత్రం వస్తా బాబయ్యా" అనుకుంటూ.

మెల్లి మెల్లిగా అడుగులేసుకుంటూ లోపలికి వెళ్ళిపోయినాను. కొంతకాలం కిందట అన్నదానాలు అవీ చేసిన కొంపలింకా అట్లాగే అఘోరిస్తున్నై. దివారంభానికి ప్రపంచమంతా మేల్కొంటున్నది. గజిబిజిగా అల్లుకున్న పొదల మాటుగుండా నడిచి మెల్లిగా ఆశ్రమాంతర్భాగానికి వెళ్ళిపోయినాను.

ఆ నిశ్చల వాతావరణం నన్ను ముగ్ధుణ్ణి చేసింది. తన్మయత్వంలో రెండశ్రువులు రాల్చాను. నాతోపాటు శకుంత సంతానమంతా కిలకిల జలిబిలి పలుకులు పలికింది. ఈ తపోవనం చూపించుకున్నందుకు నన్ను నేనే అభినందించుకున్నాను.

అది శిథిలమైపోతున్న కుటీరం; ప్రాంగణంలో నిశ్చల విగ్రహంలాగా కూర్చుని ఏదో ఆలోచిస్తున్నాడు. నా హృదయం కొట్టుకుంది. పరుగెత్తుకునివెళ్ళి ఆయన పాదాలమీద మోకరించి ఆనందోద్రేకంలో వెక్కివెక్కి ఏడ్చాను. తన మోడుబారిన హస్తంతో నా తల నిమిరాడు, నిశ్శబ్దంగా. తలయెత్తి ఆయన కళ్ళల్లోకి చూశాను; అవి దివ్యజ్యోతుల్లా వెలుగుతున్నై. మెల్లిగా చిరునవ్వు నవ్వారు; కళ్ళు దించేసుకున్నాను.

సూర్యరశ్మి చెట్ల ఆకులసందుల్లోంచి దూసుకుని వస్తున్నది, మెల్లిగా. నిశ్శబ్దంగా నిలబడి పోయినాం, ఇద్దరమూ.

"ఏ ఊరు నాయనా?" అన్నాడు, నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ.

ఏ ఊరని చెప్పను? "నాకో ఊరులేదు స్వామీ" అన్నాను.

స్వామి నవ్వి ఊరుకున్నారు, పైవేపు చూస్తూ.

"కాని నీవల్ల ఇంకా లోకానికి పని ఉన్నది, నాయనా! పసివాడివి" అన్నారు, గంభీరంగా.

నేను వెర్రిగా ఆయన ముఖంవంక చూశాను.

దూరంగా కారు హారను మోగింది; స్వామి చిరునవ్వు నవ్వారు.


"నీవృత్తి ఏమి నాయనా?" అన్నారు, మళ్ళీ; చెప్పాను.

"ఓ! బ్రహ్మాండమైనది నాయనా! నీవు లోకానికి గురువు కాదగ్గవాడివి; తెల్లవారిందాకా కనిపెట్టుకూచో - వెళ్లు" అన్నారు.

నేను కదల్లేదు. సన్నగా మెరుస్తున్న చెట్లవేపు, వాటిమధ్య కాలిబాటవేపు చూస్తున్నాను. నా హృదయంలో మెరుపు మెరిసింది; స్వామి దీర్ఘంగా నవ్వారు.

"లలితా! కొందరగా, రా!" అని ఆశ్రమం ప్రతిధ్వనించింది, ఆ బాటవెంటనే వస్తున్న ముసలాయన పలుకుల్ని. వెనకనే పరుగెత్తుకుని వచ్చింది, చిన్నపిల్ల. వాళ్ళిద్దరూ మమ్మల్ని సమీపించిందాకా అటువేపే చూస్తున్నాను. ఆ ముసలాయన వచ్చి రావటంతోటే స్వామి పాదాల్ని కళ్ళకద్దుకుని వారి ఆసనం పక్కనే తిష్ఠవేశాడు, లలితను పక్కనే కూచోపెట్టుకుని. కాసేపైంతర్వాత నిశ్శబ్దాన్ని భేదించుకుంటూ, "మాది గుంటూరు జిల్లా, స్వామీ - తమ దర్శనంకోసం చాలా దూరంనుంచి వచ్చాను" అన్నాడు, ముసలాయన. స్వామి మాట్లాళ్ళేదు; నా కుతూహలం ఎక్కువైంది.

"చాలాకాలం మద్రాసు హైకోర్టులో జడ్జీగా పనిచేసి, కొద్దికాలం కిందటే రిటై



"ఇంత చిన్నతనంలో భక్తిమార్గంపట్టుబడటం నిజంగా అదృష్టం" అన్నారు జడ్జీగారు.

నాను. జీవితశేషాన్ని మహత్ము సన్నిధిలో గడపాలని ఉంది" అన్నారు జడ్జీగారు, లలిత తల నిమురుతూ; నా కళ్లు చెమ్మగిల్లినై. లలిత వెర్రిగా స్వామి గడ్డం కేసి చూస్తున్నది.

"మీ దర్శనంవల్ల నా జన్మ తరించింది" అన్నారు జడ్జీగారు, కాసేపటికి. స్వామి కొద్దిగా చలించినట్టు కనపడ్డారు.

స్వామి కళ్ళుమూసుకుని కూర్చున్నారు. మెల్లిమెల్లిగా సూర్యరశ్మి ఎక్కువైంది. కప్పుకున్న దుప్పటి పక్కన పెట్టి పద్మాసనం వేసుకుని కూర్చున్నాను. జడ్జీగారు లలిత తల నిమురుతూ రామనామం జపిస్తున్నారు.

కాసేపటికి స్వామి కళ్ళు తెరిచారు. మెల్లిగా కూచున్నచోటునుంచి కదిలి, "తాయీ" అని పిలిచారు; నిండు మేఘాల్లోంచి వినబడే గర్జనలాగా ఉంది, ఆ పిలుపు. పదహారు, పదిహేడేళ్ళ ముగ్ధ కదిలివచ్చింది, ఆశ్రమం చాటునుంచి.

"వీళ్ళని చూశావా, అమ్మా?" అన్నారు స్వామి.

గుండ్రని కళ్లు తెరచి మావేపు చూసింది.

"నమస్కారం చెయ్యమ్మా" అన్నారు స్వామి; మేమంతా ప్రతినమస్కారం చేశాం.

"మనకివ్వాళ సుదినం. భగవంతుడే రోజూనా మనకిందరు అతిథుల్ని పంపించలేదు. జాగ్రత్తగా కనిపెట్టి చూడమ్మా" అన్నారు స్వామి. తాయి తల ఊపి వెళ్లిపోయింది; నేను ఆమె కనుమరుగై పోయే వరకూ చూస్తునే ఉన్నాను.

స్వామి మళ్లీ తమ స్థానంలో కూచున్నారు; లలితవంక చూస్తూ, "మనమరాలా?" అన్నారు. జడ్జీగారు తలకాయూపి, నావంక చూశారు.

"ఇతను మీకంటె కొంచెం ముందే ఇక్కడికి రావటం సంభవించింది; ఇంకా కన్నులు తెరవని పసిపాప" అన్నారు స్వామి, జడ్జీగారి అభిప్రాయం గ్రహించి. నేను తలవంచుకుని కూర్చున్నాను.

"ఏ ఊరు నాయనా, మనది?" అన్నారు జడ్జీగారు.

స్వామి కల్పించుకుని, "ఎవరమైనా ఏ ఊరు మనదని చెప్పుకోగలంలెండి! ఋణానుబంధం తీరేంతవరకే ఏదైనా" అన్నారు. "నిజం" అన్నారు జడ్జీగారు, భక్తిపురస్సరంగా నిట్టూర్చి.

కొంచెంసేపు నిశ్శబ్దం ఆవరించింది.

"ఇంత చిన్నతనంలో భక్తిమార్గం పట్టుబడటం నిజంగా అదృష్టం" అన్నారు జడ్జీగారు, నన్నుద్దేశించి. స్వామి మాట్లాడ్లేదు; చిరునవ్వుతో నావేపు చూశారు. "చూడండి, మా జన్మలన్నీ నికృష్టంగా వెళ్లిపోయినై. పనికిమాలిన లోకవ్యవహారాలల్లో చిక్కుకుని అమూల్యమైన ఆముష్మికాన్ని తలదన్నుకున్నాం" అన్నారు జడ్జీగారు, పశ్చాత్తాపం కన

★ అతకని బతుకులు ★

బరుస్తూ; స్వామి శూన్యంగా నవ్వి ఊరుకున్నారు.

"నీవు నిజంగా అదృష్టవంతుడివి, నాయనా! దైవం నీకు ఇంత పసితనంలోనే మంచిమార్గం చూపించాడు. నిన్ను కన్న తల్లిదండ్రులు చాలా పుణ్యాత్ములు" అన్నారు జడ్జీగారు నా వేపు తిరిగి. నాకు కళ్ళల్లో నీళ్ళు తిరిగినై.

2

మనస్సు క్షణక్షణం ముక్కలైపోవటం మొదలుపెట్టింది. నన్ను నేను తరచి చూసుకున్నాను, యీ అంతులేని ఆవేదనకు మూలం ఎక్కడైన ఉంటుందా, అని; ఎక్కడా అందలేదు. కాలేజీనుంచి వచ్చి వాకిట్లో కుర్చీ వేసుకుని కూర్చున్నాను. అప్పుడే సన్నని చలిగాలి ఆరంభమైంది.

ఆలోచించాను- యీ కష్టప్రపంచంలో కాలప్రవాహానికి ఎదురీదుకుంటూ చావు బ్రతుకులమధ్య ఇంతమంది యీ విధంగా సతమతమైపోవటం ఎందుకో, అని. అర్థాకలితో కడుపు మాడ్చుకుంటూ, నిలవటానికి నీడలేకపోయినా ఇందరు జీవితాల్ని నెట్టుకుపోతుంటే నెలకు యిన్నూర్లు తెచ్చుకుంటున్న ఒంటరిగాణ్ని - నాకీ అవస్థ ఏమిటా అని కుమిలిపోయినాను. సంపూర్ణంగా కనబడుతున్న నా జీవితంలో నాకే ఏదో లోటు కనబడి, వెక్కిరిస్తున్నది.

బహుశా కొంతకాలం అలా తిరిగివస్తే మనశ్శాంతి లభిస్తుందేమో ననుకున్నాను. దూరంగా సూర్యుడు చెట్లచాటున చేరాడు; చలిగాలి ఎక్కువైంది. లైటు వేసుకుని రూములో కూచున్నాను. గడియారం చేసే శబ్దం మినహా అంతా అయోమయంగా ఉంది.

ఇక ఆలోచించ దల్చుకోలేదు: గట్టిగా కళ్లు మూసుకున్నాను. గడియారం అలారం కొట్టింది ఎనిమిది గంటలు చూపిస్తూ. కళ్లు దెరిచి ఇంటికప్పుకేసి చూశాను. దూరంగా రైలుకూత కూసింది. చప్పున గుర్తువచ్చి పెట్టెదీసి చూశాను: రెండువందల ఎనభై రూపాయలున్నై. రెండువందలు జేబులో వేసుకుని తాళం వేసేశాను. మనస్సు వెక్కిరించింది: మళ్లీ రావటానికి ఋుమకారం ఏమిటని. పెట్టెదీసి మొత్తం వేసుకుని, ఇంటికి తాళంవేసి, రైలుస్టేషనుకేసి నడక సాగించాను, చలి చంపేసే వీధుల్లోగుండా.

చలిగాలి కావటంవల్ల ఊరంతా అప్పుడే దాదాపు మాటు మణిగిపోయింది. ఒంటరిగా వెలుగుతున్న వీధి దీపాలు నన్ను చూసి ముఖం చేటంత చేసుకున్నై. నేను వడివడిగా నడక సాగించాను, చలిగాలి ఎక్కువౌతున్నకొద్దీ.

స్టేషను చేరినా ఎక్కడికిపోవాలనే ప్రశ్న తెగలేదు: ఎక్కడికైనా పొమ్మన్నది, మనస్సు. సరాసరి 'తిరుపతి'కి టికెట్టు తీసుకున్నాను.

వంకరగా మెలికలు తిరిగిపోతున్న రోడ్డువెంటే కొండ ఎక్కటం మొదలుపెట్టాను. అష్టకష్టాలుపడ్తూ ఆయాసంతో

పట్టణవాసం పెద్ద మనిషి ఒకడు ఖర్మంజాలక పల్లెటిదిక్కున జరుగుతున్న పెళ్లికి వెళ్లాడు. పెళ్లి పందిరిలో ఎక్కడ చూసినా మనుష్యులు గుంపులు గుంపులుగా చేరి బిగ్గరగా అరుచుకొంటూ, నవ్వుకొంటూ నానా హంగామా చేస్తున్నారు. బస్తీ మనిషికి విసుగెత్తి పోయింది. ఇక అక్కడ వుండలేక పెళ్లి పందిరి వదిలేసి, దూరంగా పోయి ఒక చెట్టు మొదట్లో కూలబడ్డాడు.

ఐదు నిమిషాలు గడిచేలోగా మీసాల ఆసామి ఒకాయన అక్కడికే వచ్చి, ఆయన పక్కగా కూలబడి "అమ్మయ్య! ఇంత మందిలోనూ నేను పలుకరించ దగ్గ మనిషి మీరు ఒక్కరు యిప్పటికి కనుపించా" రన్నాడు.

"మీ రనేదే నిజమైతే, తమరు నాకంటే అదృష్టవంతులని ఒప్పుకోక తప్పదు." అన్నాడు యీ బస్తీ మనిషి.

అతకని బతుకులు

మెట్లవెంటే నడిచివచ్చే ఆ అమాయకులభక్తి ప్రపత్తులకు మనస్సు కరిగి కన్నీళ్ళు కార్చాను ప్రకృతిలోని ప్రశాంతతనంతా గుత్తకు పుచ్చుకుని నిశ్చలంగా నిలబడ్డ ఆ కఠిన శిలాశకలాల నిబ్బరానికి ముగ్ధుణ్నై పోయినాను మనస్సు ప్రపంచాన్నే మరిచిపోయింది ఆనందోద్రేకంలో తన్మయుణ్నై ఏడుకొండలూ దాటిపోయినాను.

దూరంగా గుడిశిఖరం మెరిసింది ఉదయారుణ కాంతిలో మనస్సులోనే మొక్కుకున్నాను లోపలి ప్రాకారం చేరాను జనం ఎగబడి టిక్కెట్లు కొనుక్కుంటున్నారు, స్వామి దర్శనార్థం. చివరకు దైవసాన్నిధ్యానికి కూడా అర్థమే మార్గమైతే, సాంప్రదాయాలు సూచించిన మార్గాలు పాడుబడిపోవా, అనిపించింది స్వామిని చూడకుండానే కొండదిగి వచ్చేశాను రైలు కదలబోతుండగా, దూరంగా వ్యాపించిన నల్లటి నునుపైన పర్వతశ్రేణుల వంక దిగులుగా విట్టూర్చి, కళ్లు తుడిచేసుకున్నాను

రైలు దిగులుగా నడుస్తున్నది కిటికీ తలుపులు మూసేసి, ముడుచుకుని కూర్చున్నాను పెట్టెలో అవతలివేపు పడుచు దంపతులు ఒకళ్ళనొకళ్ళు ఆనుకొని కిటికీలో తలపెట్టి నిద్రపోతున్నారు వాళ్లను చూచినకొద్దీ ఎందుకో అసూయవేసింది కళ్లు మూసుకున్నాను

ఎప్పుడు నిద్రపట్టిందో తెలీదు కళ్లు తెరిచేసరికి రైలు ఏర్పేడు స్టేషన్లో ఆగి ఉంది గబగబా బండిదిగి, చుట్టూ చూశాను స్టేషనంతా నిర్మానుష్యంగా ఉన్నది రైలు వీడ్కోలిచ్చి వెళ్ళిపోయింది బిక్కు బిక్కు మంటున్న స్టేషను దాటి బైటికొచ్చి చూశాను ఒక్కటే జట్కా నిలబడి ఉంది బండివాణ్ని నిద్రలేపి, "ఆశ్రమానికి బండీ కడ్తావా?" అన్నాను వాడు నిద్రమత్తులో, తలకాయూపి, బండి సిద్ధం చేశాడు నేను లోపలికెక్కి ముడుచుకుని కూర్చున్నాను.

3

నా భక్తి ప్రపత్తుల్ని గురించి జడ్జీగారు శ్లాఘించిన ఆశాభావాలు నన్ను కదిలించివేసినై తమాషాగా చెప్పుకుంటున్నట్టు,

"కాని—నే వచ్చింది స్వార్థంకోసం" అన్నాను: జడ్జీగారు అర్థంగాక తెల్లముఖం వేశారు స్వామి మందహాసం చేసి, "స్వార్థం కోసం రానిదెవరు, నాయనా?" అన్నారు, మెల్లిగా లలిత లేచి నిలబడ్డది;



★ అతకని బతుకులు ★

జడ్జీగారు పిల్లని కూర్చోమని కిందకిలాగుతూ "నా కర్మోమయంగా ఉంది స్వామీ" అన్నారు. స్వామినవ్వి, ఇందులో ఏముంది రహస్యం ?—మనశ్శాంతికోసం పాకులాడటంలో కూడ స్వార్థం ఉందని ఇతని అభిప్రాయం. చూడండి: ఇది నిజంగాదూ ?" అన్నారు. జడ్జీగారు కాసేపాగి, పరమార్థం గ్రహించినట్టు కన్నులరమోడ్చి, "సత్యం" అన్నారు.

స్వామి సాకంత చిరునవ్వుతో చూస్తూ, "స్వార్థంలేని పరమార్థం లేదు నాయనా ; అట్లా అని స్వార్థమే పరమార్థమనుకోకు" అన్నారు. నేను వెర్రిగా ఆయన కళ్ళల్లోకి చూశాను ; అవి రవంత చెమ్మగిలినట్లనిపించింది, నాకు.

తరువాత జడ్జీగారేవో వేదాంత గ్రంథాల్లోంచి ప్రశ్నలువేసి అనుమానాలు తీర్చుకున్నారు. రెండు చెవులూ రిక్కించి విన్నా, అందులో నాకొక్కటీ అవగతం కాలేదు. ఇంతలో సూర్యుడు నభోవీధిలో నడిమధ్యకొచ్చాడు. చుట్టూఉన్న ఆశ్రమప్రాంతం పులకరించిపోయింది.

ఇంతలో తాయి వచ్చిం దక్కడికి; అన్ని కళ్లూ అటు వేపే మళ్లినై. "ఇక స్నానాలు కానిచ్చి, జపాలు కానివ్వొచ్చు" అని వెళ్లిపోయింది; ఆ స్వరం నా హృదయంలోని మోడుల్ని చిగిరింప చేసింది. అంతా అక్కణ్నుంచి లేచాం. స్వామి, జడ్జీగారు జపాల్లో మునిగిపోయినారు. నేను లలితతో మాట్లాడుతున్నాను. "నీ పేరేం ?" అన్నాను

కొంచెం సిగ్గు నభినయించి, "లలిత" అంది.

"ఏం చదువుకుంటున్నా ?"

"నాలుగు" అంది, వాళ్ల తాతకేసిచూసి; ఆయన కళ్లు తెరిచి, చిరునవ్వు నవ్వి, మళ్లీ జపంలో మునిగిపోయినాడు.

భోజనాలైం తర్వాత జడ్జీగారడిగారు: "తాయి, మీ కూతురా స్వామీ ?" అని. స్వామి నిట్టూర్చి, "అవును—నాకు మిగిలిపోయిన ఋణం అదొకటి" అన్నారు. తాయి జాలిగా తండ్రివంక చూసింది. అంతా విశ్రాంతి తీసుకున్నాం.

సాయంత్రం వెళ్ళిపోతూ, "నిజంగా, మీరు తపస్సు చేసుకునివచ్చిన జన్మలు; అటువంటి అదృష్టం మాకు కమ్మన్నా రాదుగదా, స్వామీ" అని, జడ్జీగారు స్వామి పాదాలు స్పృశించి వెళ్లిపోయినారు. కాసేపటికి కారు బుర్రుమంది. సూర్యరశ్మి మళ్ళీ కరువైపోయింది; వస్తానన్న బట్కావాడు రాలేదు. చలిగాలి మొదలుపెట్టింది.

"ఇక సెలవు తీసుకుంటా, స్వామీ" అన్నాను. తాయి పక్కనే ఉంది. స్వామి మాట్లాడ్లేదు; "మంచిది నాయనా" అని ఆశీర్వదించి పంపించారు. అడుగుల్లో అడుగు వేసుకుంటూ ఆశ్రమం గడిచి రోడ్డుమీదికి చేరాను. అప్పుడే చీకట్లు ఆవరించటం మొదలుపెట్టినై.

* * *

అదంతా ఒక్కమాటు మనోఫలకంమీద మెరిసింది. బరువెక్కిన హృదయంతో కనురెప్పలెత్తి చూశాను; తాయి మూర్తి చిరునవ్వుతో వెలిసింది. బల్లమీద లైటు దిగులుగా వెలుగుతున్నది. టైము చూశాను. తెల్లవారుఝాముదా నాలుగున్నరైంది. సిగిరెట్టు వెలిగించి, గది ఇవతల నిలబడి, సుషుప్తావస్థలోనుండి మేల్కొబోతున్న ప్రకృతిని పరికిస్తూ, పిట్టగోడ నానుకుని నిలబడ్డాను.

"జీవితంలో సుఖదుఃఖాల్ని రెంటినీ సమానంగా చూడగలగాలి, నాయనా - అందులోనే మానవుడి పరమావధి ఉంది" అన్న స్వామి పలుకులు గుర్తుకొచ్చినై. కాని జీవితంలో ఏది సుఖమో నిర్ధారించుకోలేక పోయినాను కాలగతిలాగానే మానవుడి జీవితగతి గూడా ఒక యంత్ర కలాపమైపోయింది. కనిచీకటిలో కనుమెరిపించిన పసిపాప తల్లి కనుపాపల్లో పెరిగి, లోకపు వ్యామోహాలల్లో మురిసి, మరిచిపోయి మళ్ళీ అదే నాటకం ఆడటం ఒక సుఖమనిపించలేదు, నాకు. అంతు లేకుండా అర్థంలేని యీ నాటకం ఎక్కడ అంతం కావటం? మానవజీవితానికి లక్ష్యం యీ సంసార సాగరంలో దుమికి, అవతలి ఒడ్డు చేరలేక, తన భారాన్ని తను మోపించిన తన పాపల నెత్తిన రుద్దటమేనా? తను చేసిన అప్పులకు తన తనయుల్ని బాధ్యుల్ని చెయ్యటమేనా ?

అందుకు నా మనస్సంగీకరించలేదు. అసలు లక్ష్యం లేకుండా పుట్టిన మానవుడు ఒక లక్ష్యాన్ని తన నెత్తిన వేసుకోవటంలో అర్థం నాకేమీ అవగతం కాలేదు. కళ్లు గట్టిగా మూసుకున్నాను, యిక ఆలోచించ లేక.

దూరంగా తూరుపు దిశన ఉషాదేవి తల ఎత్తి లోకంవంక చూసింది.

నా పరిస్థితంతా తర్కించుకున్నాను. జీవితంయొక్క సుఖాల్ని అనుభవించటానికి పుట్టినవాళ్ళు బహు కొద్దిమందనిపిం

-చింది. అమాయకంగా లోకంలో కాలం గెట్టుకుపోవటం నాకు చేతకాదని దృఢ నిశ్చయం చేసుకున్నాను.

గదిలోకి వచ్చి, లైటార్పేసి, సిగరెట్టు వెలిగించి కూర్చున్నాను. స్వామీజీ ఆశ్రమంలోని ప్రశాంతత తలపుకొచ్చింది. ముగ్ధుణ్ని బాహ్యలోకం వంక చూశాను: దూరంగా సూర్యోదయ మౌతున్నది.

"నాకు మిగిలిపోయిన ఋణం అదొకటి" —స్వామి పలుకులు గుర్తువచ్చినై; తాయి జాలిచూపులు కళ్ళల్లో మెదిలినై. కఠిన శిలాఖండాలైనా కరిగించివేసే ఆ జాలి చూపులు వాడి తూపుల్లాగా నా హృదయానికి తగిలి బాధపెడుతున్నై. ఒక్కక్షణం ఆత్మపరీక్ష చేసుకున్నాను: కొంపదీసి ఆమెను నేను ప్రేమించటం లేదుగదా, అని. ఏదీ నిర్ధారించుకోలేక పోయినాను. మళ్ళీ ఆశ్రమానికి వెళ్ళి అక్కడే ఉండి పోదా మనిపించింది. గడియారం వంక చూశాను: ఆరుగంటలు దాటింది. దూరంగా సూర్యుడు ఆకాశంలోని కెగబాకు తున్నాడు.

నే నుద్యోగం మానేసి ఆశ్రమానికి వెళ్ళిపోదల్చుకున్న విషయం ఒక్క 'రమణి'కి మాత్రం చెప్పాను, ఆ సాయంత్రం.

"అబ్బో, వేదాంత మెక్కువై పోయిందే?" అన్నాడు, నన్ను నమ్మనట్టు నవ్వి.

కాసేపుండి, "ఒరే - నీ మనస్సులో ఉంది విరాగం కాదు, అనురాగం - నీవు తాయిని లవ్ చేశావా?" అన్నాడు, కాస్త పరీక్షగా.

నేను నిరాకరించలేక పోయినాను: "చేశానేమో?" అన్నాను, క్రిందివేపు చూస్తూ.

వాడు బుజం చరిచి, "అందులో అనుమానం ఏమీ లేదు - ఉద్యోగానికి రాజీనామా ఇవ్వట మెందుకు? ఆ పిల్లని మేరేజ్ చేసుకుని తీసుకొచ్చేయ్" అన్నాడు, సలహాగా.

నేను అంగీకరించలేదు: "నేను తాయిని లవ్ చేసినట్టు నా కనుమానంగా లేదురా; ఎందుకనో నాకు ఆ ఆశ్రమంలో తప్ప ప్రపంచంలో ఎక్కడా స్థానం లేదేమో ననిపిస్తుందిరా" అన్నాను.

వాడు నవ్వి, "అక్కడ తాయి లేక పోతే నీకు ఎక్కడా ఉండేదిగాదులే, స్థానం" అన్నాడు

"నా మనస్సంతా మబ్బులుపట్టిన ఆకాశంలా ఉంది; ఆ ఆశ్రమం ఒకటే చిన్న మెరుపులా మెరుస్తున్నది" అన్నాను.

రమణి మాట్లాడకుండా నవ్వి ఊరుకున్నాడు.

"నేను చాలాకాలంనుంచీ దేనికోసమో వెదుకుతున్నాను; అది అక్కడ మాత్రమే లభ్యమయ్యేట్టుగా ఉన్నది" అన్నాను, దిగులుగా.

"ఆమాట నిజమేలే" అన్నాడు రమణి, నవ్వుతూ.

4

చీకటి తరువాత వెలుగు, వెలుగు తరువాత చీకటి చూస్తామనుకోవటం లోకానికి ఒక వెర్రి అపోహ అయిపోయింది. కొందరి బతుకులు వెలుగులోనే తెల్లవారి పోతై; మరికొందరు వెలుగువెంటనే చీకటి చూసి అందులోనే నశించి పోతారు. కాని చాలామందికి జన్మంతా చీకటిలోనే గడిచి పోతుంది. అరుణోదయంకోసం రేయల్లా కళ్ళల్లో వత్తులు వేసుకుని కాచి, మూడో జామునే జీవితాలు చాలిస్తారు, తమ వెర్రి ఆశలకు నవ్వుకొని.

నేను నిశ్చయం మార్చుకోలేక పోయినాను. కాని రమణి సలహాప్రకారం సెల రోజులు సెలవుపెట్టి ఆరోజునే ఆశ్రమానికి బైలుదేరి వెళ్లిపోయినాను.

నేను ఆశ్రమప్రాంతం చేరేసరికి అప్పుడే తెల్లవారింది. కాని ఎందువల్లనో ఇదివరకటంత సౌఖ్యం అనుభవించలేక పోయినాను, ఆ నిర్మలవాతావరణంలోని అనుభూతికి. ఏదో భరించలేని ఆవేదనతో హృదయం ఉరకలు వేసింది; ఉండబట్టలేక కన్నీళ్ళు కార్చాను, ఎందుకో తెలీకుండానే. సూర్యకిరణాలు చెట్ల ఆకుల మీదబడి మెల్లిగా జారిపోతున్నై. ఆశ్రమంలో అడుగుపెట్టి, మెల్లిగా, జంకుతూ నడిచాను, లోపలికి.

స్వామీజీ కళ్ళుమూసుకుని కూర్చుని ఉన్నారు. తమ కుటీరం వెలుపలే నేను మెల్లిగా వెళ్ళి చేతులు జోడించుకుని కూర్చున్నాను. స్వామి చిన్నగా తమలో తాము నవ్వుకుని కళ్ళుదరిచారు. నమస్కారం చేశాను. స్వామి మాట్లాడలేదు.

"నేను ప్రపంచంలోకి మళ్లీ పోలేను, స్వామీ" అన్నాను; స్వామి మాట్లాడలేదు.

"తమ ఛాయల్లో ఇలా జీవితశేషాన్ని గడిపేద్దామని ఉన్నది" అన్నాను మళ్ళీ; స్వామి నావంక చూశారు. నేను జాలిగా వారి కళ్లలోకి చూశాను; స్వామి నవ్వి, నా భుజం తట్టి ఊరుకున్నారు; మాట్లాడలేదు. ఇంతలో తాయి వచ్చి, తండ్రికాళ్ళకు మ్రొక్కింది; నా హృదయంలో ఏదో కలుక్కుమంది.

★ అతకని బతుకులు ★

"చూడు నాయనా, మనందరికీ జీవితం మీద ఎప్పుడో ఒకప్పుడు విసుగు కలగటం సహజం; విసుగును విరక్తి కింద అపార్థం చేసుకుని తర్వాత బాధపడ్డావేమో?" అన్నారు స్వామి, కాసేపటికి. నేను మాట్లాడ్లేదు; దగ్గర్లోనే ఎండి రాలిపోయిన ఆకులవంక చూస్తున్నాను.

"నీ హృదయంలోని బాధ ఏమిటి, నాయనా?" అన్నారు స్వామి, నా వీపు నిమురుతూ. తల ఎత్తి ఆయన కళ్లల్లోకి చూశాను; మందహాసం తాండవిస్తున్నది ఆ నయనాల్లో. తాయివంక చూశాను; వెర్రిగా తండ్రి వంకే చూస్తున్నది.

"చెప్పు నాయనా" అన్నారు స్వామి.

"అదే నాకూ అర్థం గావటం లేదు. బహుశా మానవుడికి అవసరమైనదానికంటె నాదగ్గర ఎక్కువే ఉన్నదేమో! నా పరిస్థితుల్లో జీవితం విసిగించటానికి కారణం లేదు" అన్నాను, మెల్లిగా, క్రిందివేపు చూస్తూ.

స్వామి మాట్లాడ్లేదు.

"ఇంతవరకూ - తాత్కాలికంగా నన్ను ఉర్రూతలూగించినా, పట్టుమని పది రోజులు నాకానందదాయకంగా ఉన్న దొక్కటీ లేదు శాశ్వతంగా నా మనస్సుని సంతోషపెట్టే వస్తువుకోసం వెదుకుతున్నాను" అన్నాను, మెల్లిగా.

స్వామి యీ తడవ గూడ మాట్లాడ్లేదు.

"ఎందుకనో నా మనస్సు ప్రశాంతంగా ఉండలేక పోతున్నది. అది ఏమి కోరుకుంటున్నదో తెలీకుండా ఉన్నది" అన్నాను.

స్వామి మౌనంగా పైకి చూస్తున్నారు; తాయికళ్లు చెమ్మగిల్లినై.

"ఈ ఆశ్రమసౌందర్యం నన్ను ఆకర్షిస్తున్నది స్వామీ, మీ అనుజ్ఞ ఉంటే ఇక్కడే ఉండి, మీ అడుగుజాడల్లో తరిస్తాను" అన్నాను, అనుమతికోసం ఎదురు చూస్తూ.

స్వామి నా చెయ్యిపట్టుకుని, "కానీ, నాయనా! భగవంతుడు నీ కిందులోనే పరమావధి చూపిస్తే; అదట్లా గే కానీ," అన్నారు, వాత్సల్యంగా చూస్తూ. నా హృదయం ఆనందంతో గంతులేసింది. ఆశ్రమ ప్రాంతమంతా తళ తళ మెరిసిపోయింది. కృతజ్ఞతా పూర్వకంగా స్వామిపాదాలు కళ్ల కద్దుకున్నాను.

"చూడమ్మా - ఇకనుంచి యీయనను గూడా మనతో పాటే; జాగ్రత్తగా కనిపెట్టి ఉండమ్మా" అన్నారు స్వామి, తాయి నుద్దేశించి తాయి తలఊపి, నా వంక చూసింది. తారామండలంలోని తళుకుల్లోని కులుకు ఆ కన్నుల్లో మెరిసింది. ఆశ్రమ వాటిక ఆనందంతో కలకలారావం చేసింది.

దగ్గర్లోనే మెరుస్తున్న శిఖరంవంక చూస్తూ, "చూడు నాయనా - యీ జీవితల్లోని ఎన్ని అమూల్యక్షణాలు నిరుపయోగంగా వెళ్లిపోతయ్యో? చూడు - ఆ కొండ కొనలమీద ఎన్ని ప్రాంతాలు వేరే స్వర్గ ఎరుగకుండా దాటిపోతయ్యో?" అన్నారు స్వామి; నేనూ, తాయీ అటువేపే చూస్తున్నాం. ఉదయకాలపు సూర్యుని కాంతికి శిఖరం మెరిసిపోతున్నది.

"మనం నిర్మించుకున్న కవాటాలే మనని బాధిస్తాంటై నాయనా - ఎప్పుడన్నా మనుష్యులు చూడని నిర్జన ప్రాంతాల్లోని నైర్మల్యం అనుభవించి చూశావ్?" అన్నారు స్వామి. లేదని తలకాయ ఆడించాను వేలుపెట్టి చూపిస్తూ, "ఆ కొండ కొనమీద నిలబడి ఒక్కమాటు నీ చుట్టూ చూసుకో - అర్థంలేని నీ మనస్సులోని వ్యధల్ని యీ ప్రకృతి ఎట్లా వెక్కిరిస్తుందో గమనించుకో" అన్నారు.

తలకాయ వంచుకున్నాను; కళ్లల్లోని నీళ్లల్లో హృదయంలోని మలినాలు ప్రతిబింబిస్తున్నై.

"మన జీవితాల్లోని వ్యధలకు అచ్చం ఆశమాత్రమే కారణం గాదు నాయనా - నిష్కల్మష జీవితాల్ని గూడ కలచివేసేవి మనం ఊహించుకుంటున్న ఆశయాలు గూడా కావొచ్చు. గాలికి కొట్టుకొచ్చిన మనం, రాయిలా నిలబడి ప్రపంచంలో ఏదో సాధించాలనుకోవటం వెర్రిగాదూ?" అన్నారు స్వామి.

"కాని - శుష్క జీవితాలు గడపటం గణించదగ్గ విశేషం కాదుగా?" అన్నాను.

స్వామి చిరునవ్వు నవ్వి, "అది నీ వెర్రి. ఈ ప్రపంచంలో ఘన విశేషాలు సాధించటానికెవరూ పుట్టలేదు. కాని అనుకోకుండా వచ్చిన మన. కర్మఫలితాల ఘనతకు మనం ఉర్రూతలూగిపోతాం; ఎవడు గొప్పవాడైనా వాడి గొప్పదనం అందులో ఏమీ లేదు" అన్నారు. నేను మాట్లాడ్లేదు.

"ముందు ముందు రాబోయే ప్రమాదాల్ని గురించి ముందుగానే భయపడి వికలమై పోవటం పిచ్చితనం నాయనా! లోకంలోని వ్యామోహాల్లో చిక్కుకుని చివరికి విలపించటమే ఇంతకంటె మేలు. చూడు, ఆ కొండరాళ్లు ప్రకృతిలోని ఎన్ని మార్పుల్ని ధిక్కరించి నిబ్బరంగా నిలబడ్డయ్యో? జడత్వంలోని చైతన్యం అదే" అన్నారు స్వామి, సాలోచనగా. నాకు పిచ్చెత్తినట్లైపోయింది. సూర్యుడు చెట్లచాటున మెరుస్తున్నాడు.

స్వామి మళ్ళీ కళ్లు మూసుకున్నారు; తాయి మెల్లిగా అక్కణ్నుంచి వెళ్ళిపోయింది. బరువెక్కిన హృదయంతో, స్వామి చూపించిన శిఖరం వంకే చూస్తూ, కూర్చుండి పోయినాను.

5

సుమారు మూడు గంటలైంది; సూర్యుడప్పుడే కొండ చాటు చేరాడు. సన్నని చలిగాలి ఆరంభమైంది. స్వామీజీ దగ్గర సెలవు తీసుకుని బైలుదేరాను, సన్నని కాలిబాటవంటే. తన నిబ్బరానికి మురిసిపోతూ, ప్రపంచాన్నంతా చిన్నచూపు చూస్తున్నది ఆ పర్వతం. అక్కడక్కడ సన్నని గులకరాళ్లమీద కాళ్లు వేసినప్పుడల్లా జారుతున్నది. స్తంభీభూతమైన ఆ నిర్మల వాతావరణంలో జీవం తొణికిసలాడుతున్నది. నల్లని కొండరాళ్లమీద గంతులేస్తున్న సూర్యకిరణాల వేపు చూసి ప్రపంచం మరిచిపోయినాను.

కాలిబాట చిన్న ఎత్తైన గుట్ట పక్కగుండా మెలిక తిరిగింది. మలుపులోనే తాయి నిలబడి పొద్దున స్వామీజీ చూపించిన శిఖరంకేసి చూస్తున్నది. ఆ ముగ్ధమోహన మూర్తిని చూడగానే నాహృదయం ఎందుకో గంతులేసింది. నా కాలి సవ్వడి విని తాయి నా వేపుచూసి, మళ్ళీ అటు తిరిగి, ఆవేపే చూడటం మొదలుపెట్టింది. మెల్లిగా వెళ్ళి వెనకనే నిలబడి, నేను గూడా, వెక్కిరిస్తున్న కొండ కొనకేసి చూడటం మొదలుపెట్టాను, ఆశగా.

"మీరుగూడ అక్కడికే బైలుదేరారా?" అన్నది మెల్లిగా; ఆ కంఠంలో ఆశ, ఆవేదన ఒణుకుతున్నై. నేను "ఆఁ" అన్నాను. తాయి మాట్లాడ్లేదు.

"నీవు ఆచోటికి చాలా మాట్లు వెళ్ళి ఉండాలి" అన్నాను సంశయిస్తో.

దిగులుగా నవ్వింది: "అసలు ఆ వేపు చూడను గూడా లేదు" అన్నది, ఇంకా దీక్షగా చూస్తూ. నేను మాట్లాడ్లేదు; ఎక్కడో పక్షులు పలుక్కుంటున్నై.

(55-వ పేజీ చూడండి)

ఆశ్లేష

ఊహ శ్రీ

"ఏమేవ్ - నిన్నే! ఓమారు ఇలా వస్తావా?" అని భార్యని పిలిచాడు బడిపంతులు శంకరం.

"ఏమండి? ఎందుకూ?" అని ప్రశ్నిస్తూనే వంట ఇంట్లోంచి దిగబడ్డది అతని ఇల్లాలు పార్వతమ్మ.

"అబ్బే! మరేంలేదు, ఓ తమలపాకులు రాసిస్తావని- స్కూలుకు టయిమవుతున్నాది. కాస్త తొందరగా-" అన్నాడు శంకరం.

"మీకు తొందర లేకపోవడ మెప్పుడు?" అని భర్తని దెప్పింది తమలపాకులకి సున్నం రాస్తూ.

"ఈ కొత్త హెడ్మాష్టరు అర నిముషం ఆలస్యమయినా 'ఏం శంకరంగారు కొంచెం లేటయినట్టుంది' అని కోర్చెను మార్కులా పెడతాడు మొహం." అని ఆ తప్పు తనదికాదన్నట్టు హెడ్మాష్టరుమీద పడేశాడు.

"దాని మాటకేంగాని, ఎప్పుడూ మీ బడి గొడవేనా, ఇంటిగొడవ ఏమేనా వుందా?"

"నిన్నగాక మొన్నేగా ఉప్పుతో ముప్పయివస్తువులు కొని పడేసింది! అప్పుడే ఏం కావలసివచ్చింది?"

"అబ్బే! ఆ విషయంకాదండీ."

"మరే విషయం?"

"భారతి పెద్దమనిషై రెండేళ్లుదాటింది. ఆ వూసే అక్కర్లేనట్టుగా తిరుగుతారు మీరు. ఇంట్లో ఎదిగినపిల్ల పెళ్ళికాకుండా వుంటే తల్లి కెలాగుంటుందో మీకేం తెలుసు?" అని తన బాధనీ బాధ్యతనీ వెళ్ళబోసింది.

"ఒకటో రకం మేనరికం వుండగా దాని పెళ్ళికింత బెంగెందుకే?"

"ఎంత మేనరికం అయినా ఎన్నాళ్లిలా ఎదిగిన పిల్లని ఇంట్లో పెట్టుకూర్చుంటాం? అదిగో-ఇదిగో అంటే లాభంలేదు. నా మాట విని మీ బావకి ఓ వుత్తరంముక్క వ్రాయండి. ఈ జ్యేష్ఠమాసంలోనే పెళ్ళయేటట్టు ప్రయత్నించండి." అంది తమలపాకు లందిస్తూ.

"మాటంటే అనేశావు కాని డబ్బో? పెళ్ళిచేసి చూడు, ఇల్లు కట్టి చూడు అన్నారు. ఏదో కాలూ చెయ్యీ కూడదీసుకున్నాక చెయ్యొచ్చులెద్దూ!" అని ఆర్థిక సమస్యని అడ్డుపెట్టాడు.

"అలాగంటే ఎలాగ? ఇంటిమీద వెయ్యో పదిహేను వందలో అప్పో సప్పో చేసయినా..."

"బాగుంది బాగుంది! ఒంటిమీద బంగారం అమ్మి ఇల్లు కట్టాం. ఇంటిమీద అప్పుచేసి పెళ్ళి చెయ్యడమా?"

"మరో అప్పుడుమాత్రం మరోలా ఎలా వస్తుంది? ఎప్పుడేనా అప్పుచెయ్యక తప్పదుగా?"

"అదీ నిజమేలే! అదృష్టమున్నా కలిసిరానిది ఈ అయ్యవారి నౌకరీ" అని తన వుద్యోగాన్ని నిందించుకున్నాడు.

"అమ్మాయికి పదహారో ఏడు వచ్చేసింది. ఇంకా పెళ్లి చెయ్యరుటండీ? ఇప్పటికే సిగ్గు సిగ్గు. నాకు తొమ్మిదో ఏటనయింది. మా అక్కయ్యకైతే ఆరో ఏటనే పెళ్లి చేశారు. అలాంటిది ఎంత నాగరికతయినా పదహారేళ్ళకైనా పెళ్ళి చెయ్యొద్దా?" అని బుగ్గమీద వేలేసుకుంది.

"సరేలే, ఆ సొదంతా ఇప్పుడెందుకు? టయిమయిపోతున్నాది వెళ్ళొస్తా తలుపు వేసుకో" అని వెళ్ళిపోయేడు.

"ఉత్తరం మాట మరచిపోకండి" అని హెచ్చరించింది పార్వతమ్మ తలుపు వేస్తూ.

"ఆ—ఆ" అంటూనే స్కూలు మార్గం పట్టాడు శంకరం. ఇన్నాళ్ళు ఈ విషయమే జ్ఞాపకం లేదు శంకరానికి. కూతురు పెళ్లి సంగతి తల్చుకున్నప్పటినుంచీ ఏమీ పాలుపోలేదు. మేనరికం అంటే వుంది గాని కట్నానికి, పెళ్ళిఖర్చులకి డబ్బో? మేనల్లుడు బియ్యే చదువుతున్నాడు. ఎంత మేనరికం అయినా కనీసం కట్నం వెయ్యి నూటపదహార్లైనా ఇవ్వకపోతే బాగుండదు, ఇహ తతిమా లాంఛనాలు జరపాలి, పెళ్ళి ఖర్చులు పెట్టుకోవాలి. వీటన్నిటికీ ఎలా లేదన్నా కనీసం రెండువేలన్నా వుంటేకాని పెళ్లయిందనిపించుకోవడం కష్టం. రెండువేలు కావాలని తల్చుకునేసరికి గుండెల్లో రాయిపడింది. అతనికి రోజూ బడికి వెళ్ళేటప్పుడుండే ఉత్సాహం ఇవాళ లేదు. అతని దృష్టంతా కూతురు పెళ్లివేపు మళ్లింది. దానిగురించే తర్జనభర్జన చేసుకుంటూ స్కూలుకు చేరుకున్నాడు.

* * *

"ఏమండీ! ఇవాళేనా వుత్తరం వచ్చిందా?" అంది పార్వతమ్మ ఆత్రుతగా భర్త ఇంటికి వచ్చీ రావడంతోనే.

"ఆ వచ్చింది" అన్నాడు నీరసంగా.

"ఏం వ్రాశారు? జేష్ఠమాసంలో చెయ్యడానికి ఒప్పుకున్నారా?"

"అమ్మాయి నక్షత్రం ఆశ్లేషట. ఆశ్లేష నక్షత్రానికి అత్తగారి గండముందిట. అంచేత మా చెల్లి భయపడుతున్నాదిట. మరో సంబంధం ఏదేనా ప్రయత్నం చేసుకోమన్నారు."

"ఇదేమిటండీ ఈ సోద్యం? మధ్యని మంత్రసాని గండం అన్నట్టుంది. తల్లి గండం పిల్లగండం వుంటుందిగాని అత్తగారి గండమేమిటండి? చిత్రం!"

"చిత్రమో? విచిత్రమో? ఆ గోడనున్న పంచాంగం ఇలా పట్రా చూద్దాం" పార్వతమ్మ పంచాంగం పట్టుకొచ్చింది. పంచాంగంచూచి "ఆశ్లేష నక్షత్రానికి ప్రథమపాదం సౌఖ్యం, ద్వితీయపాదం ధనహాని, తృతీయపాదం మాతృగండం, చతుర్థపాదం పితృగండం" అని చదివాడు.

"మనమ్మాయిది ప్రథమపాదమని వాళ్లకు తెలుసే?"

భారతి మంచినీళ్లు తెచ్చి బావదగ్గరపెట్టింది......తలెత్తిచూసింది. →



ఆశ్లేష

"ఏ పాదమేనా అత్తగారివూసు ఎత్తండే!"

"ఇదంతా మీ చెల్లెలిగారి చదరంగపు ఎత్తు. వంకలేనమ్మ డొంకపట్టుకు ఏడ్చిందని. ఏదో ఓ వంక పెట్టి మేనరికాన్ని త్రోసివేసి ఏదేనా పెద్దసంబంధం చేసుకుని ఎక్కువ కట్నం గుంజాకుందామని దురాశపుట్టింది." అని నిష్ఠురాలాడింది.

"అన్నకూతుర్ని చేసుకోవాలని దానికి మాత్రం అభిమానం లేదులే? భారతిని చిన్నప్పటినుండి అదేకదూ 'మాకోడలు, మాకోడా'లు అని పిలిచేది" అని చెల్లెల్ని వెనకేసుకొచ్చేడు.

"ఆ - మాటలకేమి లెండి? "మాటలు తేటలు మాయింట, మాపటి భోజనం మీయింట' అనే రకం మనిషి మీ చెల్లి"

"ఆ-అదేం మాట. ఎవరో అనుమానం పెట్టేసి వుంటారు. ఈ విషయం శాస్త్రిగార్ని కనుక్కుని, దోషం లేదని మా చెల్లెకి చెప్తే అదే ఒప్పుకుంటుంది."

"అలా అయితే ఆ విషయం వెళ్ళి స్పష్టంగా తేల్చుకురండి. ఎందుకు మీకు నాకు ఈ నజ్జుగుజ్జులను మానాలు" అని భర్తని ప్రయాణం చేసింది.

"వెడతాలే తీరుబాటు చూసుకుని"

"తీరుబాటు చూసుకుని కాదు తీరుబాటు చేసుకుని వెళ్లాలి. మీతో అదిగో అంటే అరు నెలలు. రేపే వెళ్ళిరండి. సంబంధాన్ని ఒప్పుకున్నారా సరేసరి; లేకపోతే నాలుగూ దులిపేసి మరీరండి.

"అనగానే తాత పెళ్ళంటె వళమా! స్కూలుకి శెలవు పెట్టాలి. తిథివారం మంచీచెడ్డా చూచుకోవద్దూ! వెడతాలే మూడునాలుగురోజుల్లో." "రేపు విదియ గురువారం ప్రయాణానికి శేషయినరోజు. నామాటవిని వెళ్లి రండి. చెప్పినమాట కాస్త చెవిని పెట్టండి. పీకలమీదకు వచ్చిన తరువాత కూడా మీన మేషాలు లెక్క పెడితే ఎలాగు! అదేదో తేలేదాకా తోచడం లేదు" అని భర్తని తొందర పెట్టింది.

"సరేలే" అని ప్రయాణానికి ఒప్పుకున్నాడు శంకరంగారు.

*　　*　　*

ఈ వార్త విన్నదగ్గరనుండీ భారతి పైకి మామూలుగా తిరుగుతున్నదే కాని మనసులోమాత్రం టిక్కట్టులేని ప్రయాణికునిలా గాబరా పడుతున్నది. దానికి కారణంలేక పోలేదు. క్రిందటి పర్యాయం శలవులకు నరసింహం మేనమామ గారింటికి వచ్చాడు. వచ్చినవాడు వచ్చినట్టుండకుండా వీలుచిక్కినప్పుడల్లా ముక్కుచెక్కులో నొక్కేవాడు. భారతి ఏకాంతంగా కనపడితే చాలు ఊరుకునేవాడు కాదు. ఏదో చిలిపిపని చేసేవాడు. ఓనాడు రాత్రి మేనమామ, భార్యాస్నేహితు లింటికి పెళ్ళికి వెళ్ళవలసి వచ్చింది. తెల్లవారుజామున రెండు గంటలకు లగ్నం. అంచేత పిల్లలందరూ పడుకున్నాక పన్నెండింటికి భారతికి పిల్లల్నప్పజెప్పి భార్యాభర్తా వెళ్ళారు. వాళ్లు ఎప్పుడు వెళ్లిపోతారా అని కనిపెట్టుకు చూస్తున్నాడు నరసింహం. కాని నిద్రపోయినట్టు నటించేడు. తల్లిదండ్రులు వెళ్లిపోగానే భారతి తలుపు వేసుకుని పడుకుంది. వాళ్లు వెళ్లి ఇంకా రెండు నిముషాలయిందో లేదో, నరసింహం లేచి భారతి

ఆవేళ ఆస్పత్రిలో సర్జనుగారికి చాలా ఆపరేషను కేసులు వచ్చాయి. ఆపరేషను లన్నీ అయిన తర్వాత ఆపరేషన్లు చేయించుకున్న మనుషుల్లో ఇద్దరు ఇలా మాట్లాడుకున్నారు:

"ఏం బాబూ ఎలా ఉంది?"

"ఎలా ఉండట మేమిటి? మళ్లీ లేచి తిరుగుతానని నమ్మకం లేదు."

"ఈ డాక్టరెవడో గాని మహా మతిమరుపు మనిషి. ఇవ్వాళ ఒకడికి ఆపరేషన్ చేసి కత్తెరలోపల పెట్టి కుట్టేశాడు. ఇంకోడికి కళ్ళజోడు, మరొకడికి చాకు లోపల పెట్టి కుట్టేశాడు. మళ్లీ కోసి అవన్నీ బైటికి తియ్యాల్సి వచ్చింది."

ఇంతలో హడావిడిగా సర్జనుగా రక్కడికొచ్చి "నా గొడుగు ఉండాలి. ఎక్కడ పెట్టానో ఎవరికన్నా తెలుసా?" అని అడిగారు.

మంచందగ్గర కెళ్లి "భారతీ భారతీ" అని తట్టిలేపాడు. భారతి త్రుళ్ళిపడి లేచి చూసి "ఏం బావా? ఏం?" అని ఆతృతగా భయంతో సిగ్గుబరువుతో అడిగింది. లేచి నిలబడి పైట సర్దుకుంది.

నరసింహం ఓ నవ్వు నవ్వి మంచంమీద కూర్చుంటూ "అబ్బే ఏం లేదు కొంచం మంచినీళ్లు ఇస్తావని" అన్నాడు. భారతి బరువుగా నడుస్తూవెళ్లి వంట ఇంట్లోనించి మంచినీళ్ళు తెచ్చి బావదగ్గర పెట్టింది. నీళ్ళగ్లాసు నేలమీద పెడుతున్న సమయంలో వేలితో ఆమె బుగ్గ తాటించాడు. భారతి తలెత్తిచూసింది. సున్నితంగా ఆమె గడ్డాన్ని పట్టుకుని ముఖంలోకి చూశాడు నరసింహం.

"ఏమిటి బావా అది? ఉండు" అంది సిగ్గుతో. దూరంగా తొలగి నిలబడింది భారతి.

నరసింహం లేచి ఆమెదగ్గరకు వెళ్ళి నిలబడ్డాడు. మెల్లిగా, మృదువుగా అన్నాడు. "ఏం? సిగ్గెందుకు? నేను పరాయివాడినా?"

భారతి ధైర్యం చిక్కబట్టుకుని మృదువుగానే జవాబిచ్చింది. "పరాయివాడివి కాకపోయినా—పెళ్లి కాలేదుగా" అంది.

"మన సంబంధం అందరూ అనుకుంటున్నదేగా? ఇవాళ కాకపోతే రేపేనా అవుతుంది" అని ఆమె చెంప నిమిరాడు.

ఆ స్పర్శకు ఆమె ఒళ్ళు పరవశమయింది. అయినా ఈ ఏకాంతం తప్పేమోనని బాధపడసాగింది. ఆమె అలా బావ ముఖం చూస్తూ కొంతసే పుండిపోయింది. తరవాత అడుగులో అడుగు లేసుకుంటూ దూరంగా వెళ్ళి నిలబడింది.

"ఏం భారతీ! నేనంటే నీకిష్టంలేదా?" అన్నాడు నరసింహం.

భారతికి ఏం సమాధానం చెప్పాలో తోచలేదు.

"నిజం చెప్పు భారతీ" అన్నాడు బ్రతిమాలుతున్నట్లు నరసింహం. "నేనంటే నీ కిష్టమేకదూ?"

సిగ్గుబరువుతో ఆమె తలెత్తి చూసింది. ఇష్టమేనన్నట్లు మెల్లిగా తలూపింది.

"అయితే ఇంకేం!" అంటూ నరసింహం ఆమెను సమీపించాడు. మెల్లిగా ఆమె చెయ్యిపట్టుకుని మంచంపైన కూర్చోపెట్టాడు.

"కాని మన పెళ్లికి మీవాళ్లు ఒప్పుకుంటారా?" అంది భారతి సన్నగా.

"ఎన్ని అవాంతరాలు వచ్చినా నిన్ను తప్ప మరొకర్ని పెళ్ళాడను."

"నమ్మకమేమిటి?" అని మరో అడ్డు ప్రశ్న వేసింది అప్రయత్నంగానే.

"నిశ్చయంగా చెపుతున్నాను భారతీ! నిన్ను మనసారా ప్రేమించాను. దైవసాక్షిగా నిన్నుతప్ప మరొకర్ని పెళ్ళాడను" అని చేతిలో చెయ్యివేసి ప్రమాణం చేశాడు నరసింహం.

ఈ మాటలు వినగానే భారతికి సిగ్గు ఎక్కడికిపోయిందో తెలియదు. చనువుగా చాలసేపు అతనితో మాట్లాడింది. ఇద్దరూ నిద్ర మరిచిపోయి ప్రీతి ప్రసంగాలలో మునిగిపోయారు. ప్రసంగ విషయాలు అక్షయంగా పుట్టుకువచ్చాయి. ఆ రాత్రిఅంతా ఇద్దరూ పరస్పర సన్నిధానంలో ప్రపంచాన్నే మరిచిపోయి స్వర్గంలో విహరించారు.

ఈ సంఘటనే ఆమె నిప్పుడు వేధించి బాధించుతున్నది. ఆనాటి స్వర్గమే ఆమె నిప్పుడు సందేహ నరకంలో పడేసింది. అయినా బావచేసిన ప్రమాణాలు జ్ఞాపకం వచ్చి, బావ పట్టుబట్టి ఎలాగైనా తనను పెళ్లిచేసుకుంటాడు అని తనకు తానే ధైర్యం చెప్పుకుంది.

* * *

"ఏమండీ ఏమయింది? ఒప్పుకున్నారా?" అంది ఆత్రుతగా పార్వతమ్మ వూరు వెళ్ళివచ్చిన భర్త ఇంకా రెండు కాళ్లు గడపలో పెట్టకముందే.

"అంత అదృష్టానికి మనం నోచుకోలేదు" అన్నాడు వెఱ్ఱివాడిలా మొహం పెట్టి.

"ఆ - నక్షత్ర దోషంలేదని చెప్పినా ఒప్పుకోలేదా?"

"చెప్పవలసినవన్నీ చెప్పాను. 'ఆ నక్షత్రానికి దోషమని తెలిసికూడా ఎలా చేసుకోమంటా వన్నయ్యా? ఈ విషయంలో మాత్రం మొహమాట పెట్టవద్దు' అంది."

"కుర్రా డేమన్నాడు?"

"వాడుమాత్రం ఏమంటాడే? బుద్ధిమంతుడు. 'వాళ్ళంతా ఇష్టపడనప్పుడు నేను మాత్రం ఏం చేస్తాను మామయ్యా?' అన్నాడు."

"అయితే మేనరికం ఆశమరి లేదన్న మాటకి చూశారా మీవాళ్ళుదగా చేశారు?"

"వాళ్ల తప్పేముందే? అమ్మాయి నక్షత్రం ఆశ్లేష కాకపోతే ఒప్పుకునేవారేమో?" అన్నాడు.

ఇదంతా ప్రక్కగదిలో నించి వింటున్న భారతికి శరీరం బరువెక్కిపోయింది. ఎదురుగా ఆశ్లేషనక్షత్రం రాక్షసిలావచ్చి తనపీక నులిమి వేస్తున్నట్లనిపించింది. కళ్లు చీకట్లు క్రమ్మాయి. కాళ్ళక్రింద నేలకదలిపోయినట్లయింది. తల తిరిగి నిలబడ్డ పాటున పడిపోయింది. ★

మంచి సలహా

(1) అవతారం:
(2) రామారావు: (గవర్నరుపేట నివాసి. పరధ్యానంగా గవర్నరుపేట రోడ్డు వెంబడి నడుస్తూ వుండగా ప్రక్కనుంచి ఒక సైకిల్ దూసుకుపోతుంది. గాభరాగా ప్రక్కకి తప్పుకోనపోతే పోరన్ మోత వినపడ్తుంది. మరల ఇటు తప్పుకొని ఒక మనిషిని ఢీకొంటాడు.)

రామా: క్షమించాలి ఏదో పరధ్యానంగా.

వ్యక్తి: ఫర్వాలేదులెండి "ఎవరి ప్రాణం వారికి తీపి," అయాచకంగా జరిగినదానికి క్షమాపణ దేనికి, ఐనా చూచారూ యీ బండ్లవాళ్లకి మరీ పట్టపగ్గాలు లేకుండా వుంటే.

రామా: కాదులెండి నేనే ఏదో పరధ్యానంగా నడుస్తున్నాను.

వ్యక్తి: నేను అప్పుడే గ్రహించాను లెండి. ఐనా "బ్రతికివుంటే బలుసాకుతిని బ్రతకొచ్చు," కొంచెం జాగ్రత్త వుండొద్దటండీ......తమదేవూరు?

రామా: ఈ ఊరే.

వ్యక్తి: ఓహో బ్రాడీపేటాండి.

రామా: కాదు గవర్నరుపేటండి.

వ్యక్తి: అలాగా, తమకేమైనా

రామా: బ్యాంకిలో గుమాస్తానిలెండి.

వ్యక్తి: ఇంకేం "ఉద్యోగం పురుష లక్షణం"...మరి ఆఫీసు వ్యవహారాలతో నే అంత చికాకు.

రామా: అబ్బే అలాంటి దేమీలేదు, మాయింటిలో మా అమ్మ

వ్యక్తి: ఓహో అర్థమైందిలేండి, అత్తా కోడండ్రకు పడటంలేదు గాబోలు. "తల్లి కడుపు చూస్తుంది, పెళ్ళాము జేబు చూస్తుంది."

రామా: (విసుగుతో) అబ్బే అలాంటి దేమీ లేదండి, నా భార్య చాలా యోగ్యురాలు.

శ్రీ ప్రత్తిపాటి
బాలనాగేశ్వరరావు

వ్యక్తి: ఐతే మీ తల్లి జేనంటారు తప్పా, ఉంటారులెండి అలాంటివాళ్లుకూడ,

రామా: (చురచురా చూస్తూ) అబ్బే నేను చెప్పేది వినిపించుకోరేం! మా యింటిలో అలాంటి వేమీ లేవు. మా అమ్మ అక్కయ్య పెద్ద మనుమడు మా యింటికి వచ్చి తిష్టవేసి నెలరోజులైంది. వాడు యింతవరకూ సస్సేమిరా కదలడు. యీ రోజుల్లో వాడినిగూడా మనము ఎక్కడ మేపగలం చూడండి.

వ్యక్తి: అదా సంగతి "తినమరిగిన కోడి యిల్లెక్కి కూసిందుట" ఏదోవిధంగా ఒదిలించుకోకపోయ్యారు.

రామా: శతవిధాలా చూచానండి. వాడు బజారు లన్నీ తిరిగి భోజనం వేళకు యింటికి చేరుతాడు. మేము పలకరించకపోయినా నేరుగా వంట గదిలోకి వెళ్లి వాడే వడ్డించుకుతింటాడు. యీ రకంగా వుంటే ఎలా వదిలించుకోటం.

వ్యక్తి: "కాలు పట్టుకులాగితే చూరు పట్టుకు వేలాడే రకమన్న మాట." సరే నే నేదైనా ఉపాయంచెప్తానుండండి.

రామా: చెప్తిరా మీ మేలు ఎన్నటికీ మరువను. కొంచెము ఆలోచించి చూడండి. ఇంతకీ అడగటం మర్చాను తమపేరు.

వ్యక్తి: నాపేరు అవతారంలెండి. కొత్తపేట నివాసం, చూచారూ అలా స్టేషనుకు పోదామా?

రామా: పదండి నాకూ ఏమీ పనిలేదు.

అవ: అసలు చుట్టాల్లోకూడ చాలా రకాలుంటాయి. ఒకరు "చుట్టమైవచ్చి దెయ్యమై పీక్కుతినే రకం" వీరంతా. ఇంకో రకముంది... మీరు వింటున్నారా?

రామా: వింటున్నాను లేండి చెప్పండి.

అవ: గొంతెండి పోతోంది, అలా వెళ్ళి ఓ కలరు త్రాగి వద్దాము పదండి.

రా: అ ఎందుకండి (బయలుదేరుతాడు)

అ: (త్రాగుతూ) ఇంకోరకమని చెప్తినే వారున్నారు చూచారూ "తిన్న యింటి వాసాలు లెక్క పెట్టేరకం."

రా: (డింకు త్రాగి డబ్బు తీస్తాడు)

అ: అబ్బే మీ రివ్వకండి నేను యిస్తాలెండి.

రామా: పరవాలేదు లెండి రండి.

అవ: (నడుస్తూ) చూచారూ "అప్పుచేస్తే ముప్పు తప్పదు." నేను చచ్చినా అప్పు చేయనండి. స్టేషనువద్ద చిల్లర మార్చిస్తాను.

రామా: ఫర్వాలేదులెండి. ఇదో అప్పు క్రింద లెఖ్ఖా యింతకీ తమరి సలహా.

అవ: ఓ అదే ఆలోచిస్తున్నా వదండి. టైము ఎంతయివుంటుందంటారు?

రామా: (వాచీ చూస్తూ) ఐదు అయిందండి.

అవ: అరే మీచేతినవాచీ ఉన్నదా. నేను చూడలేదు సుమండీ. క్రొత్తవాచీలాగావుందే. ఎంతకు కొన్నారేమిటి.

రామా: నూట యిరవైకి కొన్నాలేండి. అంతా తెప్పించి ఓనాల్గు నెలలైంది.

అవ: ఓహో ఈరోజుల్లో డబ్బు లెఖ్ఖే కాని, సరైన సరుకుదొరుకుతుందండీ. ఏదీ ఒకమారు చూచి యిస్తాను.

రామా: (వాచీ తీసి యిస్తూ) అల్ ప్రూఫ్ వాచీ లేండి, ఫేవర్ లూబా.

అవ: (వాచీ తీసుకొని చూస్తూ) చాలా ముచ్చటగా ఉంది (చేతికి పెట్టుకొని) నా చేతికి బాగావుందే. "బులుపుతీరితేగాని వలపుతీరదు." నేనూ ఓవాచి యిలాంటిదే కొంటానండి.

రామా: అబ్బే ఇక్కడ కొనకండి. బొంబే నుండి తెప్పించండి. లేకపోతే ఇక్కడ సామాన్లు మారుస్తారు.

అవ : అవునండోయ్! అమోఘమైన సలహా చెప్పారు. అలాగే చేద్దాం. మీ వాడిని ఏంచేస్తారంటే.

రామ : ఆ... చెప్పండి చెప్పండి.

అవ : (తనలో తనే ఆలోచించుకొని పెదవి విరిచి) అలా లాభంలేదు లెండి. వేరేసలహా చెప్తా (స్టేషన్‌వంక చూచి) అరే బండివచ్చిందే త్వరగా నడవండి.

రామా : బండివస్తే మటుకేం లెండి.

(అవతారం బుకింగుఆఫీసు లోకి వెళ్ళి టిక్కెట్టుకొంటాడు)

రామా : టిక్కెట్టు కొంటున్నారా ?

అవ : చూశారూ! పనిలేని మంగలి పిల్లి తల గొరిగాడట!! ఏదో తెనాలి వెళ్దామని.

రామా : (కోపంతో) ఐతే మీకు తోడుగా రైలువద్దకు నన్ను పిల్చుకొచ్చారన్న మాట.

అవ : అంతమాట నేనన్నానుటండి. ఏదో మీ సర్దా. నా కాలక్షేపం. యింతకీ మీకు సలహావద్దా ఏమిటి. మీకు ప్లాటుఫారం టిక్కెట్టు కొన్నాను. లోపలికి వెళ్తాము పదండి, చెప్తాను.

రామా : ఆ వెధవ సలహా కొఱకే గా యింత దూరమొచ్చింది. సరే పదండి.

అవతారం (బండి ఎక్కి కూర్చొని) చూశారూ! మీ వాడినికూడా యిలాగే బండి ఎక్కించి వాళ్ళ ఊరు పంపండి. ఆ దెబ్బతో తిక్క కుదుర్తుంది.

రామా : (విసుగుతో) అవి అన్నీ అయినాయి లెండి. మళ్ళీ మా డోనాడు తయారైనాడు వెధవ.

రామా : అయితే వస్తా (వెళ్తూంటాడు)

(బెల్ కొట్టిన చప్పుడు)

అవ : ఏమండోయ్! రామారావు గారూ! మాట.

రామ : (వెనక్కి తిరిగివచ్చి) మళ్లీ ఏమిటి స్వామీ.

అవ : మీకలరు డబ్బు యివ్వద్దటండీ 'పరుల సొమ్ము పాపిష్టి సొమ్ము" కాదుటండి.

(బండి నిదానంగా బయలుదేరుతుంది)

రామా : ఆ వద్దులెండి. (తీసుకొని) మరి నే వెళ్ళిరానా.


అవ : ఆహా మంచిది. (రామారావు వెళ్తుండగా) ఏమండోయ్! మీవాచీ.

రామారావు (పరుగెత్తుకుంటూ వచ్చి) అవునండోయ్ నా వాచీ యిటు ఇవ్వండి.

అవ : పర్వా లేదులెండి, నే తర్వాత పంపుతాగా. యిప్పుడు బండి జోరుగా పోతుందా. మీరు బండి వెమ్మటే వస్తే ఏమైనా ప్రమాదం జరిగితే నా మెడకు వస్తుంది. మీ అడ్రసు ఆంధ్రబ్యాంకికి గవర్నరు పేటకదూ ?

(లోపల కూర్చుంటాడు. బండి పోతుంది)

రామా : (బండివెళ్ళినవైపే చూచి) ఛీ వెధవా!



"నా చేతికి బాగావుందే! బులుపుతీరితేగాని వలపుతీరదు."



విజ్ఞానవీధులు

"డాక్టర్"



58. ఉరుము లేమిటి?

అని గుంటూరునుంచి గడియారము సత్యనారాయణగారు అడుగుతున్నారు. మోటారు బ్యాటరీలో ఒక స్క్రూకి ఒక తీగకొసని బిగించి, ఆ తీగ రెండో కొసని రెండో స్క్రూకి రాస్తే చిన్న చిన్న మెరుపులూ కరకర మనే చప్పుడూ కలుగుతాయి. ట్రాంబండి నడుస్తున్నప్పుడు బండికి పైన వుండే కడ్డీయొక్క కొసనివున్న చక్రము తీగకి కొంచెం ఎడమైనప్పుడు చరక్ మని మెరుపూ చప్పుడూ కలుగుతాయి ఇవి రెండూ విద్యుత్ చెణుకులు ఆకాశంలోని మెరుపులుకూడా మేఘాన్నుంచి మేఘానికి గంతే విద్యుత్ చెణుకులే. భారీగావున్న మేఘాలమధ్య గెంతుతాయి గనుక యీ మెరుపులుకూడా భారీగానే వుంటాయి. ఇవి ఒక్కొక్కప్పుడు మైలూ రెండు మైళ్లూ కూడా వుంటాయి, పొడవు. అందువల్ల వీటి వెలుగుకి భూమిమీద చాలా మేర చక్కగా కనబడుతుంది. మేఘాల నించి భూమిమీదకి గంతే మెరుపే పిడుగు.

అయితే యీ మెరుపులవల్ల ఉరుము లెల్లా ఏర్పడతాయీ అన్నదే ప్రశ్న. ఒక వుదాహరణ పరిశీలిస్తే యీ సంగతి విశదమవుతుంది. ఒక టపాకాయ పేలిందనుకోండి. అప్పుడు కాటాకు వుండలో బిగించిన మందు అంతా ఒక్కమారు అంటుకుని వాయువై పోయి వుండని చీల్చుకుని బయట పడుతుంది. ఇలా పడడంలో టపాకాయలోని వాయువు బయట వున్న గాలిని—సుత్తి దాగలిని కొట్టినట్టు కొడుతుంది. ఈ ఘాత గాలిలో ఒక పొరనుంచి మరియొక పొరకి అందుతూ ప్రయాణించి చెవికి చేరుతుంది. మెరుపు మెరవడంవల్ల ఆ మెరుపుచుట్టూ పొడూగునీ వున్న గాలి మెరుపు వేడికి గభీమని వ్యాకోచిస్తుంది హటాత్తుగా జరిగిన యీ పెరుగుదల చుట్టూవున్న గాలికి పైనచెప్పిన విధంగానే దెబ్బ కొడుతుంది ఈ ఘాత గాలిలో పొరనుంచి పొరకి అందుతూ సెకనుకి 1100 అడుగుల చొప్పున ప్రయాణించి మన చెవికి చేరుతుంది ఇదే వురుము. మెరుపుయొక్క వేగము సెకనుకి 186000 మైళ్లు. కనుక మెరుపు ముందుగా కనబడి తరువాతే వురుము వినబడుతుంది. అయితే చరక్ మని ఒకే శబ్దం కాకుండా 'డర్రడరడర' మని వురుమూతుం దేమీ అని మనం ఆలోచించాలి.

మేఘానికీ మేఘానికీ పడుమ మెరిసినప్పుడు ఆ మెరుపు పొడూగుతా వెలుతురూ శబ్దమూ బయలుదేరతాయి. వెలుతురుయొక్క వేగం చాలా ఎక్కువ గనుక మెరుపు పొడూగునీ బయలుదేరిన వెలుతురు మన కంటికి ఒకసారే అందినట్లు కనబడుతుంది. శబ్దంయొక్క వేగం అంత కంటె చాలా తక్కువ. కనక మెరుపు పొడూగునీ బయలుదేరిన శబ్దం ఒక్కసారి గాకుండా భరబరబర మని కొంతసేపు దాకా వినబడుతూనే వుంటుంది. ఈ శబ్దం యితర మేఘాల్ని గాని భూమిమీది దూరపు కొండల్ని గాని తన్ని తిరిగివచ్చి మనకి వినబడితే యీ "బరబర" మరికొంతసేపు సాగుతుంది. ఉరుములు వురమడమంటే యిదే.

—రావు.

59. ఉల్లి చేసే మేలు తల్లి చెయ్యలేదూ?

ఉల్లిని (నీరుల్లీ, వెల్లుల్లీ అనే భేదా లేకుండా రెండింటినీ) తామసగుణవర్ధకాహారమనీ, అభక్షణీయమనీ మన పెద్దలు నిషేధించారు. దీన్ని ఆహారపదార్థంగా నిషేధించడంలో పూర్వాచారమూ, స్మృత్యర్థమూ* కూడా ఒకదానికంటె ఒకటి బలీయమని అంగీకరించక తప్పదు. అయితే, ఉల్లి చేసే మేలు తల్లి చేసే మేల కంటె ఎక్కువ అని లోకంలో వ్యాపించి నిలిచివున్న సామెత ఎలా కలిగింది! దానిలో నిజం ఎంత? అత్యుక్తి ఎంత? అని పరిశీలిద్దాము.

అజీర్తిచే కలిగిన కడుపునొప్పివల్ల నిద్రపోని పసిపిల్లల్ని నిద్రపుచ్చేటందుకు తల్లి జోలపాట పాడగలదు. ఆ జోలపాట బిడ్డ కడుపునొప్పికి మందు మాత్రం కాబోదు. దైవవశాత్తూ బాలపాపచిన్నె వచ్చి స్మృతి తప్పి మరణోన్ముఖమైయున్న శిశువుకొరకు తల్లి నిస్సహాయురాలై మొత్తుకొనునే కాని, మరేమీ చేయలేదు. ఆటలో కాలికి ఎదురు గొప్పు తగిలించుకొని వచ్చిన బిడ్డని చూచి తల్లి కంట నీరొలికించవచ్చును. కాని, ఆ కన్నీరు బిడ్డగాయము చీముపట్టకుండ మాను టకు మందు కాలేదు. నరముల బలహీనతచే, గుండెనీరసముచే, కడుపులో నులిపురుగులచే, చెవిపోటుచే, జ్వరముచే పిల్లలు బాధపడునప్పుడు తల్లి వైద్యుని, మందునీ ఆశ్రయించవలసినదే కాని, మాతృప్రేమ ఉట్టిపడునట్లు పల్కిన ఉపచారవాక్యములచే ఆయా బాధల నివృత్తిచేయజాలదు.

ఇక, ఉల్లిసంగతి అలాకాదు. నీరుల్లీ, వెల్లుల్లీకూడా చాలా ఉపయోగకరమైనవని ఆయుర్వేదవైద్యుల అభిప్రాయము! వాటిలోనూ వెల్లుల్లిని గురించీ, దాని గుణాల్ని గురించీ వారు చాలా యెక్కువగా వివరించారు. అది జీర్ణశక్తిని వృద్ధిచేస్తుందనీ, దాన్ని ఉప్పుతో కలిపితింటే నరాల బలహీనతవల్ల కలిగే తలనొప్పి తగ్గిపోతుందనీ, నులి పురుగూ, లోజ్వరమూ మొదలైనవాటిని నిర్మూలించేటందుకిది అమోఘమైన మందనీ, దాన్ని నూనెతో వేయించి కట్టుకట్టినప్పుడు బెణుకువాపులూ, వాతపు నొప్పులూ తగ్గుతాయనీ వారు అనుభవం

---

* "లశునం గృంజనం చైవ
పలాండుం కవకానిచ
అభక్ష్యాణి ద్విజాతీనామ్
అమేధ్య ప్రభవాణిచ ॥"
—మనుస్మృతి 5 అధ్యా 91 శ్లో.

ర్లు కనుక్కున్నారు. వెల్లుల్లి ఉపయోగాలు ఇంతటితో పూర్తికాలేదు. వెల్లుల్లి పాయ వేసి కాచి చల్లార్చిన నూనె చుక్కలు చెవిపోటుకి మంచి మందు. ఊపిరితిత్తులను శోధించి వాటిలో చేరు కొన్న మలములను బహిష్కరించుట కిద్ది పెట్టినపేరు. అందుచే దీనిని శ్వాసకాస రోగోపశమనమునకై అనుపానముగానో మందుగానో ఆయుర్వేదవైద్యులు వాడుచున్నారు. ఉల్లిస్వరసము దగ్గు తెరలను తగ్గించునని రుజువైనది. విశేషించి ఉల్లిస్వరసము పాండురోగమునకు మందనీ, శ్లేష్మజ్వర నివారకమనీ కూడ పేరు గాంచినది. ఉల్లిని నూరి రొమ్ముపై పట్టు వేయుటవల్లనూ, దీని స్వరసపు చుక్కల నొకటి రెండింటిని ముక్కులలో పిండుటవల్లనూ బాల పాపరోగము ప్రాపైన శిశువుల నుద్ధరించుటకు కూడ వీలగును. చక్రదత్త మతాను సారముగా 32 తులముల వెల్లుల్లినీ, 4 శేర్ల రేటినీ, 4 శేర్ల పాలనూ కలిపి నీరిగురువరకూ మరగ కాచినపుడు లభించెడి క్షీరము చిన్న చిన్న మోతాదులలో హిస్టీరియా (అపస్మారము) రోగులకునూ, హృద్రోగులకునూ మంచి మందు. రెండు రకాల ఉల్లి పాయల్లోనూ ఉన్న పదార్థాల్ని రసాయనికులు శోధించారు. (*F. W. Semmler- Journal of the Chemical Society 1893 Abstracts I pp. 103-4*) ఈ రెండింటిలోనూ కూడా కించిద్భేదంతో కొన్ని అల్లైల్ బై సల్ఫైడులనే పదార్థాలు కలిసిఉన్నాయని తేలింది. ఉల్లికి సహజమైన వాసన వాటివల్లనే కలిగింది. ఉల్లిపాయల్లో వెయ్యింట సుమారొక పాలు వరకూ మాత్రమే ఆ అల్లైల్ బైసల్ఫైడు లున్న పరిమళతైలం ఉంది. అది కొంచెం పసుపుపచ్చగా ఉంటుంది. అది తేలిగ్గా ఆవిరిరూపంగా మారి గాలిలోకి వ్యాపించేస్తుంది. అది క్రిమిసంహారి.

మనకందరికీ తెలిసిన నీరుల్లీ, వెల్లుల్లీ మాత్రమే కాకుండా మరో ఉల్లి కూడా ఉంది. దాన్ని మనం అడవి తెల్లగడ్డలనీ, అరవలు నపలాండు (అడవి ఉల్లి) అనీ వ్యవహరిస్తున్నాము. అదికూడా చూపులికి ఉల్లిపాయలాగే ఉంటుంది. ఐతే ఆ రెండిటిలోనూ ఉన్న ముఖ్యమైన పదార్థాల రాసాయనిక స్వభావాల్లో మాత్రం ఏమీ సామ్యం లేదు.

నీరుల్లీ, వెల్లుల్లీల్లో అల్లైల్ బైసల్ఫైడులున్నాయని తెలుసుకున్నాము. ఇక అడవిఉల్లిలో వాటితో ఏమాత్రమూ పోలికలేని గ్లైకోసైడు జాతికిచెందిన పదార్థాలున్నాయి. అవే దానిలో ముఖ్యమైనవి. వాటిలో కొన్ని హృద్రోగానికి మంచి మందులు. అడవి ఉల్లిలోఉన్న గ్లైకోసైడుకూడా నేటి ఎల్లోపతీ వైద్యులు హృద్రోగ నివారణ కుపయోగించే మూడు ముఖ్యమైన మందుల్లో ఒకటి.

అడవిఉల్లిరసానికి రెట్టింపు పంచదార పాన కొన్ని కలిపి మదరాసు జనరల్ హాస్పిటల్ లో కొందరోగులకు సేవింపనిచ్చినప్పుడు మంచి గుణం కన్పించినదట! (*Indian Materia Medica pp. 818 A. M. Nadkarni*). ఈ ఉపయోగకరమైన మూలికని మన దేశంలో తూర్పుతీరంలోనూ, పశ్చిమ రాష్ట్రంలోనూ, ఛోటా నాగపూర్, బీహార్ లలోనూ పెంచవచ్చును. (*Urginea Indiaca pp. 2513-15 Indian Medicinal Plants. Kirtikan and Basu. vol IV*) ఐతే, దాని పెంపకాన్ని గురించి మనవా రెవరూ ఇప్పుడు శ్రద్ధవహించటం లేదు. ముమ్ముందు దాన్నిగురించి వారు శ్రద్ధవహిస్తారనీ, తన్మూలంగా అడవి ఉల్లి (*Urginea Scilla*) నుంచి తయారై మన దేశంలోకి ఇంకా దిగుమతి అవుతున్న మందుల దిగుమతి ప్రవాహం అరికట్టబడుతుందనీ ఆసిద్దాము.

ఉల్లి ఉపయోగంవల్ల ఎన్నో పిల్లల రోగాలని నివారింపవచ్చు. తల్లియొక్క అనురాగంవల్లా, ప్రేమపూరిత అనునయ వాక్యాలవల్లా రోగికి కలిగే ఉపశమనం కంటె, మూలికలవల్ల కలిగే రోగనివారణ ముఖ్యమని మీరంతా అంగీకరిస్తారు కదా! అందుచేతనే లోకంలో పుట్టి వ్యాపించిన 'తల్లిచేసే మేలుకంటె ఉల్లిచేసే మేలు (మూడురకాలు ఉమ్మడిగా కలిసి) ఎక్కువ.' అన్న సామెత తాత్విక దృష్టితో పరిశీలిస్తే నిజమనే అనాలి.

—హరి.

చిట్టిప్రశ్నల జవాబులు

—సూర్యుడూ, చంద్రుడూ, నక్షత్రాలలో, మన భూమిమీద వున్న జీవాల వంటివి ఉండలేవు; ఇలాంటి జీవాలువర్ధిల్ల గల ఉష్ణతా, ఇలాంటిజీవాల శరీరాల వంటి శరీరాలు ఏర్పడడానికి అవసరమైన (నత్రజనీ, ఉదజనీ, ఆమ్లజనీ, కర్బన,) ధాతు సమృద్ధీ ఆ ఖగోళాలలో లేవు. వేరే రకాల జీవము లున్నవనడానికి చక్కని సాక్ష్యము ఇంకా లభించలేదు. భూమి మీద వేడినీటి గుండాలలో బ్రతికగల ఎర్రని మొక్కలను రష్యన్ వైజ్ఞానికులు కనుక్కున్నారట. దీనిని బట్టి ఆలోచనని పొడిగిస్తే "ఖగోళాలలో వింత రకాల ప్రాణులుంటాయేమో" అన్నది తోసిపార వెయ్యవలసిన ఊహ కాదనిపిస్తుంది. ఉన్నాయని మాత్రము ఈనాడు నిశ్చయంగా చెప్పలేము.

—కాకి అరుపులు పిలుపులు కాకపోతే తక్కిన కాకులు అంత త్వరగా ఎందుకు చేరతాయి? మద్రాసులో తద్దినాల్లో కాకికి పెట్టే ముద్దని గోడమీద పెట్టి, పురోహితులు 'కా' 'కా' అని పిలుస్తారు కూడాను.

—ఆకాశమంటే వట్టి బయలే, వస్తువులకు మాత్రమే రంగు ఉంటుంది గాని వట్టి బయలుకి రంగేమిటి? రంగు లేకపోడమే నలుపు. భూమిని చుట్టివున్న గాలిని దాటిపోతే ఆకాశము నల్లగానే కనపడాలి. ఆకాశం నీలంగా ఎందుకు ఉంటుందో 30-4-52 నాటి వారపత్రికలో చదవండి.

—నక్షత్రాల కాంతిలో భేదాలుండడానికి కారణాలు రెండూ. ఒకటి వాటి ఉష్ణతా భేదము. రెండు వాటికీ మనకీగల దూరములో భేదము.

—ఘనపదార్థాలలోని అణువులు గుంజలకు కట్టిన పశువులలాగ అక్కడక్కడే కొంచెము కొంచెము కదులుతూంటాయి. వెచ్చబెట్టినప్పుడు అణువణువుకీ ఈ తిరుగుడు ఎక్కువౌతుంది. అంటే ఆ వస్తువు మొత్తమ్మీద ఆక్రమించే పరిమాణం ఎక్కువౌతుంది.

★

దసరా మహా



శివపార్వతి




మంగళ

దసరాపండుగకు కటక్‌లో జరిగిన ఊరేగింపులో ప్రదర్శించబడిన ప్రతిమ లివి. ఏటేటే ఈ మాదిరి ప్రతిమలను దసరాకు 5 రోజులు ఊరేగించి ఆఖరున కట్‌జోడి నదిలో విడిచిపెడతారు.

—ఛాయాచిత్రకారుడు: శ్రీ చంద్రరావు, కటక్.

త్సవం, కటక్





శివపార్వతి





ఖర్గపూర్‌లో దసరాకు జరిగిన రామలీలా మహోత్సవంలో తెలుగువారి హాస్య వేషాలు.

బొమ్మరిల్లు

పాప, మేఘాలు, అలలు

శ్రీరామమూర్తి



మేఘాలు: నేల నంటుకొని తిరిగే పాపా,
ఏల రావు మము కూడి యాడగను?
చల్లని గాలుల గిలిగింతలలో
గొల్లున నవ్వుచు కరగి పోవుదము.

పాప: నేలకు జానెడు కూడా లేనే
నే నెల్లా రాగల పైకి?

మేఘాలు: నేల చివరకు ఎటులో వచ్చి
కేలు చాపుము కొనిపోయెదము.

పాప: నాకొఱకై కడు వ్యాకులపడునా
తల్లిని విడచుట తరమే నాకు?
నాతల్లే చందమామగ
నాఇల్లే ఆకాశమ్ముగ
నేనే నల్లటి మేఘంలాగున
లీనమ్మయి ఆడుకొందును

అలలు: ఉదయాస్తములూ పవలూ రేయి
సదమలగానము చేయుచుందుము
బుల్లిపాప నీమధుర కంఠమును
మేళవింపగా రావా మాతో ?

పాప: నేనెల్లా మీతో కలియను
మునిగి మున్కలిడి లోనికి పోనె?

అలలు: తీరము చివరకు చేరుకొమ్మనీ
చిరుకన్నులను మూసికొమ్ము మా-
ఎదలో నిను పదిలమ్ముగ నదుముచు
రొద చేయుచును తిరోగమింతుము

పాప: నాకొఱకై కడు వ్యాకులపడునా
తల్లిని విడచుట తరమే నాకు ?
నాతల్లే తీరమ్ముగ
నేనే చిరుతరగనుగ
లీనమ్మయి తల్లొడిలో
గల గల గల గల శబ్దము చేయుచు
'గభిక్కు' మని నే పడిపోతాను.



మొగసాల నెక్కిన మగువ

శ్రీమతి ద్వివేదుల కమల

బయట పండు వెన్నెల పిండార బోసినట్లుంది. ఆరు బయట అమ్మతో పాటు మంచం మీద పడుకొన్న పాపాయి మెల్లిగా లేచి అడిగింది- 'అమ్మా కథ చెప్పవూ?' అని.

'ఏం కథమ్మా, మన బ్రతుకులే ఒక కథ, కదూ!' అని అందరు అన్నట్టే అనేసింది వాళ్ళమ్మ. ఆమాదిరి సమాధానంతో ప పాపాయీ వూరుకోదు: యీ పాపాయి వూరుకోలేదు!

"పోనీ లేవే ఎప్పుడూ ఇలాగే అంటావు. ఒక్కటంటె ఒక్క కథ చెప్ప మంటేను!"

'అబ్బ! ఏ కథా జ్ఞాపకం లేదే!'

'ఫో అమ్మా! నేను ఎప్పుడు కథ చెప్పమన్నా జ్ఞాపకంలేదంటావు. మరి ప్రతిరోజూ ఆ పుస్తకాలు చదువుతావుగా అమ్మా!"

"అబ్బ! చంపుతావే - అయితే విను. అనగా అనగా ఒక వూరిలో నాలాంటి ఒకావిడకి నీలాంటి ఒక కూతురు వుండేది..."

"కథ చెప్పమంటే - 'నీలాగే' నాలాగే' అని అంటావు-నా 'వూసు లేకుండా కథలే లేవా?"

"సాంతం వినవే! ... ఆపిల్ల ఏలాంటిదను కున్నావు!" మహా బుద్ధి మంతురాలులే! ఎలా చెబితే అల్లా, అక్షరమేనా తప్పకండా నడుచు కొనేది. అంటే - 'కుక్క యింట్లోకి వస్తుందేమో చూడు!' అని చెప్పి వాళ్ళమ్మ వెడితే, కుక్క లోపలికి వచ్చి ఏం చేసినా అలా చూస్తూ కూర్చుండి, అమ్మ రాగానే 'ఈలా ఈలా చేసింది,' అని చెప్పే రకం అన్నమాట! ఏళ్ళు ఎగసనా, బుద్ధి దిగసనా అయింది. ఆ అమ్మాయికి వాళ్ళమ్మ రోజూ చెబుతూనే వుండేది కానీ ఏం లాభం?

"ఇలాంటి పిల్లతో ఎన్ని చిక్కులు పడుతున్నా, ఏలాగో ఒక లాగ సర్దుకు పోతుంది వాళ్ళమ్మ. ఈలా ఉండగా ఒకనాడు వాళ్ళ యింటికి ఆపిల్ల మేనమామ వచ్చేడు. అప్పుడు ఆ అమ్మాయిని వాళ్ల అమ్మ పిలిచి, "చూడు అమ్మా! మీ మామయ్య వచ్చాడు. సంగిరి పింగిరిగా వుండక, కలివిడిగా వుండి, అతనిచేత పని చేయించ గూడదు కాబట్టి, అతనికేది కావలిసినా, నువ్వే చెస్తూండాలి. తెలిసిందా?" అని చెప్పింది.

"కొంత సేపటికి మేనమామ స్నానానికి నీళ్లు తోడుకుంటుంటే చూచి, ఆ పిల్ల నీళ్ళు తోడి యిచ్చింది. పిల్ల బుద్ధిమంతురాలని మేనమామ అనుకున్నాడు. ఆయన స్నానం సగం చేశాడో లేదో, 'నీకు సాయం చేస్తాన'ంటూ మిగిలిన నీళ్లన్నీ తాను పోసేసుకోవడం మొదలు పెట్టింది. అది చూసి అతను హాస్యం కాబోలును అనుకొన్నాడు. ఆ తర్వాత భోంచేస్తున్నప్పుడు కూడా, మామ మొదటి ముద్ద తినటం ముగించగానేం 'మామా! మామా! అంతా నువ్వ ఒకడివే తినలేవేమో! నేను కొంచెం సాయం చేస్తాగాని నువ్వ యింక లేచి, చెయ్యి కడుక్కో' అంటూనే విస్తట్లో కలియబడి, తినడం మొదలు పెట్టింది. అది చూసి వాళ్ళమ్మ కేకలేసే సరికి వూరుకుంది.

"ఇలాగే ప్రతిదానికీ సాయం చేస్తానంటూ రావడం అవసరమయిన వాటిని కూడా అనుభవించకుండా చెయ్యటం వల్ల విసుక్కుంటూనే అతగాడు వెళ్ళిపోయేడు. ఆ పిల్ల తల్లి చాల విచారించింది.

"రాను రాను ఆపిల్లకి పెళ్ళియ్యీడు వచ్చింది. ఇంత తెలివి తక్కువ పిల్లకి పెళ్ళి అవుతుందో, కాదో అని ఆతల్లి దిగులు పెట్టుకొన్నది. ప్రయత్నం చెయ్యగా, చెయ్యగా, ఒక సంబంధం వచ్చింది. పెళ్ళివాళ్లు పిల్లని చూడ్డానికి వచ్చారు! తల్లి, కూతురిని చాటుకు తీసుకుపోయి "అమ్మా! నిన్ను చూడ్డానికి పెళ్ళివారు వచ్చేరు! నువ్వే మాత్రం జిడ్డుగావున్నా మరి నీకు పెళ్ళి అవదు! అంచేత బంగారపు బొమ్మలా కూర్చుని చిలకలా మాట్లాడాలి సుమా!" అని మరీ మరీ చెప్పి పంపించింది.

★ మొగసాలనెక్కిన మగువ ★

ఆపిల్ల నరేసనని, పెళ్ళివారి దగ్గరకు వెళ్ళి బంగారపు బొమ్మలా కదలకుండా మెదలకుండా కూర్చుంది. సిగ్గుచేత ఆలా కూర్చుంది కాబోలు ననుకున్నారు పెళ్ళివారు. తరువాత పాటపాడమన్నారు. అది విని ఆపిల్ల అమ్మ చెప్పిన మాటలూ, పక్కింటివారి పెంపుడు చిలుకమాటలు జ్ఞాపకం తెచ్చుకుని, "అక్కయ్యా! కూర! కూర! కూర!!!" అని అదేపనిగా అరవటం ఆరంభించింది. అది విన్న ఆపెళ్ళివారు, యిది పిచ్చిపిల్ల కాబోలు అనుకుని వెనక్కి వెళ్ళిపోయేరు. కూతురు తెలివితేటలకు ఏడవాలో, నవ్వాలో తెలియలేదు ఆతల్లికి.

"కొంత కాలానికి ఏలాగైతేనేం, ఏదో ఒకలాగ ఆపిల్లకి పెళ్ళయింది. పిల్లను అత్తవారింటికి పంపేరోజు కూడా వచ్చింది. పిల్లకు చెప్పవలసిన వన్నీ చెప్పి, సాగనంపుతూ "అమ్మా! యిన్నాళ్ళు నువ్వు ఎన్నితప్పులు చేసినా మన యిల్లుకాబట్టి సరిపోయింది. ఇంక అత్తవారింట్లో ఆలా పనికిరాదు. వాళ్ళు చెప్పినట్లు తూ-చా, తప్పకుండా, నడుచుకోవాలి! అవుననీ కాదనీ చెప్పకూడదు. పుట్టినింటి గౌరవం కాపాడేలా మసులుకో అమ్మా!" అని కంట తడి పెట్టుకొని మరీ చెప్పింది వాళ్ళమ్మ.

"ఆలాగే నమ్మా!"

"అత్తవారింట్లో ఆడపిల్ల అణిగి మణిగి ఆకుల్లో పిందెలా వుండాలి సుమా!" అని ఆఖరుసారిగా హెచ్చరించి పంపించింది.

"అత్తవారింట్లో ఎలా మెలగాలో ఆపిల్ల దారిపొడుగునా వల్లించుకుంటూనే వుంది. తల్లి చెప్పిన మాటలో "అణిగి మణిగి ఆకుల్లో పిందెలా వుండాలి" అనే ఆఖరి మాటలు, మరిచిపోకుండా కంఠస్థం చేసుకొన్నది.

"అత్తవారిల్లు రానే వచ్చింది. ఇంట గుమ్మం దగ్గర కొత్తకోడలి కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. కాని — యీపిల్ల బండి దిగీ దిగడంతోటే గబగబా ఎవరినీ పలకరించకుండా, పెరట్లోకి పోయి అక్కడ దట్టంగా అల్లుకుపోయిన గుమ్మిడిపాదు వుంటే, ఆ ఆకుల్లో పిందెలల్లే కూర్చుండిపోయింది. కొత్తకోడలు ఎంతకీ బయటకు రాకపోయేసరికి అత్తవారి తరఫువారికీ, యిరుగుపొరుగు అమ్మలక్కలకు యిదేదో చాలా విడ్డూరమనిపించింది. అందరూ కలిసి దొడ్డినపడి వెదుకగా, వెదుకగా, చివరకు గుమ్మడి పాదులో కనిపించింది. అందరు ఆశ్చర్యపడి ఆపిల్లను యిదేమిటని అడిగారు.

"ఆపిల్ల సంగతంతా చెప్పేసరికి పొట్టలు చెక్కలయేటట్టు నవ్వుకున్నారు. ఇంత తెలివిలేని కోడలు దొరికి నందుకు విచారించేరు. కొత్త కాబట్టి మెల్లిగా చెప్పి పాదులోనుంచి లేవదీసుకు వచ్చేరు. పాపం-ఆపిల్ల అత్తవారింట్లో అప్పుడే సగం లోకువయి పోయింది;

"ఓనాడు ఆపిల్ల అత్తగారు ఏదోపని తొందరలో వుండి కోడలిని పిలిచి "అమ్మా! చీకటి పడింది బొద్దు నులిపి దీపంబెట్టు" మన్నది. 'నరే' అని ఆపిల్ల, అర్థం కాకపోయినా అడగడం మానేసి, దీపంబుడ్డి దగ్గర కూర్చుని తన బొద్దు నులుపుకోవటం మొదలు పెట్టింది! ఎంతచీకటి పడినా దీపం వెలిగించకపోవడం గమనించి అత్తగారు లోపలికివచ్చి, ఆపిల్ల వాలకం చూసింది. "అయ్యో దేముడా! బొద్దు నులపమంటే నీబొద్దు నులుపుకుంటూ కూర్చున్నావా! బాగుంది! ఈపాటి తెలివి తేటలు లేకపోతే ఎలా వేగడం నీతో? తెలియకపోతే అడగరాదూ" అని కేకలు వేసింది. ఆపిల్ల భయంతో మాట్లాడకుండా పూరుకుంది. "దీపం వత్తికి పట్టిన మసిని బొద్దు అంటారు; అది తీస్తేనే గాని, దీపం బాగా వెలగదు. అది తీసి వెలిగించు!" అని కసిరి ఆవిడ వెళ్ళి పోయింది.

"ఎప్పటికైనా దారిని పడకపోతుందా అని అత్తగారు ఆపిల్లకు ఆపనీ ఈపనీ చెబుతూ నేర్పుతూ వచ్చింది. ఆపిల్ల మాత్రం ఎప్పటిదప్పుడే మరిచి పోతూ, ఏ రోజు కారోజు పరగడుపు అన్నట్లు వ్యవహరించేది.

"ఇలా వుండగా పోలాల మావాస్య వచ్చింది. పోలి తయారు చేయడానికి అత్తగారు ఆకుల్ని చక్కగా కుట్టి వాటిలో పిండిపెట్టి పొయిమీదికి ఎక్కించి కోడల్ని

పిలిచి "ముక్కుకి ఆవిరి పట్టగానే చూసిదింపు: లేకపోతే పాడవుతాయి" అని చెప్పి, అవతలకి వెళ్ళింది.

"ఇంక ఆపిల్ల అతి జాగర్తగా పొయ్యి దగ్గర కాచిపెట్టుకుని కూర్చుంది. కొంత సేపటికి పొయ్యి వేడిచేత ఆపిల్ల మొహం మంతా చెమట పోసింది. ముక్కుకి కూడా ఆవిరి తగిలి చెమట పట్టగానే, పోలిని దింపి అక్కడ పెట్టింది. భోజనాలు చేస్తున్నప్పుడు పోలి ఏమీ వుడకకపోవడం చూసి 'ఏమిటయిందిని' అత్తగా రడిగింది!

"మీరు చెప్పినట్టుగానే నా ముక్కుకి ఆవిరి పట్టగానే దించేసేను. లేకపోతే పాడవుతాయని చెప్పేరు కదూ?" అని తడుముకోకుండా సమాధానం చెప్పింది. అత్తగారామెను చడామడా తిడుతూ "నీకు నేరక చెప్పేనే 'ముక్కు' అని! ఇంత పిండి వృత్తినే దండగయింది. ముక్కు అంటే నీ ముక్కు అనుకున్నావా దద్దమ్మా? ఇంత ఏబ్రాసి దానివని అనుకోలేదు. బుట్టల తాలూకు మూడికలని ముక్కులంటారు. అవి వుడకగానే వాటికి ఆవిరి పడుతుంది, అది చూసి దించాలి గానీ ఇలా తగలేస్తే బాగుంటుందా! నేనేదో మాట వరసకని ఆలా అంటే ఆపాటి తెలియక పోయిందా? ఇంత తెలివిలేని దాన్ని కూర్చేడు భగవంతుడు!— ఇంకా ఏమేమో యిలాగే నసపెట్టింది.


"ఆ నోటా ఈ నోట ఈ కబురు అందరికీ తెలిసి పోయింది. ఒకనాడామె వీధిలో కూర్చుండగా ఒక అమ్మలక్క వచ్చి 'మొగుణ్ణి కొట్టి మొగసాలెక్కినట్టు'ఏం ఆలా కూర్చున్నావు? అంత తెలీని దానివా ? భోంచెయ్యడం తెలుసూ?" అని ఎగతాళి చేస్తూ అడిగింది. ఆమట్టుని మరింకకొర్తికైతే కోపం వచ్చునేమో కాని, ఈపిల్లకు ఏమీరాలేదు సరిగదా "మొగుణ్ణి కొట్టి మొగసాలెక్కడం అంటే ఏమిటిపిన్నీ" అని ముఖం యింత చేసుకు అడిగింది. ఇదే సమయం అని ఆ అమ్మలక్క—

"అంటే-ఒకవూళ్లో ఏమీ తెలియని పిల్ల ఒకర్తి వుండేది. వాళ్ళ అత్తారింట్లో ఏపనీ సరీగ్గా చేసేది కాదు! ఒకటంటే ఒకటి చేసి అన్నీ పాడు చేసేది ! ఒకనాడు దాని మొగుడు మరి ఓర్వలేక చితగతన్నేశాడు, ఆ దెబ్బలు పడలేక ఆమెకూడా ఒకటి కొట్టి భయంతో మొగసాల (అటక) ఎక్కి కూర్చుంది. అక్కడ కూర్చోడమేమిటి — ఆపిల్లకు ఎక్కడలేని జ్ఞానము వచ్చేసింది. ఎంతో తెలివి తేటలు వచ్చేశాయి! ఇహ ఆనాటి నుంచీ ఆ పిల్లలా ఎవరూపనులు చేయలేక పోయేవారంటే నమ్మ. ఇప్పుడు తెలుసిందా?" అని ఎగతాళికి ఈమెను ఏడిపించాలని కథ అల్లి చెప్పింది. అది నిజమనుకొంది యీపిచ్చిపిల్ల.

"నిజమే తను ఎంతో తెలివి తక్కువ పిల్ల. తనకు ఏపనీ చేత కాదు ! ఏలాగైనా తెలివి తేటలు సంపాదించాలి. అంచేత ఒకసారి మొగుణ్ణి కొడితే తెలివితేటలు వస్తాయి. ఆ తర్వాత కావలిస్తే తెలివి తేటలు వచ్చాక దానికోసం

(54-వ పేజీ చూడండి)





జంతుకోటిలో మానవలక్షణాలు

జీవంతో వున్న ఏ ప్రాణి అయినా సరే అంతో, యింతో తెలివి తేటలు కలిగి వున్నదే నన్న నమ్మకం యిటీవల శాస్త్రజ్ఞులకు, వాళ్లు చేసిన అనేక రకాల పరిశోధనల ఫలితంగా, ఏర్పడిపోతున్నది. కాకపోతే—ఒక ప్రాణిని మరొక ప్రాణితో పోల్చినప్పుడు ఒక ప్రాణి అతి తెలివి కలదిగాను, మరొక ప్రాణి శుద్ధ తెలివి తక్కువదిగాను తోస్తూ వుంటుంది.

చీమ చూడటానికి అంత చిన్న ప్రాణికదా! దానికంటే చాలా రెట్లు పెద్ద ప్రాణులు అయిన చేపలు, పాముల కంటే యిది

చప్పున చిక్కుదారులలో నుంచి బయట పడటం ఎలాగో తెలుసుకొన్నట్లు, కొన్ని పరిశోధనల వల్ల ఋజువు అయింది. చీమకు వున్న యీ చురుకుదనం, కేవలమూ దాని తెలివి తేటల క్రింద జమకట్టకుండా, దానికి స్వతస్సిద్ధంగా కదలటంలోనూ వస్తువులను పసికట్టటంలోనూవున్న దానికిగల అదనపు సౌకర్యాల ఫలితమేనని కొందరు మానసిక శాస్త్రవేత్తలు వాదిస్తున్నారు.

చేతికి గడియారం కట్టుకు తిరిగే అలవాటు బాగా వున్న మనలో ఎవరికైనా ప్రక్కనుండే మనిషి 'టైం ఎంతైందండీ' అని అడిగితే, గడియారం వంక చూడకుండా రెండు మూడు నిముషాలు అటు యిటుగా అయినా తక్కున చెప్పెయ్యగలవారు ఎందరు వుంటారంటారు? వేయి మందిలో ఏ నలుగు రైదుగురో వుంటే గొప్ప! సరైన టైం ఎంతైందో చెప్పటం మనకు యింత కష్టమైనా, తేనెటీగలకు ఏమీ కష్టం లేదు. ఏ నెలలో, ఏరోజున, ఎన్నో గంటకు, ఏరకం పూవు వికసిస్తుందో అదంతా ప్రతి తేనెటీగకీ గుర్తే. సరిగ్గా ఏపూవు ఎప్పుడు వికసిస్తుందో, ఆ నిమిషానికి తేనెటీగ ఆ పూవు దగ్గరకు తయారు అవుతుంది. కొన్ని తేనెటీగలను పట్టుకొని వాటి రెక్కలమీద రంగులతో గుర్తులు పెట్టుకొని పూలతోటల్లో వదిలి కొన్ని రోజులపాటు పరిశోధనలు చేసిన మీదటనే శాస్త్రజ్ఞులు యీ అభిప్రాయానికి రాగలిగారు. కాబట్టి దీనిని మనం ఏదో కాకమ్మ కథ కింద జమ కట్టటానికి వీలు లేదు.

చేపలకు యింకొక రకమైన ప్రత్యేక లక్షణం వున్నది. వాటి కంటికి కనుపిస్తున్న వస్తువుల ఆకారాలను అవి చాలా బాగా అర్థం చేసుకోగలవు. కొన్ని చేపలు వున్న ఒక తొట్లో ఒక వైపున ఒక గుండ్రటి బిళ్లను, యింకొక వైపున కోడిగుడ్డు ఆకారంలో వున్న మరొక వస్తువును పెట్టి, ఏ చేప ఎన్నిసార్లు ఆగుండ్రటి బిళ్ల వైపుకు యీదుకువస్తే అన్నిసార్లూ దానికేదో తినటానికి యింత

దొరికే ఏర్పాటు చేసి చూశారు, కొంతమంది శాస్త్రజ్ఞులు. ఈ పద్ధతి కొన్ని రోజులపాటు అలవాటు చేసే సరికి, ఆ చేపలు యిక ఎల్లప్పుడూ ఆ గుండ్రని బిళ్ళవైపే యీదుకొంటూ పోయేవిట కానీ, పొరపాటునైన కోడి గుడ్డు ఆకారంలో వున్న ఆ రెండో వస్తువు వైపుకు వెళ్లేవే కాదట!


ఈ విషయాన్ని మనస్సులో పెట్టుకు ఆలోచిస్తే, బెస్తవాళ్లు మామూలుగా చెప్పే మాటల్లో అతిశయోక్తి లేదనిపిస్తుంది ఎప్పుడూ ఒకే మాదిరి వలను ఒకేచోట వేసేటట్లయితే, చేపలు ఆవలను తప్పించుకు తిరుగటం నేర్చుకు పోగలవని బెస్త వాళ్లు చేపలను గురించి ఫిర్యాదు చేస్తుంటారు ఇందులో నిజం లేదనటానికి ఎంత మాత్రమూ వీలు లేదు.

కన్ను పొడుచుకొన్నా కానరాని కటిక చీకటిలో కూడా, నీళ్లల్లోపడి యీదే చేపలు, వాటి దోవల్లో అడ్డంగా బండరాళ్లు ఏవైనావున్నా కూడా, వాటిని యిట్టే కనిపెట్టేసి, వాటి పక్కగా యీదుకు పోగలవు. అక్కడ రాళ్లు వున్నాయనీ, జాగర్త పడి పక్కకి తప్పుకోకపోతే, ముక్కు దూలం బద్దలు కొట్టుకోక తప్పదనీ, యీ చేపలకు ముందుగా హెచ్చరిక ఎవరు చేస్తున్నారు? అంటే-ఎవరూ చెయ్యటం లేదు కానీ వాటి శరీరం మీదనే రెండు ప్రక్కలా రెండు చారలు వుంటాయే - అవే వీటికి యీ హెచ్చరికలు చేస్తున్నాయి ఆగీతలు వున్నంత మేరా, అతి సున్నితమైన కొన్ని అవయవాలు వుంటాయి ఈ అవయవాలకు నీటిలో ఎక్కడ ఎప్పుడు ఎంత పీడనశక్తి వున్నదీ గ్రహించే శక్తి స్వతస్సిద్ధంగానే వుంటుంది బండరాళ్లూ అవీ వుండేచోట మిగిలిన చోటి కంటే, నీటిలో పీడనశక్తి ఎక్కువగా వుంటుంది ఎప్పుడైతే ఆపీడన శక్తి మామూలు కంటె హెచ్చినట్లుగా ఈ అవయవాలు తెలియచేస్తాయో, అప్పుడే అర్థం చేసు [illegible] దారికి అడ్డంగా అక్కడ ఏ[illegible] రాయో, రప్పో వున్నదని. వెంటనే తను అంతవరకు ప్రయాణం చేస్తున్న దిశను మార్చేసుకొంటుంది.

చేపల కంటే కూడా ఎక్కువ చురుకుదనం, తెలివి తేటలు నీటిలోనూ, నేల మీదనూ కూడా బ్రతుకగల గుణంవున్న కప్పలు తదితరమైన జీవాలకు వున్నట్లు కొన్ని పరిశోధనల వల్ల తేలింది కొన్ని కొన్ని కప్పలను, అవి మామూలుగా వుండే నెలవులను తప్పించినా, వాటి వాటి స్వస్థానాలకు పోయే దారిపొడుగునా ఎన్ని అంతరాయాలు కల్పించినా కూడా, యివి ఎక్కడా మారు పడిపోకుండా, చిక్కువ పడకుండా, సునాయాసంగా తమతమ నెలవులను చేరుకొన్నట్లు కొన్ని పరిశోధల వల్ల ఋజువు అయింది.

జంతువుల మానసిక తత్వం

(56-వ పేజీ చూడండి)



హంసద్వయం. (ఒంటిగీతబొమ్మ)

శ్రీ కొప్పర్తి సూర్యభాస్కరరావు-నరసాపురం

వేషం – ఉక్రోషం ★

పిల్లల నాటిక

శ్రీ సి. డి. ఎస్సార్

(సాయంత్రం అయిదు గంటల వేళ రాము, బీచిలో ఒంటరిగా మోకాళ్లపై రెండు చేతులూ ఆనించి కూర్చొని వుంటాడు. సముద్రం కేసి తదేకంగా చూస్తూ, ఏదో ఆలోచిస్తూ విచారంగా వున్నట్టుంటాడు. అతని వయస్సు పదేళ్లు వుండవచ్చు. సామాన్యమైన దుస్తులు ధరించి వుంటాడు. రాము స్నేహితుడైన సుందరం - పన్నెండేళ్లుంటాయి - సన్నగా పాటపాడుకుంటూ వచ్చి, రాముని చూసి ఆశ్చర్యపోయి పాటపాడటం మానేస్తాడు)

సుందరం :- అరే !... ఎవరు? రాముగాడా!...

రాము :- (మాట్లాడడు)

సుందరం:- నువ్వా బీచికి వచ్చావ్రా!...నేనూ నిన్ను చూడనైనా లేదే!...ఎప్పుడొచ్చావురా?...

రాము:- (విసుగ్గా) సరేలే కానీ కాస్త వూరుకొందూ !

సుందరం :- అదే మిట్రోయ్! అలా విసుక్కుంటావ్ ? ...ఏమిటి విశేషం? ఎందుకో అదోకమాదిరిగా మూతి ముడుచుకుని వున్నావేం?

రాము :- ఏదో, లే నీకెందుకూ?...నే నెలాగైనా వుండిపోతాను!

సుందరం – అదేమిటి బ్రదర్? ఫ్రెండ్సన్న తరువాత ఒకరికి కష్టంవస్తే, రెండోవాడు సహాయం చెయ్యక పోయేట్లయితే మరి అది స్నేహం ఎలా అవుతుంది చెప్పు?

రాము:- అయితే నువ్వు నాకే సహాయంమైనా సరే, చెయ్యడానికి సిద్ధంగా వున్నావా ?

సుందరం:- ఓ ! ఏం కావాలో చెప్పు! సందేహమా?...

రాము:- ఏం లేదోయ్ !... మరీ...మన స్కూల్లో 'డ్రామా' వెయ్యబోతున్నారుగా !... అందులో హీరో వేషం ఆ నారిగాడికే యిచ్చాడు హెడ్మాస్టరు. వాడేమైనా పాడగలడా; నటించగలడా? అక్కడికీ... నేను హెడ్మాష్టర్ని అడిగాను-వాడి కిచ్చిన వేషం నాకిమ్మనమని. డ్రామా బాగుకోరి నేను చెప్పితే, నామాట లెక్కచెయ్యలేదు ఆ హెడ్మాస్టరు. ఆ విషయం తల్చుకొన్న కొద్దీ, నాకు ఏడుపు వస్తూందిరా!

సుందర :- అదా విషయం !... అంత మాత్రానికే ఏడవట మెందుకురా బ్రదర్? ఈ విషయం నాకు ముందుగా చెప్పివుంటే ఎంత బాగుండేది...(ఆలోచిస్తూ) ఇప్పుడేమంటావ్?..ఆనారాయణుడి కిచ్చిన వేషం నీకు వచ్చేచేట్టు చేయాలి. అంతేకదూ!... చేసేస్తే తీరిపోతుంది.

రాము :- అదేమిటిరోయ్ ... అంత తేలికైనట్లు మాట్లాడేస్తున్నావ్?... నారిగాడికి యిచ్చిన వేషం వాడికి తప్పించి, నాకు రప్పించటం అంటే, అది సామాన్యమైన విషయమా?

సుందరం.— సామాన్య విషయం గాక ! చూడు. ఇందులో యీ సుందరంగాడి బుర్ర బొంగరంలా పని చేస్తుంది. ఆ వేషం నీకు వచ్చేట్టు చేస్తే సరి కదా?

రాము:-ఎలా చేస్తావురా సుందరం?

సుందరం:-ఊఁ!... (కొంతసేపు ఆలోచించి) ఆఁ... రేపు ఆదివారం గదూ!...ఆ నారాయణుడు తప్పక యీ బీచికి వస్తాడు. నేనూ ఇంకా ఇద్దరు కలిసి వాడితో ఏదైనా కజ్జా పెట్టుకొని వాడ్ని జగ



గల్లోకి లాగి, బాగా కొట్టి, వాడి గాలినొక దాన్ని మెలేపెట్టేస్తాము. దాంతో వాడు కుంటివాడు అయి పోతాడు. కుంటివాడిచేత హీరో వేషం ఎలా వేయిస్తారు ? నాటకం ఆపటానికి వీలులేదు కాబట్టి ఆ వేషం నీకిమ్మని హెడ్ మాస్టరుతో నువ్వు చెప్పుకో! ఏమంటావు;' ఎల్లా వుంది మన ప్లాను?

రాము - చాలా బాగుందిరా!!

[తెర]

౨

[మర్రోజు సాయంత్రం అయిదు గంటలవేళ-నారాయణుడు బీచిలో మెల్లగా పచారు చేస్తూ, పోర్షన్, కంఠస్తం చేసుకొంటూ వుంటాడు. నారాయణ్ని చూసి, రాము మిగతా యిద్దరు పిల్లలూ పోయి దాక్కొంటారు. సుందరం, మాత్రం నారాయణకు ఎదురుగా నడిచి వెళ్లాడు.]

సుందరం:- ఏంరా! నారిగా!... క్లాసులో మిగతా పిల్లలందరి తోనూ అదోక విధంగా మాటాడ తావటగా-నిజమేనా!

నారాయణుడు :- (పరధ్యాన గానే) ఏమిటి? నీకెవరు చెప్పారు అల్లాగని?

సుందరం:- ఛి, ఛీ రోయ్; కళ్లు ఏమైనా నెత్తిమీది నన్నే ఎదిరించి మాటాడు తున్నావ్!...

నారా :- ఆమాట నీకెవరు చెప్పారని అడిగితే, తప్పేముందిరా?

సుందరం :- ఆ కాళ్ల తాపున్న చెప్పేడనుకో ఫూల్ !... నేనూ చూస్తూన్నాను, కొన్ని రోజుల నుంచీ-నువ్వు చాలా 'రాంగు'గానే వుంటున్నావు. స్టేజీ ఆక్టర్ అవబోతు న్నాననే గర్వం కాబోలేం?

నారా:-కోపంతో అవుననుకో-ఏం?

సుందరం :- (కోపంగా) అవునా !...'నీ తోక నా దగ్గరే ఆడించాలని చూస్తున్నా వేం?... అదే నాదగ్గర సాగదు... పోరా పోకిరి వెధవా? ... (నారాయణుడి చెంపమీద బలంకొద్దీ కొట్టాడు. నారాయణుడికి కోపం వచ్చింది. ఇద్దరూ కలియబడి కొంతసేపు దొర్లి, పోట్లాడుకున్నారు. సుందరం సమయం చూసి నారాయడి కాలునుబట్టి బలవంతంగా తిప్పే శాడు)

నారా:- (బిగ్గరగా) అయ్యో!... బాబోయ్ ! చచ్చాన్రోయ్. కాలు విరిగి పోయింద్రోయ్. (నారా యణుడి కేక విని, చుట్టుపక్కల వాళ్లు అక్కడికి వస్తారు. సమయం చూసి, సుందరం, రాము, మిగతా వారు పరిగెత్తి పారిపోయారు. వచ్చిన వారిలో ఒక పెద్దమనిషి, నారాయణుని లేవనెత్తి, ఒక బండి మాట్లాడి ఆస్పిటలుకు వేసుకు పోయాడు.)

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

బొమ్మరిల్లు కొత్త సీరియల్

డాన్‌క్విక్సెట్ సమాప్తికాగానే మార్క్ ట్వేన్ రచించిన The Mysterious Stranger అను చిన్న నవల అనువాదం ఆంధ్రపత్రిక సచిత్రవారపత్రిక, బొమ్మరిల్లులో సీరియల్‌గా ప్రచురించబడుతుంది. టామ్‌సాయర్, రాజూ పేదా, హకల్‌బెరీ ఫిన్ సీరియల్ నవలల్ని చదివిన పాఠకులు మార్క్ ట్వేన్ రచనావిధానాన్ని, హృద్యమైన వ్యక్తి చిత్రణాన్ని మరిచిపోజాలరు. మార్క్ ట్వేన్ రచించిన మరొక చక్కని నవలను మాపాఠకులకు అందచెయ్యగలుగుతున్నందుకు ఆనందిస్తున్నాము. ఈ నవలకూడా పిన్నలను పెద్దలను రంజింప చెయ్యగలదని మా దృఢవిశ్వాసము.

—సంపాదకుడు.

వేషం-ఉక్రోషం

[మరునాటి రోజు—హెడ్మాస్టరు గది - హెడ్మాస్టరు ఏదో రాసుకుంటూ వున్నాడు. రాము పరుగెత్తుకుని లోనికి వచ్చాడు.]

రాము :- సార్ ... సార్ !!...

హెడ్మా :- ఎవర్రా అది ?... రాముడా !... పోరా వెధవా!... పో!... బెల్ కొట్టేశారు. క్లాసుకు వెళ్లలేదేంరా?

రాము:- అదిగాదు సార్!

హెడ్మా:- పోతావా, పోవా గాడిదా?

రాము:- అంత ముఖ్యమైన సంగతి చెప్పడానికి వస్తే, ఎందుకు సార్ కోప్పడతారు?

హెడ్మా :- ఆ చెప్పేదేదో చప్పున ఏడ్చి, క్లాసుకు పోరా!

రాము:- మన స్కూలు నాటకంలో హీరో వేషం, మన నారాయణుడికి గదూ, ఇచ్చారు? కానీ వాడిక మీదట ఆ వేషం వేయలేడు సార్!

హెడ్మా :- ఎందుచేతను రా?

రాము :- వాడు, కుంటివాడై పోయి, ఆస్పిటల్లో పడివున్నాడు సార్! వాడుకుంటివాడు సార్!

హెడ్మా:- ఆఁ! అల్లాగా... వాడు కుంటివాడవడం వల్ల చాలా మంచే జరిగిందిలే!

రాము:- (బిక్కమొగం వేసి) కుంటివాడయితే, వాడు ఎల్లా వేషంవేస్తాడు సార్ ?. ఇక మీదటనైనా, వాడివేషం నాకివ్వండి సార్.

హెడ్మా :- ఏమిటిరా గాడిదా అంటున్నావు ? ఆ వేషం నీకిస్తే అంతా తగలేస్తావు. పైగా, మనం వేయబోయేది 'కుంటివాడు' అనే నాటకం. కాబట్టి, ఆ నాటకంలో హీరో పాత్ర, కుంటివాడయిన నారాయణుడు వేస్తేనే యింకా బాగా రాణిస్తుంది. నువ్వు నోరు మూసుకొని ముందు క్లాసుకు వెళ్లుతావా, లేదా?

రాము :- అదికాదు సార్...

హెడ్మా:- గెట్ అవుట్ !... పోరా !... [బల్లమీద కేన్‌తో విసురుగాకొట్టాడు. బిక్క చూపులు చూసుకొంటూ రాము వెళ్లిపోయాడు.] ★



బొమ్మరిల్లు సీరియల్

డాన్ క్విక్సెటు

పూర్వ కథ

లామంచా అనే గ్రామానికి చెందిన డాన్ క్విక్ సెట్ అనే బ్రహ్మచారి పెంగళప్ప లాంటి వీరుడుగా చెలామణీ కావాలనుకొని, శాంకో పాంజా అనే చదువురానివాణ్ణి తన బంటుగా చేసుకొని వీరవిహారాలకు బయలుదేరాడు. ఎవరో ఒక ఆడామెను చూచి ఆమెకు డల్సీనియా రాకుమారి అనే బిరుదాన్ని తనమనస్సులోనే యిచ్చేసి, ఆవిడను మెప్పించటంకోసమే తానీ ధర్మరక్షణమనే కఠోరదీక్షను స్వీకరించానని నమ్మాడు. లోగడ డాన్ క్విక్ సెట్ గారు తాను జయించబోయే దీవుల్లో ఒకదానికి శాంకో పాంజాను గవర్నరుగా చేస్తానన్నాడు. వాడా మాట నమ్మి ఆరోజుకోసం ఎదురు చూస్తున్నాడు. ఇలా వుండగా ఒకరోజు వీళ్ళకు ఒక డ్యూక్ దంపతులు తారసిల్లారు. వారికి వీళ్ళిద్దరినీ వేళాకోళం చేయాలనే బుద్ధి పుట్టింది. ఆ స్వామినీ, బంటునీ తమ దేవిడీకి తీసుకుపోయి, తిండి అదీ పెట్టి బాగా ఆదరించారు. డాన్ క్విక్ సెట్ గారిచ్చిన మాట ప్రకారం తానే శాంకోపాంజాను బార్ టారియా అనే పట్టణానికి గవర్నరుగా నియమించాడు. ఆడ్యూక్ గారు చేసిన ఏర్పాట్ల ప్రకారం, శాంకో పాంజాగారు గవర్నరు అయిన ఎనిమిదో నాటి రాత్రి, గవర్నరు భవనంమీద పెద్ద దండువచ్చి పడ్డది. ఆగలభాలో శాంకో పాంజాగారికి వున్న ధైర్యం సడలిపోయి, గవర్నరు పదవికి రాజీనామా యిచ్చి తన యజమాని డాన్ క్విక్ సెట్ గారిని కలుసుకొనేటందుకు బార్ టారియా పట్టణం నుంచి బయలు దేరాడు.

21

డ్యూక్ భవనంనుంచి బయలుదేరిన వీరకేసరి డాన్ క్విక్ సెట్ గారు, మాజీ గవర్నరు శాంకో పాంజా సమేతుడై బార్సిలోనియా పట్టణానికి చేరుకొన్నారు. ఆ పట్టణం సముద్రతీరాన వున్నది. వీరుభయులు తమ జీవితకాలంలో ప్రప్రథమంగా సముద్రాన్ని సందర్శించటం జరిగింది. అంత విశాలమైన సముద్రతీరాన్ని చూసేసరికి యిద్దరి మనస్సులూ వుప్పొంగిపోయాయి. ఇద్దరూ తమతమ వాహనాలను నిలిపేసి ఆ సముద్రంకేసే చూస్తూ చాలాసేపు వుండిపోయారు. తరంగంమీద తరంగంగా తరంగాలు వచ్చి ఒడ్డుమీద బద్దలైపోతూవుంటే, అదంతా ఎంతో ఆశ్చర్యకరంగానూ, ఆహ్లాదకరంగానూ తోచి, వారుభయులూ కళ్లు అప్పగించి ఆదిక్కే చూస్తూ చాలాసేపు వుండిపోయారు.

వీరి దృష్టిని యింతగా ఆకర్షించినది సముద్రమొక్కటే కాదు. ఆ రేవులో ఎన్నో ఓడలు బారులు తీరి నిల్చొనివున్నాయి. ప్రతి ఓడమీదా రంగురంగు పతాకాలు ఎగురుతున్నాయి. అంతకుముందు అంత పెద్ద జలరాశినికానీ, అంత పెద్ద ఓడలను కానీ చూసి ఎరుగనికారణంచేత వీరుభయులు నోరు తెరచి ఆవంకనే చూస్తూవుండగా, రంగురంగుల దుస్తులు ధరించిన కొందరు గుర్రాలు ఎక్కి సైనికవిన్యాసాలు ఏవో కాసేపు చేశారు. వారా విన్యాసాలు చేస్తున్నంతసేపూ, రణభేరీలు, శంఖనాదాలు వినిపించాయి.

డాన్ క్విక్ సెట్ గారు యీ విన్యాసాలు ఎంతో ఔత్సుక్యంతో చూస్తూ, అందులో పూర్తిగా మునిగిపోయి వుండగా, అశ్వికదళంలోని ఒక భాగం చీలి యీయనను సమీపించింది. అందులో ఒకడు డాన్ క్విక్ సెట్ గారివద్దకు వచ్చాక, ఆయనను వుద్దేశించి "వీరవర్గానికి ధృవతారవై వెలసిన ఓ వీరకేసరీ, నీకిదే మా పురజనుల తరఫున స్వాగత మిస్తున్నాను" అంటూ తనూ, తనతోపాటుగా వచ్చిన యితర అశ్వికులు అందరూ కలిసి డాన్ క్విక్ సెట్ గారిచుట్టూ తిరిగి ప్రదక్షిణాలు చేయుటం ప్రారంభించారు. సంగతేమిటో అర్థం కాకపోయినా, తన నీవిధంగా యింతమంది గౌరవించి పలుకరించి ప్రదక్షిణాలు చేస్తున్నందుకు డాన్ క్విక్ సెట్ గారు సంబరాలు పడ్డాడు. పేట అంతా ముఖం చేసుకొని శాంకోపాంజావంక చూస్తూ వుండిపోయాడు.

ఇందాక యీయనకు స్వాగతం పలికిన ఆ అశ్వికుడే మళ్ళీ కల్పించుకొని, తను వీరకేసరిగారి వీరవిహారాలనుగూర్చి, ఆయన సాధించిన విషయాలనుగూర్చి

మూలం : సెరివాన్టెజ్ ★ అనువాదం : శ్రీ విశ్వాత్ముల నరసింహమూర్తి

డాన్ క్విక్ సెట్

వినివున్నానని చెప్పి, ఆయనను తన యింటికి వచ్చి తన ఆతిథ్యం స్వీకరించవలసిందిగా కోరాడు. ఆనంద పారవశ్యంలో మునిగితేలుతున్న డాన్ క్విక్ సెట్ గారు అందుకు ఒప్పుకున్నారు.

ఈసారి డాన్ క్విక్ సెట్ గారికి ఆతిథ్య మిచ్చిన వ్యక్తిపేరు డాన్ ఆన్టానియో మొరీనో అని, తరువాత వాళ్లు మాట్లాడుకొన్న మాటల సందర్భంలో వెల్లడి అయింది. ఆయనకు చాలా డబ్బూ అదీ వున్నట్లు కూడా ఋజువు అయింది. మనిషి కూడా చాలా మంచివాడే!

ఆ డాన్ ఆన్టానియోగారు యీ వీరుణ్ణి, ఆయన బంటును తన యింటికి పిలుచుకుపోయి, వారికి సకలోపచారాలు చేయించి, చక్కని తిండీ అదీ పెట్టి, పడుకోవటానికి మంచి పక్క చూపించాడు. వీరికి కావలసిన సౌకర్యాల విషయంలో అయితే ఏవిధమైన లోపమూ చేయలేదు గానీ, ఆ డాన్ ఆన్టానియో గారు యీ వీరుణ్ణి చాలాసార్లు ఎగతాళి పట్టించాడు. కల్లకపట మెరుగని డాన్ క్విక్ సెట్ గారు మాత్రం, తనకు ఆతిథ్య మిచ్చిన ఆ వ్యక్తి తనను ఎగతాళి పట్టిస్తున్నాడని అనుమానించనైనా అనుమానించకుండా, ఆయన ఎట్లా ఆడిస్తే అట్లా ఆడాడు; ఆయన మూపెట్టిన ప్రతిదీ నమ్మాడు.

డాన్ ఆన్టానియో యీ వీరుణ్ణి ఎల్లా ఎగతాళి పట్టించాడో తెలియచెప్పటానికి ఒకటి రెండు వుదాహరణలు వ్రాస్తాను.

ఒకరోజు సాయంకాలం అలా షికారుకు పోయి వద్దాం రమ్మని యీ వీరుణ్ణి ఒక కంచరగాడిదను ఎక్కించాడు. ఆ గాడిద వీపుమీద పట్టుపీతాంబరం పరచివున్నది. దాని మెడచుట్టూ కుచ్చులు కట్టారు. చెవులకు కుప్పెలు తగిలించారు. ఇంతగా అలంకరించిన వాహనం దొరికినందుకు మురిసిపోయాడన్న మాటే కానీ, తన వీపుకు ఏదో అట్ట అంటగట్టారన్న విషయం ఆ డాన్ క్విక్ సెట్ గారు గమనించనేలేదు. ఆ అట్ట మీద యీయన బిరుదూ, యీయన పేరూ అన్నీ వ్రాసివున్నాయి. ఆ అట్టను చదివిన ప్రతివాడూ యీయన వెనుకపడ్డాడు. అంతాచేసి ఒక ఫర్లాంగు దూరమైనా పోయాడో లేదో, యీలోగా యీయన గారి వెనకాల బోలెడంతమంది మనుషులు గుమిగూడి, యీయన పేరు బిగ్గరగా వుచ్చరించి, పకపకా నవ్వటం మొదలుపెట్టారు. సముద్ర తరంగాలలాగ వాళ్ల కేకలు ఆగిఆగి వినిపిస్తున్నకొద్దీ, యీ అమాయకుడు మురిసిపోవటం మొదలుపెట్టాడు. తాను ఆ పట్ణానికివచ్చి యింకా పట్టుమని రెండురోజులైనా కాలేదే, అప్పటికప్పుడే తన పేరుప్రఖ్యాతులు యింతమందికి ఎలా తెలిసిపోయాయా అని ఆయన ఆశ్చర్యపోయాడే కానీ, వీపుకు తగిలించివున్న అట్టవిషయం కనుక్కోలేకపోయాడు.

డాన్ ఆన్టానియో మరొక చమత్కారం కూడా చేశారు. ఆయన యింట్లో బల్లమీద మొండెం లేని తలకాయ ఒకటి కంచుతో చేసిన విగ్రహం వున్నది. తానేవేవో మంత్రాలు వేసినట్లువేసి, ఆ విగ్రహంచేత ఎవరడిగిన ప్రశ్నకైనా సమాధానాలు చెప్పిస్తానన్నాడు. ఆ యింట్లో వున్న పదిమందినీ పిలిచి ఎవళ్ళకు యిష్టమైన ప్రశ్నను వాళ్లు వేయమని చెప్పాడు. వాళ్లు అడిగిన ప్రతి ప్రశ్నకూ, అవతల గదిలోవున్న ఒక మనిషిచేత, యీ కంచువిగ్రహం నోట్లోవరకు వున్న ఒక గొట్టంద్వారా సరైన సమాధానాలు చెప్పించాడు.

డాన్ ఆన్టానియో చేసిన యీ చిలిపిపనుల మాటకేం గానీ,—ఈయన యిక్కడ వుండగానే జరిగిన అతిప్రధాన సంఘటన ఒకదానినిగురించి మాత్రం చెప్పితీరాలి. ఆ సంఘటనతోనే డాన్ క్విక్ సెట్ గారి వీరవిహారాలు అంతమైనాయి. వీరవిహారాలు అంతం కావటమంటే సామాన్యమైనవిషయమా? అందులోనూ వీరకేసరి డాన్ క్విక్ సెట్ గారి వీరవిహారాలు ముగింపు కావటమంటే దానిని చులకన చేయటానికి అసలే వీలులేదు.

బార్ సిలోనియాపట్టణంలో కొన్ని రోజులు గడిచాక, వీరకేసరిగారు ఒకనాటి ప్రాతఃకాలసమయాన వాహ్యాళికై అలా అలా తిరుగుతున్నారు.



ఆ సమయంలో తనలాగే డాలూ, డవాలూ, వుక్కు-కవచమూ, టోపీ ధరించి, గుర్రమెక్కి తనవైపుకే వస్తున్న మరొక వీరుడు యీయనగారి కంటపడ్డాడు. ఆ వీరుడిచేతనున్న డాలుపై తెల్లనిరంగులో చిత్రించిన చంద్రబింబం ఒకటి వున్నది. ఆ వీరుడు యీయనకు బాగా దగ్గరదాకా వచ్చాక—

"డాన్ క్విక్ సెట్ వీరాగ్రణీ! నేను శ్వేతశశాంకుడను పేరబరగు వీరుడను. నే మున్ను సలిపిన వీరవిహారోదంతములు మీరు వినియే యుందురని ఎంచుచున్నాడను. నే నిప్పుడు తమరినే అన్వేషించుకొనుచు ఇందు వచ్చితిని. అందుకుగల కారణమును యిదే వివరించెదను. నా ప్రేయసి ఆమె నామధేయాదులు ఏవి అయిననేమి?-ఆమె, నీ ప్రేయసి అయిన టొబోసో రాజ్ఞి డల్ సీనియా రాకుమారిని మించిన అందగత్తె యని నీచే యుద్ధము చేసియైనను ఒప్పించుటకే యిట కేతెంచితిని. మనము సలుపబోవుయుద్ధక్రీడకు సంబంధించినపరతుల నిదే పేర్కొనుచున్నాడ. అంతిమ విజయము నాకే సిద్ధించెనచో, నీవు నీ ఆయుధములను, కవచమును వెంటనే నా స్వాధీనము చేయుటయే కాక, మరియొక సంవత్సరము గడచునంతవరకు నీవు ఎట్టి కోక, కత్తి పట్టుకొనక మీ గృహమందె యుండవలెను. అట్లుగాక యీ యుద్ధక్రీడయందు అంతిమ విజయము నీపరమే యగుపక్షమున నా అసువులు నీ అధీనమం దుంచెదను. నా అశ్వము, ఆయుధములు అన్నియూ నీకు తక్షణమే అప్పగింతును. అంతియే కాదు—నేను లోగడ ఏ ఏ సందర్భములలో పోరునల్పి విజయములను సాధించితినో, ఆ గౌరవ మంతయు నీకు సంక్రమింపచేసెదను. నాకుగల వ్యవధి యీ ఒక్క దినమే కనుక, నేను విధించిన పై పరతుల విషయమేమో సత్వరమే తెలవిండు..." అంటూ సవాలు చేశాడు.

ఈ వీరు డెవరో యిలా అర్థాంతరంగా వచ్చి పడటమే కాక, యిలా తనను సవాలు చేసినందుకు డాన్ క్విక్ సెట్ గారు చాలా ఆశ్చర్యపోయాడు. ఆ సవాలు చేసిన వీరుడు పెద్ద బొంగురు గొంతుక పెట్టుకు అరుస్తూవుంటే యీయనకు బలే చిరాకువేసింది. అయినా—పైకిమాత్రం తానెంతమాత్రమూ కంగారు పడనట్లు, ఎంతో గంభీరంగా వుండిపోయి, ఆయన సవాలుకు తను ఈవిధంగా సమాధానం యిచ్చాడు:-

"ఓ శ్వేతశశాంకవీరుడా! నీ వెవరవో, నీ వింతకుముందు సాధించిన విజయము లెట్టివో, వానిం గూర్చి నే నిసుమంతయు వినియుండలేదు. ఆ మాట ఎట్లున్నను, నీవిప్పుడు పలికెడి వైఖరినిబట్టి చూడ నీ వింతవరకును ఆ అనన్యరూపసి, అందాలరాణి, ముత్యాలకోవ, డల్ సీనియా రాకుమారిని చూచియైన యుండలేదని తేటతెల్లమయ్యెడిని. ముల్లోకములలో ఆమెను మించిన అందగత్తె మరొకతె కలదని, వుండగలదని భావించుటయే దోసగు. నీవా విషయమును గుర్తించక ఆమె అందమును కించబరుచ సాహసించుచున్నావు కనుక, నీ సవాలును నేను అంగీకరించుచున్నాను. యుద్ధమునకు సంబంధించి నీవు నిర్ణయించినవానిలో ఒక్కటితప్ప, మిగిలిన అన్ని పరతులకు ఒప్పుకొనుచున్నాను. ఆ పరతు ఎట్టి దనిన—నాచే నీవు పరాజితుడవైనపక్షమున, నీవు లోగడ సాధించిన విజయముల తాలూకు గౌరవము నంతటినీ నాకు ధారాదత్తము చేసెద నంటివి. అది మాత్రము నాకు యిష్టము లేదు. ఏలనన—ఆ విజయములవల్ల

★ డాన్ క్విక్ సెట్ ★

తోగడ నీకు సిద్ధించినది కీర్తియో, అపకీర్తియో నేను ఎరుగను. కాన యింతమటుకు నాకు లోకమునందు ఎట్టి ఖ్యాతి గలదో, అదియే చాలును గానీ, నీ కీర్తి అపకీర్తులతో నాకు పనిలేదు. వేగమె మన కనువగు యుద్ధభూమిని వెదికి, యుద్ధమునకు సన్నద్ధుడవు కమ్ము!”

ఈ యిద్దరు వీరులు యుద్ధానికి తయార్రై, అందుకు కావలసిన ఏర్పాట్లన్నీ చేసుకొంటూ వుండగా, యీ వార్త పట్టణమంతా పాకింది. పట్టణాధికారి(వైస్రాయ్)గారికికూడా తెలిసింది. ఆ వైస్రాయ్ గారికి, డాన్ ఆన్‌టానియో డాన్ క్విక్ సెట్ గారిని తెచ్చి తన యింట్లో అట్టే పెట్టుకొన్న విషయమూ, ఆ డాన్ క్విక్ సెట్ గారిని యీ డాన్ ఆన్‌టానియో గారు రకరకాలుగా ఎగతాళి పట్టిస్తున్న వైనమూ అన్నీ తెలుసు. ఇప్పుడు డాన్ క్విక్ సెట్ గారితో యుద్ధం చెయ్యటానికి మరొక వీరుడు రావట మన్నది కూడా, డాన్ ఆన్‌టానియో అతనిమీద ప్రయోగించిన మరొక చమత్కారమై వుండవచ్చునని ఆ వైస్రాయ్ ఆశపడ్డాడు. కానీ తీరా ఆ యుద్ధభూమికి వచ్చిచూస్తే, తనలాగే ఆ డాన్ ఆన్‌టానియో కూడా యీ యుద్ధవార్తను పైవారిమూలంగా విని, అంతకు ముందే నురుసులు కక్కుకొంటూ అక్కడకి పరుగెత్తి వచ్చాడు. వైస్రాయ్ ఆయనను సమీపించి అడిగితే కూడా యీ క్రొత్త వీరుడు ఎవరో, యీ యుద్ధం నిజమైందీ లేక వేళాకోళానికి జరుగబోతున్నదీ తనకు ఎంతమాత్రమూ తెలియదని చెప్పాడు.

ఇప్పటికప్పుడే డాన్ క్విక్ సెట్ గారు తన ముద్దులగుర్రం రోజినాన్‌టీకి పౌరుషం తెప్పించి యుద్ధానికి సిద్ధమౌతున్నాడు. ఆ రెండో వీరుడు కూడా తన గుర్రం డొక్కల్లో తాపులు తన్ని రోజనాన్‌టీ మీదికి వుసిగొల్పాడు. ఆ రెండో వీరుడు ఎక్కిన గుర్రం ఎంతకైనా, రోజినాన్‌టీ కంటే చాలా బలమైన గుర్రం. అది వచ్చిన ఆ విసురుకు రోజినాన్‌టీ, ఆ రోజినాన్‌టీ మూపు నెక్కిన వీరకేసరి, యిద్దరూ నేలమీద పడిపోయారు. ఎప్పుడైతే తన ప్రత్యర్థి నేలమీద పడిపోయాడో, అప్పుడే ఆ శ్వేతశశాంకవీరుడు తన గుర్రాన్ని రక్కన ఆపేసి, కత్తిని తీసి క్రింద పడివున్న డాన్ క్విక్ సెట్ గారి గుండెలమీదికి గురిచూసి పట్టుకొని

“వీరకేసరీ! ఓడిపోయితివి. యుద్ధాత్పూర్వమే నేను నిర్ణయించిన షరతుల కన్నిటికీ ఒప్పుకొననిచో నీవిక మృతవీరులలో జమఅయ్యెదవు. గుర్తుంచుకొనుము.” అంటూ హెచ్చరిక చేశాడు.

గుర్రంమీదనుంచీ విసిరివేయబడటంవల్ల తగిలిన దెబ్బల మూలంగానూ, పరాయి వీరుడిచేతిలో పరాజయం పొందవలసివచ్చినందువల్ల కలిగిన ఆవేదనమూలంగానూ డాన్ క్విక్ సెట్ గారి గొంతుక హీనస్వరం పడిపోయింది. అయినాసరే ఎలాగో మాట పెకలించుకొని “యీ మూడు లోకాలలోనూ టొబోసో రాజ్ఞి డల్‌సినియాను మించిన అందగత్తె ‘నభూతో న భవిష్యతి!” ఆమె అందచందములు, గుణగణములు అనన్య సామాన్యములన్న నా విశ్వాసము చెదిరిపోవకమునుపే, వీరుడుగా నే నార్జించిన ఖ్యాతి వసివాడకమునుపే, నీ కరవాలమును నాకంఠసీమయందు గ్రుచ్చి, నా ప్రాణములను తీసివేయుము.” అంటూ బ్రతిమాలుకొన్నాడు.

“వలదు, వలదు. నే నంతటి దారుణ కార్యమును చేయనోపను. డల్‌సీనియా రాకుమారి అంద చందములను గూర్చిన మీ అభిప్రాయములు మార్చుకొనక పోయిన మానె. మీరుమాత్రము నేడు మొదలుకొని సరిగా నొక సంవత్సరకాలము యింటిపట్టుననే యుండి, వీరవిహారములజోలికి పోబోనని మాట యిచ్చిన చాలును; మిమ్ములను ప్రాణములతో విడచెదను.” అంటూ ఆవీరుడు వుదారంగా పలికాడు.

పరాభవంపాలైన వీరకేసరి డాన్ క్విక్ సెట్ గారు అందుకు ఒప్పుకొన్నారు. అతిప్రయత్నం మీద లేచి రెండు కాళ్లమీదా నిలబడ గలిగారు. ఈలోగా విజయం సాధించిన రెండో వీరుడు యిక అక్కడ ఒక్కక్షణమైనా ఆగకుండా గుర్రాన్ని దౌడుతీయించి వడివడిగా వెళ్లిపోయాడు.

వైసాగ్రియి డాన్ ఆన్‌టానియో చెవిలో ఏదో వూదాడు. అది వినీ వినటంతోటే, డాన్ ఆన్‌టానియో తనూ గుర్రమెక్కి ఆ వీరుడు వెళ్లిన దిక్కే వెళ్లాడు.

అలా పోయి పోయి, కొంతసేపటికి ఆ వీరుణ్ణి డాన్ ఆన్‌టానియో ఒక చిన్న హోటల్లో కలుసుకోగలిగాడు. ఆయనతో అవీ యివీ మాట్లాడాక, ఆయన అసలు పేరేమిటో వూరేమిటో తనకైనా చెప్పవలసిందిగా బ్రతిమాలాడు. దానికి ఆ వీరుడు యిలా సమాధానం యిచ్చాడు.

“నా అసలుపేరు శాంసన్ కర్రాస్కో. మాది కూడా యీ డాన్ క్విక్‌సెట్‌గారి వూరే. అంటే లా మంచా గ్రామమన్నమాట. డాన్ క్విక్‌సెట్‌గారు వున్నాడే—ఆయన నిజంగా చాలా మంచిమనిషి సుమండీ. ఆటువంటివాడికి వీరుడుగా చలామణి కావాలన్న పిచ్చ ఒకటి పట్టుకొంది. ఇక అప్పటి నుంచీ యింటిపట్టున వుండకుండా, ఆ ఆడంగులను ఏడ్పిస్తున్నాడంటే నమ్మండి. ఈయనకు పట్టుకొన్న యీ పిచ్చి నెలాగైనాసరే వదలగొట్టి ఆయన మళ్ళీ యింటిపట్టున కుదురుగా వుండేటట్టు చేద్దామని పూనుకున్నాను. ఆ ఆశతోనే వెనుక ఒకసారి, మూడు నెలల క్రితం యిలాగే వీరుడివేషం వేసుకొనివచ్చి, యీయనను ఒక అడవిలో కలుసుకొని యుద్ధం చేశాను. సరే—అప్పుడు నా అదృష్టం బాగుండక నేనే యీయన చేతిలో దెబ్బలు తిన్నాననుకోండి. అందుకనే మళ్ళీ యిప్పుడు యీ డాలూ, డవలూ తగిలించుకొనివచ్చి యీయనతో తలపడ్డాను. ఫలితం మీరు చూశారుగా! ఆయన మనిషి స్వతహాగా నిజాయితీ కలవాడు కాబట్టి, మరి సంవత్సరందాకా యీ వీరవిహారాలజోలికి పోడని నమ్మవచ్చు. కనీసం ఒక్క సంవత్సరంపాటైనా ఆయన యింటిపట్టున వుంటే, తల్లీ తండ్రీ లేని ఆయన మేనకోడలు ప్రాణం కాస్త కోలుకొంటుంది. ఆయన కుదురుగా వుండటమన్నది ఆమెకొక్కర్తికే కాక, నాలాంటి ఆయన మిత్రు లందరికీ సంతోషించదగ్గ విషయం. అన్నట్లు—తమరు నాకు ఒక చిన్న సహాయం చెయ్యాలి. [illegible] తనను ఓడించిన వ్యక్తి నేను అనే విషయం మాత్రమూ అనుమానమైనా తగలనీయకుండా చూడవలసిన బాధ్యత మీపై వున్నది. కారణం ఏమంటారా?—తనను ఓడించినవాడు నిజమైన కాదని గనుక ఆయనకు తెలిసిందీ అంటే—వీరవిహారాలజోలికి పోనని తాను ఒప్పుకొన్న విషయం లెక్కచేయక, మళ్లీ బయలుదేరుతాడు.”

డాన్ ఆన్‌టానియో కూడా అందుకు ఒప్పుకొని, శాంసన్ కర్రాస్కో పేరు బయటపెట్టనని వాగ్దానం చేశాడు. శాంసన్‌కు అయితే తాను డాన్ క్విక్‌సెట్‌గారి పిచ్చి కుదర్చగలిగానని ధైర్యంగా వుంది కానీ, ఆన్‌టానియోకు అనుమానంగానే వుంది. ఆయనగారికి పట్టుకొన్న పిచ్చి యింత చిన్నచిన్న మోతాదులతో తీరిపోయేది కాదని యీయన నమ్మకం. శాంసన్ చేసిన చికిత్సమూలంగా ఆ డాన్ క్విక్‌సెట్‌గారి పిచ్చి శాశ్వతంగా నివారణ కాకపోయినా, తాత్కాలికంగా ఒక్క సంవత్సరంపాటైనా నిలిచిపోతుందికదా అన్న ధైర్యం యిద్దరికీ కలిగింది. ఆన్‌టానియో, నిజానికి, డాన్ క్విక్‌సెట్‌గారిని యింకా బాగా ఎగతాళిపెట్టించి తనూ, తన మిత్రులూ మరి కొంతకాలం సరదాగా కాలక్షేపం చేయవచ్చునని ఆశ పెట్టుకొనివున్నాడు. ఇప్పుడు యీ శాంసన్ వుదంతంతో డాన్ క్విక్‌సెట్‌గారు యిక వీరవిహారాలు మానివేయవలసి వస్తున్నది కనుక, ఆయన యిక యీ పట్టణంలో ఆట్టే రోజులు వుండబోడు. అది తలుచుకున్నప్పుడు మాత్రం ఆన్‌టానియో కొంచెం విచారపడ్డాడు.

శాంసన్‌కు మాత్రం తను చేసిన మందు శాశ్వతంగా పనిచేసినా చేయకపోయినా, తాత్కాలికంగా అయినా పనిచేయబోతున్నందుకు సంతోషమైంది. తన పేరు బయటపెట్టనని ఆన్‌టానియో గట్టివాగ్దానం యిచ్చాక, శాంసన్, కవచాదులు విప్పేసి, సంతుష్టితో స్వగ్రామంవైపుకు ప్రయాణమై వెళ్లాడు.

(ఇంకా వుంది)



మద్రాస్ ఆర్టుప్రొడక్షన్సువారి "రోహిణి"లో రోహిణి పాత్రధారిణి మాధురీదేవి.


అమెరికన్ సినీపరిశ్రమ—భారతీయ ఫిల్మ్ ప్రతినిధులు

అమెరికన్ ప్రభుత్వ ఆహ్వానంపై హాలీవుడ్ వెళ్లిన భారతీయ ఫిల్మ్ ప్రతినిధులు గతమాసం 24వ తేదీన భారత దేశం తిరిగివచ్చారు. వీరు అమెరికానుండి హానోలులూ, ఫిలిప్పైన్సు, టోక్యో, కలకత్తా మార్గాన స్వదేశం చేరుకున్నారు. ఈ ప్రతినిధులలో రాజ్‌కపూర్, నర్గీస్, ప్రేమనాథ్, బీనారాయ్, చందూలాల్ షా, కె. సుబ్రహ్మణ్యం, సూర్యకుమారి మున్నగువారున్నారు.

సూర్యకుమారి, సుబ్రహ్మణ్యం గార్లు మద్రాసు తిరిగివచ్చిన మూడో రోజున దక్షిణభారత ఫిలిం వాణిజ్యమండలివారు వుడ్‌లాండ్స్ హోటల్‌లో స్వాగతసభ ఏర్పాటుచేశారు. శ్రీ ఎ. రామయ్యగారు అధ్యక్షత వహించారు. సభకు మద్రాసులోని నిర్మాతలు, డైరెక్టర్లు పలువురు వచ్చారు.

సూర్యకుమారి, సుబ్రహ్మణ్యంగార్లు తమ అమెరికన్ అనుభవాలను గూర్చి చెప్పారు. సూర్యకుమారి కొత్తగా అమెరికాలాంటి అగ్రరాజ్యాన్ని చూసిన ఉత్సాహావేశంతో మాట్లాడింది. అమెరికాలో దేనికీ కొరత అనేది లేదనీ, ప్రతివారూ హాయిగా ఉన్నారనీ ఆమె చెప్పింది. భారతీయ ప్రతినిధులను అమెరికన్లు విశేషంగా ఆదరించారనీ, భారతదేశాన్ని గూర్చి వారికి అట్టే తెలియకపోయినప్పటికీ తెలుసుకోవాలనే అభిలాష ఎక్కువగా ఉందనీ ఆమె అన్నది. "మన దేశపు సినిమాలు వారు ఎక్కువ చూడలేదు. మనదేశాన్ని గూర్చి వారికి వివరాలు వారికి తెలియవు. అయినప్పటికీ మన ప్రతినిధులను వారు అంతగా గౌరవించటానికి కారణం ఏమిటి? మనదేశం కొత్తగా, అహింసావిధానంద్వారా స్వతంత్రం కావటమే దానికి కారణం. నేను వెళ్లినచోటనల్లా చెప్పాను: "నేను భారతీయనైనందుకు గర్విస్తున్నా"నని." అన్నదామె. హాలీవుడ్‌లో సామాన్యంగా ఏ స్వాగతసమావేశం జరిగినా 20, 30 మందికంటే ఎక్కువ రారట. భారతీయ ప్రతినిధులకేర్పాటు చేయబడిన స్వాగత సభకు హాలీవుడ్ సినిమా పెద్దలు 600 మంది వచ్చారట. సూర్యకుమారికి సెసిల్ బి. డిమిల్, ఫ్రాంక్ కాప్రా మొదలైన అనేక మందితో పరిచయం కలిగింది.

కే. సుబ్రహ్మణ్యంగారు మాట్లాడుతూ



జాంసన్ కాదు. అరుణావారి "గుమాస్తా"లో అందరికీ బ్రదర్ - పేకేటి శివరాం.



శ్రీ కె సుబ్రహ్మణ్యం, శ్రీమతి సూర్యకుమారి హాలీవుడ్ పర్యటనానంతరం తిరిగివచ్చి గతనెల 24 న మద్రాసు విమానాశ్రయంలో దిగారు.

అమెరికన్ సినీపరిశ్రమ

అసలు భారతీయ ఫిల్ము ప్రతినిధులను సెలెక్టు చేసిన పద్ధతే చాలా ఆశ్చర్యకరంగా ఉందన్నారు తమకు ఆహ్వానం పంపించిన దెవరో, ఎవరికి అతిథులుగా తాము వెళుతున్నారో, వెళ్లిన తరవాత అక్కడేం చెయ్యాలో అమెరికా వెళ్లినదాకా తమకు తెలియలేదన్నారు. భారత ఫిలిం పరిశ్రమకు ప్రాతినిధ్యం వహించే సంస్థలను వేటినీ సంప్రదించకుండా, కొందరు ఫిలిం వ్యక్తులను వ్యక్తిగతంగా ఆహ్వానించితీసుకు వెళ్ళటం తమకు ఉచితంగా తోచలేదన్నారు. అమెరికన్ విదేశాంగశాఖ తమకు ఆహ్వానం పంపించినప్పటికీ అమెరికా వెళ్లిన తరవాత మోషన్ పిక్చర్ అసోసియేషను వారు ఆతిథ్యభారం స్వీకరించారట

అసలు భారతీయ ఫిలిం ప్రతినిధులకు ఏ ఉద్దేశ్యంతో ఆహ్వానం పంపబడిందో ఎవరికీ తెలియలేదట కాని అమెరికా వెళ్లినతరవాత వ్యవహారం గమనిస్తే మెల్లమెల్లగా అసలు రహస్యం బయటపడసాగిందని సుబ్రహ్మణ్యంగారు చెప్పారు. భారతదేశపు ఫిలింపరిశ్రమతోను, ఫిలిం మార్కెట్టుతోను వ్యాపార సంబంధాలు పెంపొందించుకోవటం మొదటి కారణంగాను, వైజ్ఞానిక సంబంధాలు పెంపొందించటం రెండవ కారణంగాను తమకు కనిపించిందట

భారతదేశంలో ఫిలిం పరిశ్రమ క్లిష్టస్థితిలో పడ్డట్టే అమెరికాలో కూడా క్లిష్టస్థితి ఏర్పడింది అమెరికాలో ఏటా 400 దాకా కథా చిత్రాలు తయారవుతాయి ఇన్ని ఫిల్ములకు తగినంత మార్కెట్టు దేశంలో లేదు. కనక ఇతర దేశాలకు కూడా వాటిని ఎగుమతి చేస్తారు అమెరికన్ చిత్రాలమీద పారిశ్రామికులకు వచ్చే ఆదాయంలో నూటికి 40 వంతులు విదేశీ మార్కెట్లనుండి వస్తుంది 60 వంతులు మాత్రమే దేశంలోని మార్కెట్ నుండి లభ్యమవుతుంది అందుచేత హాలీవుడ్ సినిమా పరిశ్రమకు అంతర్జాతీయ మార్కెట్ ప్రాణావసరం లాంటిది ఈ మార్కెట్ పోతే అమెరికన్ పరిశ్రమ తలకిందులైనట్టే. అందుచేతనే యుద్ధానంతరం ఫ్రాన్సు, ఇటలీ, జర్మనీ మొదలైన దేశాలమీద ఒత్తిడితెచ్చి అమెరికన్లు తమ ఫిల్ముల ఎగుమతి కోటాను ఎక్కువ చేయించుకున్నారు. బ్రిటన్‌లోకూడా కోటా నిబంధన లున్నప్పటికీ, ప్రదర్శింపబడే చిత్రాల్లో సగానికిపైగా అమెరికన్ చిత్రాలే


అయితే అమెరికాలో టెలివిజన్ యంత్రం బాగా ప్రచారంలోకి వచ్చినప్పటినుండీ హాలీవుడ్ చిత్రాలకు దేశీయ మార్కెట్ క్రమంగా తగ్గిపోసాగింది. అమెరికాలో సాధారణంగా టెలివిజన్ సెట్టులేని ఇల్లు లేదని సుబ్రహ్మణ్యంగారు చెప్పారు ఇంట్లో టెలివిజన్ (ఖరీదు 200 డాలర్లట)వుంటే ఇంట్లోవాళ్లు యావన్మందీ కడుపులో చల్ల కదలకుండా పడకకుర్చీల్లో కూర్చుని రేడియో పెట్టుకుని విన్నట్టే టెలివిజన్ 'స్విచాన్' చేసి ప్రోగ్రాములు చూడవచ్చు. ఈ ప్రోగ్రాముల్లో సినిమా పరిశ్రమకి బాధ కలిగించే మరొక విశేష మేమంటే ప్రసిద్ధ స్త్రీ పురుష తార

(49-వ పేజీ చూడండి)

హాలీవుడ్ చిత్రాల్లో సూర్యకుమారికి స్థానం ?

శ్రీమతి టి. సూర్యకుమారి ఇటీవల హాలీవుడ్ వెళ్ళినప్పుడు కొందరు ప్రసిద్ధ నిర్మాతలు ఆమెను తమ చిత్రాలలో నటించమని కోరినట్లు తెలుస్తోంది. ఆమె ఇంగ్లీషు ఉచ్చారణకు, కమ్మని కంఠానికి, పర్సనాలిటీకి అక్కడివారు ముగ్ధులైనారట. ఆమె ఉపన్యసించినప్పుడు, వందేమాతరం, జనగణమన, మొదలైన గీతాలు పాడినప్పుడు కరతాళ ధ్వనులు మారుమోగిపోయేవట. "హాలీవుడ్ నిర్మాతలు మిమ్మల్ని బుక్ చేసుకుంటామన్న మాట నిజమేనా?" అని అడగ్గా, సూర్యకుమారి ఒక చిన్న చిరునవ్వు నవ్వి "ఇప్పుడప్పుడే ఆ విషయం బయటపెట్టడం మంచిది కాదు. అగ్రిమెంట్లు స్థిరపడనివ్వండి, చెబుతాను," అన్నది.

అమెరికాలో కాలం ఎంత వేగంగా పరిగెడుతుందో, ప్రతి సెకండునీ ఎంత జాగ్రత్తగా వాడుకుంటారో చెబుతూ కె. సుబ్రహ్మణ్యంగారు ఒక వింత చెప్పారు. న్యూయార్కు మేయరుకు అమెరికన్ విదేశాంగశాఖవారు టెలిగ్రామ్ పపారట, "ఎవరో వస్తున్నారు, వాళ్ళకి స్వాగతం యివ్వవలసిం" దని. మేయరు వచ్చి భారతీయ ఫిల్ము ప్రతినిధు లందరినీ కరస్పర్శ చేసి "వీరు ఫలానా, వీరు ఫలానా అని పరిచయం చేస్తుండగా "ఓహో అలానా? సంతోషం" అన్నాడు కరస్పర్శ లయినతరువాత మేయరు "ఏమిటిదంతా?" అని అడిగాడు. "వీరు ఇండియానుంచి వచ్చా" రని ఎవరో చెప్పారు "ఎందుకూ?" అని మేయ రడిగాడు. "హాలీవుడ్ చూట్టానికి వచ్చారు," అని సమాధానము "ఓహో అలానా? మంచిది, మంచిది," అన్నాడు మేయరు ఇంతలో ఎవరో సూర్యకుమారి పాడుతుందని అన్నారు వెంటనే మేయరు ముళ్లమీద నుంచున్నట్టు నుంచుని "*Sing, Sing Sing Sing*" అని తొందర చేశాట్ట సూర్యకుమారి గొంతు సవరించుకునే వ్యవధి కూడా లేకుండా, "వందేమాతరం" అని ఎత్తుకుందో లేదో "చాలాబావుంది, చాలు, బావుంది," అంటూ మేయరు ఎంత అర్జంటుగా వచ్చాడో అంత అర్జంటుగా వెళ్లిపోయాట్ట. ★



లండన్‌లో ప్రదర్శించబడుతున్న "లైమ్‌లైట్" చిత్రంలో క్లెయిర్ బ్లూమ్, చార్లీ చాప్లిన్.



"లైమ్ లైట్"లో చార్లీ చాప్లిన్.



"లైమ్ లైట్"లో బ్రిటిష్ మ్యూజిక్ హాల్ కామెడియన్ వేషంలో చార్లీ చాప్లిన్

షో ఆన్ ఎర్త్

పారమౌంటు కంపెనీవారి "గ్రేటెస్ట్ షో" అనే చిత్రం గత 31 నుండీ న్యూఎల్ఫిన్‌స్టన్‌లో ప్రదర్శించబడుతోంది. రిన్‌గ్లింగ్ బ్రదర్సు, బార్నమ్ & బైలీసర్కస్, ఈ ముఠాలు, అమెరికాలో సర్కస్ ప్రదర్శనంలో మహా శ్రేష్ఠమైనవిగా గణనకు వచ్చి, దాదాపు పాద శతాబ్దంనుంచి ప్రజల ఆదరణ చూరగొన్నాయి. ఆ సర్కస్‌వారి ప్రదర్శనాటోపాన్ని, తన సినిమా ప్రదర్శక చాకచక్యాన్ని మిళాయించి ఈ త్రివర్ణ చిత్రాన్ని తయారు చేశాడు సిసిల్ డి మిల్లీ ఇందులో బెటీ హాటన్, కార్నెల్ వైల్డు, చార్లటన్ హెస్టన్, డరోతీ లామర్, గ్లోరియా గ్రాహాం నటించారు

ప్రజాబాహుళ్యం అభిరుచులను, గుణదోషవివక్షణలను పాటించ నక్కర లేకుండా, బహుసూక్ష్మంగా గ్రహించగల ప్రజ్ఞగలవాడని డీ మిలీకి పేరు. అతను తీసిన చిత్రాలు, క్రూసేడ్స్, సైన్ ఆఫ్ ది క్రాస్, నార్తర్న్ ఫసిఫిక్, ఇత్యాదులూ, త్రివర్ణచిత్రాలలో అన్‌కాంకర్డు, శామ్సన్ అండ్ డెలీలా మొదలైన చిత్రాలు, ఇక్కడి ఆంగ్ల చిత్ర ప్రేక్షకులకు సుపరిచితాలే చిత్రాలన్నిటా, ప్రదర్శక చాకచక్యమే కాకుండా, కొంత నాటకీయమైన కళా ప్రతిభ కూడా, రమ్యంగా గోచరిస్తూనే ఉంటుంది. కాని కళాదర్శకుడుగా గాక, ప్రదర్శక ప్రజ్ఞాపూర్ణునిగా పేరు దెచ్చుకోవేందుకే డీమిలీ ప్రయత్నమన్నట్లు, "గ్రేటెస్ట్ షోమన్ ఆన్ఎర్తు" బిరుదంతో "గ్రేటెస్ట్ షో ఆన్ఎర్తు" అన్న చిత్రప్రకటనలో గోచరిస్తుంది.

ఈ చిత్రంలో కథ అతి స్వల్పము. సర్కస్‌లో ట్రిపీజ్ ఫీట్సు చేసే యువతిని, కరుకు మనిషిగా ప్రసిద్ధుడైన సర్కస్ మేనేజర్ ప్రేమిస్తాడు. ట్రిపీజ్ క్రమలలో చాకచక్యంగల మరొక యువకుడు సర్కస్‌లో చేరుతాడు. ఆ యువతీ యువకుల ప్రజ్ఞలపోటీలలో ప్రేమ అంకురమవుతుంది. అతి ప్రజ్ఞకుపోయి యువకుడు అంగవికలుడౌతాడు. యువతి మరింత ప్రేమిస్తుంది. సర్కస్ మేనేజర్ కిది మరీ కంటకమవుతుంది

మేనేజరును ప్రేమిస్తున్న మరో సర్కస్ యువతిని, ఆమె ప్రేమికుడు ఏనుగుచేత చంపించ యత్నంచేసేసమయంలో మేనేజర్ అతన్ని బైటికి వెడల



సెసిల్ బి. డి మిల్ తీసిన "గ్రేటెస్ట్ షో ఆన్ ఎర్త్" అనే సర్కస్ చిత్రంలో తార బెటీ హటన్.

నడిపి ఆ యువతిని రక్షిస్తాడు అతగాడు క్రోధంతో సర్కస్ ట్రయిక్ పడగొట్టేందుకు కుట్రచేస్తాడు.

అతని కుట్రఫలితంగా, అతనున్న కారు, ఈ సర్కస్ రైలుకూడా మరో రైలుతో ఢీకొని తునాతునకలైపోతాయి మేనేజర్ గాయపడిఉండగా, భార్యని ఖూనీచేసి, బఫూన్‌గా ఇక్కడ మెలుగుతూన్న డాక్టర్, తన వైద్యనైపుణ్యంవల్ల మేనేజరుని రక్షించి, అల్లా వైద్యుడుగా బైలుపడటంలో, పోలీసులకు చిక్కుతాడు ఈ సర్కస్‌పై ప్రజలకు కల అభిమానం చేత వాళ్ళు, అందరుసాయంచేసి, సర్కస్ మళ్ళీ ఎప్పటిలాగు ఉత్సవంతో బైలుదేరేందుకు దోహదం చేస్తారు

ఈ చిత్రంలో "గ్రేటెస్ట్ షో ఆన్ ఎర్త్" అన్నందుకు బార్నమ్ సర్కస్ వారి ప్రసిద్ధ జంతుప్రదర్శనలు కాని, లోకోత్తరమై ఆశ్చర్యజనకమైన సర్కస్ ఫీట్సు కాని లేకపోవటంచేత, మన తెలుగు భిట్రాజులు, పది ఊళ్ళ జమీందారుని "సప్తద్వీప సముద్రముద్రిత మహాసర్వంసహాధిపు" డని పొగడినట్లే భావన కల్గుతూవస్తుంది అసమం తక్కిన డీ మిల్లీ చిత్రాలలో ఉన్న హృదయంగమమైన నాటకీయ ఘట్టాలు, రససన్నివేశాలూ కూడా తక్కువ పోనీ ప్రదర్శనప్రజ్ఞకైనా, పూర్వచిత్రాలే మెరుగనిపిస్తాయి కేవలం, రంగురంగుల వేషాల ఉత్సవాల జనకోలాహలం, ఏ రాజదర్బారుల పండుగ ఉత్సవానికైనా అమరేదిగా ఉంది తప్ప, ప్రత్యేకం సర్కస్‌కని కల్పించే ఊహాచిత్రాలనేమీ కల్పించేదిగా లేదు బఫూనరీలు ఎప్పుడూ సర్కస్ చూడని పిల్లలకు కొంత నవ్వు పుట్టించవచ్చునేమోగాని, ప్రజ్ఞాప్రదర్శన మాత్రంగా కూడా లేవు

భారతదేశంలో విద్యాధికులు, భావుకులు తప్ప, ఆంగ్ల చిత్రాలను చూడరు కాబట్టి వారి కందిచ్చే చిత్రాలు, కేవలం బహుళ ప్రజారంజక మాత్రాలు గాక, ఉత్తమ కళాఖండాలుగా కూడా ఉండాలన్న విషయం, విదేశ ప్రదర్శకులు గమనించటం ఉభయదేశాల కళావికాసతకే గౌరవదాయకం ★

గమనిక

స్థలాభావం చేత ఈవారం ప్రశ్నలు, సమాధానాలు శీర్షిక ప్రచురించబడలేదు. పై వారంనించి యథాప్రకారం ప్రచురించబడుతుంది.

—సంపాదకుడు



"గ్రేటెస్ట్ షో" సర్కస్ చిత్రంలో ఏనుగుచేత తొక్కించుకో బడుతున్న తార గ్లోరియా గ్రాహం

అమెరికన్ సినీపరిశ్రమ భారతీయ ఫిల్మ్ ప్రతినిధులు

(46-వ పేజీ తరువాయి)

అందరూ వాటిలో పాల్గొంటారు థియేటరుకు వెళ్ళ నవసరం లేకుండా నే ప్రేక్షకులు తమ తమ అభిమాన తారలను టెలివిజన్‌లో చూసి కాలక్షేపం చెయ్యవచ్చు ఈ విధంగా సినిమా పరిశ్రమకూ, టెలివిజన్‌కూ అమెరికాలో పోటీ ముమ్మరంగా ఉంది ఈపోటీ మూలంగా హాలీవుడ్ చిత్రాలరాబడి నూటికి 33¾ వంతులు తగిపోయిందట ఈ నష్టాన్ని భర్తీ చేసుకోవాలంటే ఏం చెయ్యాలి ? ఇదీ ఈనాడు హాలీవుడ్ నిర్మాతలకు, డిస్ట్రిబ్యూటర్లకు, ఎగ్జిబిటర్లకు పట్టుకున్న సమస్య

టెలివిజన్ చెయ్యలేని పనిచేస్తే అమెరికాలో హాలీవుడ్ చిత్రాలు తిరిగి పూర్వపు ప్రాధాన్యం పొందగలవని ఒక సిద్ధాంతం బయలుదేరింది టెలివిజన్ చెయ్యలేనిపని ఏమిటి ? టెలివిజన్ యంత్రం దేశంలో అప్పటికప్పుడు జరిగే వాటిని మాత్రమే ప్రసారం చెయ్యగలదు ఇండియాలోనో మరొకచోటనో జరిగేవాటిని ప్రసారం చెయ్యలేదు అందుచేత హాలీవుడ్ తి కథావస్తువుల్లోను, కథాస్థలాల్లో మార్పుతెస్తే టెలివిజన్ పోటీ తట్టుకోవటానికి వీలవుతుంది ఇండి యాను కథాస్థలంగా తీసుకుని చిత్రాల నిర్మించి అమెరికాలో ప్రదర్శించవచ్చు అమెరికన్ ప్రేక్షకులకు ఇండియాలో తయారైన చిత్రాలంటే చాలా యిష్టమని



కె & కె. వారి "ఆకలి"లో ఒక నృత్య సన్నివేశం

అమెరికన్ సినీపరిశ్రమ

"ది రివర్" విజయంతో స్పష్టమైంది కెన్నెత్ మెకెల్ డొనీ తీసిన "ది రివర్" టెక్నికలర్ చిత్రం అమెరికాలో పెద్ద బాక్సాఫీస్ హిట్ అయింది ఈచిత్రంలో కథ ఇండియాలో జరిగింది అందుచేత ఇండియాలో చిత్రాలు నిర్మించటం లాభసాటి వ్యాపారం భారతీయులే నిర్మించిన చిత్రాలైతే అమెరికన్ ప్రేక్షకులు చూడకపోవచ్చు ఎందుకంటే భారతీయ చిత్రాలు టెక్నికల్‌గా హాలీవుడ్‌తో పోల్చటానికే పనికిరావు అందుచేత అమెరికన్ నిర్మాతలే వచ్చి ఇండియాలో చిత్రాలు తియ్యాలి ఆ చిత్రాలకి అమెరికాలోనే కాక మిగతా దేశాల్లో కూడా కొంత మార్కెట్ దొరకచ్చు.

ఇండియాలో అమెరికను చిత్రాలు తియ్యాలంటే భారతీయ స్టూడియో యజమానులు, తారలు, రచయితలు, తదితరులు సహాయం చెయ్యాలి ఇటువంటి సహాయం సంపాదించే ఉద్దేశంతోనే భారతీయఫిలిం వ్యక్తులను హాలీవుడ్‌వారు ఆహ్వానించినట్లు తోస్తుందని సుబ్రహ్మణ్యంగారు చెప్పారు

హాలీవుడ్ నిర్మాతలు భాగస్వాములుగా మాత్రమే ఇండియావచ్చి చిత్రాలుతియ్యాలని, లాభాలలో భారతీయభాగస్వాములకు కూడా వాటా లివ్వాలనీ, టెక్నీషియన్లనందరినీ హాలీవుడ్‌నుంచే తెచ్చుకోకుండా భారతీయ టెక్నీషియన్లను కూడా కొంతమందిని తమ యూనిట్‌లో చేర్చుకొని వారికి టెక్నికల్ తర్ఫీదు ఇవ్వవలసి వుంటుందని, అలా చేస్తే భారతీయులు హాలీవుడ్‌వారితో తప్పకుండా సహకరిస్తారనీ సుబ్రహ్మణ్యంగారు అక్కడి నిర్మాతలతో చెప్పారట గౌరవప్రదమైన భాగస్వామ్యానికి హాలీవుడ్ వారు సిద్ధంగా ఉన్నారనీ, త్వరలో నాలుగైదు ప్రొడక్షన్ యూనిట్లు భారతదేశం రానున్నవనీ సుబ్రహ్మణ్యంగారు చెప్పారు

ఆయన మరికొన్ని విశేషాలు చెబుతూ మోషన్ పిక్చర్ ఎసోసియేషన్ అనే సంస్థ అమెరికాలోకల్లా ఎక్కువ పలుకుబడి గల సినిమాసంస్థ అన్నారు ఈ సంస్థలో తొమ్మిది కంపెనీలకుమాత్రమే సభ్యత్వం ఉంది వార్నర్ బ్రదర్స్, యూనివర్సల్, రిపబ్లిక్, ఎమ్ జి ఎమ్, కొలంబియా, ఆర్ కె ఓ మొదలైన పెద్ద పెద్ద సంస్థలు తొమ్మిదింటికి తప్ప ఈ ఎసోసియేషన్‌లో చిన్న కంపెనీలకు గాని, స్వతంత్ర నిర్మాతలకు గాని సభ్యత్వం లేదు ఈ ఎసోసియేషన్ తలుచుకుంటే తమ కిష్టంలేని ఏ కంపెనీనైనా, ఏ నిర్మాతనైనా చిత్తు చేసెయ్యగలదు పెట్టుబడి పుట్టకుండా, డిస్ట్రిబ్యూషన్ దొరక్కుండా హతమార్చెయ్యగలదు

హాలీవుడ్‌లో డైరక్టర్లకు, స్క్రిప్టు రచయితలకు నటీనటులకు, టెక్నీషియన్లకు వేర్వేరు సంఘాలున్నాయట ఈ సంఘాలు తమ సభ్యుల ప్రయోజనాలను నిర్మాతలనుంచి రక్షించటానికేర్పడినవి. ఇవి కూడా చాలాపలుకుబడి చెలాయించే సంఘాలేనట. ★

సినిమా వార్తలు



కె & కె ప్రొడక్షన్సువారి "ఆకలి" తెలుగు చిత్రంలో తంగం.

జయంతీ ప్రొడక్షన్సువారు తెలుగు, తమిళ భాషల్లో తీస్తున్న చిత్రం చాలవరకు తయారైంది. ఈ చిత్రానికి ఈ మధ్యనే "బంగారు భూమి" అని నామకరణం చేశారు టి ఆర్ రామచంద్రన్, సారంగపాణి, అంజలీదేవి మున్నగువారు నటిస్తున్నారు కథ, దర్శకత్వం శ్రీ ఎ టి కృష్ణస్వామి పాటలు, మాటలు శ్రీ మల్లాది వెంకటకృష్ణశర్మ వాహినీ స్టూడియోలో ఈ చిత్రం తయారవుతోంది. డిస్ట్రిబ్యూటర్లు పూర్ణావారు.

* * *

సొసైటీ పిక్చర్సువారు తెలుగు తమిళ భాషల్లో తీస్తున్న చిత్రానికి ఇటీవలనే పేరు పెట్టారు. తెలుగు పేరు "ప్రపంచం" అరవ పేరు "ఉలగం") ఈ చిత్రం చాలవరకు తయారై త్వరలో విడుదల కానున్నదట.

* * *

భారతీయ చిత్రాలను పశ్చిమ పాకిస్తాన్‌లోకి దిగుమతి కాకుండా నిషేధించటానికి పాకిస్థాన్ ప్రభుత్వం నిశ్చయించిందట పాకిస్థాన్ సినిమా పరిశ్రమ భారతీయ చిత్రాల పోటీకి తట్టుకోలేకుండా ఉందనీ, భారతీయ చిత్రాలను నిషేధిస్తే పాకిస్థాన్‌లో చిత్రనిర్మాణం అభివృద్ధి కాగలదనీ పాకిస్థాన్ ఫిల్ము సలహాకమిటీ చేసిన సూచనప్రకారం ఈ చర్య తీసుకోబడుతున్నదట తూర్పు పాకిస్థాన్‌లోకి కొంతకాలంవరకూ భారతీయ చిత్రాలను దిగుమతి చేయనిచ్చినా త్వరలో అక్కడె నిషేధం అమలు జరపాలని పాకిస్థాన్ ప్రభుత్వం నిశ్చయించిందట ఉభయదేశాల మధ్య అధికారరీత్యా జరిగే వ్యాపారంలో ఫిల్ముల ఎగుమతి దిగుమతి లేనందున ఇప్పటివరకూ అధికారుల అనుమతి లేకుండానే ఫిల్ముల రవాణా జరుగుతోంది భారతదేశం నుండి ఏటా పాకిస్థానుకు 75 చిత్రాలు ఎగుమతి అవుతున్నాయి వీటిని దిగుమతి చేసుకున్నందుకుగాను పాకిస్థాన్ వారు ప్రతి అడుగు ఫిల్ముకూ రూపాయి చొప్పున తమ ప్రభుత్వానికి పెనాల్టీ చెల్లిస్తున్నారు పాకిస్థాన్‌లో థియేటర్లకు తగినన్ని చిత్రాలు నిర్మాణం కాకపోవటం మూలాన భారతీయ చిత్రాలను పాకిస్థాన్ వారు దిగుమతిచేసుకోవటం తప్పనిసరి పాకిస్థాన్‌లో ఏటా పది ఫిల్ములకంటె ఎక్కువ తయారుకావు భారతీయ చిత్రాలను హఠాత్తుగా నిషేధిస్తే పాకిస్థాన్ థియేటర్ల గతి ఏమవుతుందో చూడవలసివుంది

* * *

కేంద్రఫిల్ము సెన్సార్ల సంఘ అధ్యక్షుడు అగర్వాలాగారు ఇటీవల కలకత్తాలో పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ, సెక్సు అప్పీలుద్వారా డబ్బు చేసుకోవాలనే మనస్తత్వం హిందీచిత్రాల్లో ఎక్కువ కనిపిస్తున్నదని అన్నారు చిత్రాలు యథార్థ జీవిత ప్రతిబింబకాలు గనక సెక్సును పూర్తిగా తోసిరాజనటానికి వీల్లేకపోయినా సెక్సు సంబంధాలను కొంత గౌరవనీయంగా చూపించటం అవసరమని, విదేశీచిత్రాల్లోంచి సెక్సు సన్నివేశాలను పూర్తిగా తొలగించటం సాధ్యంకాదనీ, ఎందుకంటె ఆయా విదేశాల జీవితవిధానాన్ని ఆచిత్రాలు ప్రతిబింబిస్తాయనీ, అప్పటికీ భారతీయప్రేక్షకులకు హానికరమని తోచిన దృశ్యాలను విదేశీచిత్రాల్లోంచి తొలగిస్తున్నామనీ అగర్వాలా అన్నారు "పెద్దవారికి మాత్రమే" అనీ, "అందరికీ" అనీ చిత్రాలను తరగతులుగా విభజించటం మానివేయవలసిందని సెన్సారుబోర్డువారు ప్రభుత్వానికి సూచించినట్లు కూడా ఆయన చెప్పారు "పెద్దవారికి మాత్రమే" అని సర్టిఫై చేస్తే ఆ చిత్రంలో ఏముందో చూడాలనే కుతూహలం చిన్నవాళ్ళకి కలుగుతుందని ఆయన అన్నారు

* * *

సంతోషి దర్శకత్వం క్రింద సురయా, భారత్ భూషణ్ నటించే "పాగల్ ఖానా" చిత్రం చురుగ్గా తయారవుతోందట. అది నీతియుతమైన జీవితం గడిపిన ఒక యువతి చివరికి ఎలా ఉన్మాదిని అవుతుందో ఈ చిత్రం చూపిస్తుందట చివరికామె ప్రియుడు ఆమెను ఉన్మాదంనుండి రక్షిస్తాడట ఉన్మాదినిపాత్రను బాగా నటించేందుకై సురయా ఇటీవల కొన్ని కొన్ని పిచ్చి ఆసుపత్రుల్లోని రోగులను పరిశీలించి వచ్చింది ★

★ నవంబరు 14 మొదలు ★


విజ్ఞాన వినోదాలను
ఉత్తమ స్థాయిలో
అందించు
శ్రీ రాజరాజేశ్వరీ ఫిలిం కంపెనీ వారి
పెదరైతు
దర్శకత్వం కె. బి. నాగభూషణం
అసోసియేట్ ఇంటూరి
అంజలీదేవి
కన్నాంబ
శ్రీరామమూర్తి
చమ్రియా రిలీజ్

★ చెట్టుకింద సంసారం ★

(8-వ పేజీ తరువాయి)

పోలేదు; - దూరంగా యిద్దరం మతిలేని ఆశ్శకుమల్లే తిరిగే శాం వొక యేణ్ణర్ధం పాటు. చివరకి అది నిండు గర్భిణి. యిక్కడికి వొచ్చి జేరాం. ఆ నల్లనయ్య ఆనాటి నుంచీ మమ్మల్ని కాపాడుతున్నాడు. ఆ యయ్య కటాచ్ఛంతో యిద్దరమల్లా నలుగుర మయ్యాం. ఏ కొరతా లేదు. ఏ పాపమూ యెరగము. యింతవరకూ యిలా గడిసిపోతోంది బాబూ" అంటూ తన కథ ముగించాడు పోతన్న.

అదియంతా విన్న నేను మంత్రముగ్ధున్నయ్యాను. మరేమీ మాట్లాడలేకపోయాను. "పోతన్నా నువ్వు చాలా మంచివాడివి పోతన్నా" అన్నాను.

పోతన్న కళ్ళలో రెండు ముత్యాలు నవ్వాయి.

నేను సత్రానికి వెళ్లాను.

* * *

తరువాత పోతన్నను చూడకుండా వుండలేకపోయాను. సంస్కారం లేని అతనిలో యెంత గొప్పతనం వుంది. ఆ చెట్టు క్రింది సంసారంలో యెంత తృప్తివున్నది! మానవ నైజం యింత మంచిదైతే ప్రపంచమే స్వర్గంగా వోయినిస్తుందిగా అనిపించింది.

* * *

పదిహేనురోజులు గడిచాయి. పదిరోజులు ముందుగానే వర్షాలు ప్రారంభించాయి. అదీ మొదటివర్షమే మహా తీవ్రంగా విరుచుకవచ్చింది. మరునాడు ఉదయం నేను వెళ్ళేసరికి పోతన్న పెద్ద గుడిసెమీది తాటాకులు సర్దుతున్నాడు.

"రాత్రి తడిసిపోయారా" అని అడిగాను. "లేదు బాబూ, ఐనా ఆకులు లేచిపోయాయ్; సర్దుతున్నా" అన్నాడు.

ఆనాటి రాత్రి గాలీ వానా. మేమేమో సత్రంలో వెచ్చగా వున్నాం. పోతన్న చెట్టుక్రింది సంసారం యెలావున్నదో అని భయంవేసింది. నాన్నగారితో అన్నాను. సత్రం గుమాస్తాతో అన్నాను. నూకాలుతో అన్నాను.

"ఈగాలిలో ఆ కొంపేమి అగుతుంది; యిక్కడికి రమ్మని కబురు చేయ" మన్నాను - గుమాస్తాతో.

"అలా రమ్మంటే రాడండీ! ఐనా నూకాలూ! అయ్యగారి గాంగ్ కూలీ వస్తాడు గాని-, యిద్దరూ గొడుగు లేసుకుని వెళ్లి - నేనని చెప్పకు-, అయ్యగారు రమ్మన్నారని చెప్పి అందర్నీ తీసుకు వచ్చెయ్యి" అంటూ పంపించాడు.

నూకాలు విధిలేక సణుగుకొంటూ హరికేన్ లాంతరు పట్టుకుని గ్యాంగ్ కూలీ గంగుల్ని కూడా తీసుకుని వెళ్ళాడు.

మొదట పరవాలేదన్నాడట పోతన్న. కాని అయ్యగారి ఆజ్ఞ అనేసరికి భార్యాపిల్లల్నీ వెంటబెట్టుకుని సత్రానికి వచ్చాడు.

నా కెంతో సంతోషమయింది.

ఆనాటి సాయంత్రం పట్టిన గాలీవానా మూడు రాత్రులూ మూడు పగళ్ళూ విడువకుండా విలయతాండవం చేసింది. మహా వృక్షాలే కూలిపోయినప్పుడు, గ్రామాల్లోని పల్లెకొంపలే ఎగిరిపోయినప్పుడు పోతన్న చెట్టుక్రింది గుడిసెలు నిలబడగలుగుతవా? అవి నామరూపాలు లేకుండా యెగిరిపోయినవి. మిగిలినదల్లా పోతన్న ప్రతిష్ఠించిన నల్లనయ్య వొక్కడే.

* * *

ఆ ప్రాంతంలో గ్రామాలలోని వారికందరికీ తిరిగా ఇళ్లు కట్టుకొనడానికి తాటిచెట్లు యివ్వవలసిందంటూ పైనుంచి తాకీదులు వచ్చాయి. ఇళ్ళుపోయి నేడ్చే వాళ్లు యెందరోనయితే యిందులో ఒక అవకాశం చిక్కించుకుందామని కొందరు కాచుకొని వుంటారు! మా నాన్నగారు తన సిబ్బందితో వెళ్లి గ్రామాలలోని పేద కుటీరాల పట్టికలు తయారుచేసికొని వస్తూ మధ్యాహ్నం సత్రపు ఆఫీసులో తాళ్లకు అనుమతి పత్రం యిస్తామని చాటింపిస్తే-, చెట్టుకు అర్ధమాకు ముట్టచెబితే నేగాని కేచిం౩. కాంక్షణ చేయించమనేవారు చమత్కారంగా పట్టీలు తయారుచేస్తూ వచ్చారు. విచిత్రమేమంటే ఉన్నవాళ్ళే తాళ్ళకోసమని దరఖాస్తులు పెట్టారు!

నేను చెప్పవచ్చేదేమంటే యిందరూ తాళ్లకోసమని ప్రాకులాడారు కాని పోతన్నమాత్రం ఆత్రం చూపలేదు. కాని ఆతనికి రెండు తాటిచెట్లు నిప్పించమని చెప్పడానికి నాతోబాటు తొమ్మండుగురు సిద్దంగా వున్నారు. మేమంతా నాన్నగారి యెదట నిలబడేసరికి ఆయన గ్రహించారు మేమెందుకు నిలబడ్డామో! "పోతన్నకు తాటిచెట్లేనా? అతనికి రెండు చెట్లుముందే వేసి పెట్టానే" అంటూ మమ్మల్ని చూస్తూ, "చెట్లు యిప్పించమనడమే గొప్ప కాదు-, ఆ చెట్లను కొట్టించి అతనికి బాధలేకుండా గట్టి పాక లేవనెత్తడానికి పూనుకునేవాళ్లు మీలో వున్నారా అనడుగుతున్నా" నంటూ మా ముఖాలు చూచారు.

"తాళ్లు పడగొట్టించి చెరువుదగ్గిర చేర్పించే భారం నాది" అని కరణంగారన్నారు.

"అలానైతే మా డోనాటికి పాక వేయించే భారం నాది" అని మునసబుగారన్నారు.

* * *

వారంరోజుల్లో పోతన్న పాక తిరుగా ★

ముగసాలెనెక్కిన మగువ ★

(33-వ పేజీ తరువాయి)

యిలా చేసేనని ఆయన్ని ప్రతి మాలుకొని చెప్పకోవచ్చు అని ఆలోచించి, ఆలా చేయడానికే నిశ్చయించుకున్నది.

"రాత్రి ఆపిల్ల భర్త 'ఎందుకలాటి పనులు చేస్తావు రోజూ కొత్తేనా?' అని అడిగేడు. ఆపిల్ల మాటాడకుండా వూరుకో డానికి బదులు, అదేనమయం అనుకొందో ఏమో-తీసి పెట్టి ఒక్క లెంపకాయ కొట్టింది. కొట్టగానే పోయి అటక మీద కెక్కి కూర్చుంది. వెంటనే ఆపిల్ల భర్తకి ఎక్కడలేని కోపం వచ్చింది. తను అడిగినదానికి చెప్పడం మాని కొట్టడంవరకూ వచ్చిందే అని, ఆమె జుత్తుపట్టుకు కిందికీడ్చి బాగా తన్నేశాడు. ఆమెకు ఇదంతా అయోమయంగా వుంది. అలా చేస్తే తనకు తెలివితేటలు వస్తాయను కొంది. కానీ - ఏదీ? ఏవీ తెలివితేటలు? పైగా చచ్చేటట్టు దెబ్బలు తగిలాయి.

"ఆపిల్ల భర్త ఆరాత్రి ఏలాగో గడిపి, దాన్ని యింకా యింట్లో వుంచితే ప్రాణం కూడా తీస్తుందేమోనని, మరునాటి వుదయాన్నే ఆమెను పుట్టింటికిపంపేసి అత్తగారికి ఈ సంగతులన్నీ చెప్పేడు.

"తల్లి యిదంతా గ్రహించి చాల విచారించింది. యింక వుండబట్టలేక కూతుర్ని నాలుగు తిట్టి, తనూ నాలుగు తిట్టుగుంది. అప్పటనుండి రాత్రింబగళ్ళు ఆలోచించింది —ఏంచేస్తే బాగుపడుతుందా అని. చటుక్కున ఒక వుపాయం తోచింది. ఇన్నాళ్ళు తనకూతురు చేసిన పొరపాట్లకి కారణం ఏమిటో ఆమెకు అప్పుడు తెలిసింది. వెంటనే కూతురితో సహా వియ్యాల వారింటికి బయలుదేరి వెళ్లింది.

"వెళ్లి ఆపిల్ల అత్తగారిని 'మా పిల్లని ఎందుకు పంపేశారు?' అని అడిగింది. అదివిని అందరు ఆశ్చర్య పోయారు-- తెలిసె ఎందుకు అడుగుతోందా అని.

"మా అమ్మాయి మీరు చెప్పనట్టు అక్షరమైనా తప్పకండి ఏపని చెయ్యలేదు?" అని రెట్టించిఅడిగింది

"మా బావుంది! ఏమిటమ్మా చేసింది? అది చేసినవన్నీ పాడు పనులే! పైగా ఆడది ఎదురు తిరిగి కొట్టడం కూడా ప్రారంభిస్తే ఏలా చావడం" అని అన్నారు అందరూ.

"అవును మాపిల్ల కొట్టింది తప్పే! దానికసలే ఏం తెలియదు, ఎవరు ఏలా చెబితే అలాచేసే రకం - మీ వీధిలో అమ్మలక్క ఎవర్తో ఆలాచేస్తే తెలివి తేటలు వస్తాయని చెప్పిందట. ఈ వెర్రిపిల్ల ఆమాట నిజం అనుకొంది" "అది. విన్న వారందరూ ముక్కు మీద వేలేసుకున్నారు.

"నేను నిజం చెబుతున్నాను మాపిల్ల ఏలా చెబితే ఆలాగే చేస్తుంది. ఏలా గంటారా—నేనే చెప్పనుదానికి-అణిగిమణిగి ఆకుల్లో పిందెలా వుండాలని. అదివిని మా పిల్ల అందులో అక్షరమైనా బీరు పోకుండా మీయింటికి రావడంతోనే గుమ్మడిపాదు మధ్య అణిగిమణిగి ఆకుల్లోపిందెలా కూర్చుంది-యిదితప్పా?"

"తరవాత బొడ్డునులిపి దీపం పెట్టమంటే, అది తన బొడ్డు అని అనుకొంది. అంచేత ఆలా చేసింది. అది దాని తప్పా?

"ఆ తరువాత ముక్కుకి ఆవిరిపట్టగానే దింపమన్నారు పోలిని. తన ముక్కు అనుక్కుని ఆవిరి పట్టగానే దింపేసింది! ఇందులో మాత్రం మా పిల్లదేం తప్పుంది! మీరెలా చెబుతే అలాగే చేసింది. ప్రపంచ జ్ఞానం లేని పిల్లకి అవన్నీ ఏం తెలుస్తాయి. తిన్నగా బోధపడేటట్లు చెప్పక సామెతలతోను, శ్లోకాలతోను చెప్పడం మనదే తప్పు! యీ విధంగా ఆలోచిస్తే మాపిల్ల చేసినవేవీ తప్పులేదు. తు - చ - తప్పకండా, నడిచింది. కాబట్టి యిదిగో దాన్ని మీకు తిరిగీ అప్పచెప్తు తున్నాను. ఇహా మీదట దానికి బోధపడేట్లు చెప్పి చేయించు గోడం మీదేపూచీ. సామెతలూ, శాస్త్రిలూ చెప్పకండి!" అని చెప్పి వెళ్ళిపోయింది.

"ఆమె చమత్కారానికి అందరూ ఆనందించి కోడల్ని మళ్ళీ తీసుకున్నారు. ఆనాటినుండి, ఆపిల్ల అత్తగారు తన తప్పని గూడా తెలుసుకొని దగ్గరుండి పనులు చెబుతూ, శాస్త్రిలు సామెతలూ వల్లించకుండా జాగ్రత్తపడి, పిల్లకు అన్ని పనులూ నేర్పింది. ఈమె సంగతి తెలుసు గాబట్టి ఆమె భర్త కూడ ఆదెబ్బని మరచి పోయేడు. అందరు సుఖంగా వున్నారు. ఇంకకథ కాశికి మనం మంచం మీదకి" అని చెప్పి వూరుకుంది—

"బావుందికథ;" అందిపాపాయి.

"నువ్వు కూడా ఆపిల్ల లాగే చేస్తావా;"

"ఛీ-" ★

పంచతంత్రం

మిత్రభేదం

కర్త... విశ్వాత్ముల నరసింహమూర్తి




ఆంధ్రదేశమంతటా
నవంబర్ 6 వ తేదీ
విడుదల!
కె.కె. ప్రొడక్షన్స్ వారి
ఆకలి
తెలుగు
మళయాళ దేశమంతటా నెలల తరబడి
ప్రజలు పరవశంగా చూస్తున్న ప్రమోదభరితమైన చిత్రం.